జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.


ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

కృష్ణ | మంగళవారం 13 జనవరి 2026 | సంపుటి : 01 | సంచిక : 13 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



# పోలవరం అద్భుతమైన ప్రాజెక్టు

## తెలంగాణ ప్రాజెక్టులకు నేనెప్పుడూ అడ్డు చెప్పలేదు

- రాష్ట్ర ప్రజల ఆశలను నిలబెట్టాం.. వారిలో విశ్వాసాన్ని మళ్లీ కల్పించాం
- సూపర్‌సిక్స్ ద్వారా సంక్షేమం, అభివృద్ధిని వేగంగా చేయగలిగాం
- ఈ ఏడాది కూడా మరింత కష్టించి పని చేద్దాం
- అమరావతిని శ్మశానం, ఎడారి అని గతంలో హేళన చేశారు
- అభివృద్ధిలో రైతులను భాగస్వాములను చేస్తున్నాం
- భోగాపురం ఎయిర్‌పోర్టును త్వరలోనే జాతికి అంకితం చేస్తాం

**అమరావతి**


రాష్ట్ర ప్రజల ఆశలను నిలబెట్టామని.. వారిలో విశ్వాసాన్ని మళ్లీ కల్పించామని సీఎం చంద్రబాబు అన్నారు. 2025 ఏడాది మంచి ఫలితాలను ఇచ్చిందని చెప్పారు. విధ్వంసమైన వ్యవస్థల నుంచి సుపరిపాలనను గాడిలో పెట్టామన్నారు. సూపర్‌సిక్స్ ద్వారా సంక్షేమం, అభివృద్ధిని వేగంగా చేయగలిగామని.. ఈ ఏడాది కూడా మరింత కష్టించి పని చేద్దామన్నారు. సచివాలయంలో మంత్రులు, కార్యదర్శులతో సీఎం సమీక్ష నిర్వహించారు. జీఎస్‌డీపీ, ఆర్టీజీఎస్, పట్టాదారు పాస్ పుస్తకాలు తదితర అంశాలపై చర్చించారు. తల్లికి వందనం ద్వారా 67 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.10,090 కోట్లు జమ చేశామని సీఎం అన్నారు. స్త్రీశక్తి పథకం ద్వారా 3.5కోట్ల మంది మహిళలు ప్రయాణాలు చేశారని.. దీనికోసం ఇప్పటి వరకు రూ.1,114 కోట్ల వ్యయం చేశామని చెప్పారు. అన్నదాత సుఖీభవ కింద 46లక్షల మంది రైతులకు రూ.6,310 కోట్లు ఖాతాల్లో వేశామని వివరించారు. ఏడాదిన్నరలో 50వేల కోట్ల మేర పింఛన్లు అందించడంతో సంక్షేమంలో కొత్త మైలురాయిని సాధించామని సీఎం పేర్కొన్నారు. అమరావతిని శ్మశానం, ఎడారి అని గతంలో హేళన చేశారని.. కానీ ఇదో స్ఫూర్తిదాయక - మిగతా 3లో

## గడ్కరీ వేగం అందరికీ తెలుసు...

- ఆయన నాయకత్వంలో ఈ రికార్డు గర్వకారణం: సీఎం చంద్రబాబు
- బెంగళూరు-విజయవాడ కారిడార్‌కు 4 గిన్నిస్ రికార్డులు
- 5 రోజుల్లో 52 కి.మీ. 6 లేన్ల రహదారి నిర్మించి అరుదైన ఘనత
- కేంద్ర మంత్రి గడ్కరీ, నిర్మాణ సంస్థకు సీఎం చంద్రబాబు అభినందనలు
- అమరావతి-బెంగళూరు రోడ్డుగా పేరు పెట్టాలని ముఖ్యమంత్రి సూచన

## దేశీ బుల్లెట్‌లో రాకెట్!





## రిస్క్ తీసుకుంటేనే ఉన్నత స్థానం

- యువత రిస్క్ తీసుకోవడానికి ఏమాత్రం వెనకాడకూడదు
- మీ విజయం దేశాన్ని కొత్త శిఖరాలకు చేరుస్తుంది
- 2047 వికసిత్ భారత్ ప్రయాణం దేశ అభివృద్ధికి ఎంతో కీలకం
- ప్రస్తుతం స్కిల్ డెవలప్‌మెంట్ సెక్టార్‌లో అనేక మార్పులు తెచ్చామని ఐఐటీలను కూడా అప్‌గ్రేడ్ చేస్తున్నాం

## అమరావతిలో జోరుగా రెండో విడత

# ల్యాండ్ పూలింగ్

- కర్లపూడిలో ప్రారంభం
- కర్లమూడి, లేమల్లె తదితర గ్రామాల్లో ల్యాండ్ పూలింగ్ ప్రారంభం
- మంత్రి నారాయణ, ఎమ్మెల్యే ప్రవీణ్‌లను ఘనంగా స్వాగతించిన స్థానికులు
- తమ గ్రామాలను ఎంపిక చేసినందుకు సీఎంకు ధన్యవాదాలు తెలిపిన గ్రామస్థులు



**అమరావతి**

ఏపీ రాజధాని అమరావతి రెండో దశ ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ ఊపందుకుంటోంది. ఈరోజు పల్నాడు జిల్లాలోని పెదకూరపాడు మండలం కర్లపూడి - లేమల్లె గ్రామాల్లో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి మంత్రి నారాయణ ఈ ప్రక్రియను అధికారికంగా ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తో కలిసి నారాయణ రైతుల నుంచి అంగీకార పత్రాలు స్వీకరించారు. తమ వద్దకు వచ్చిన మంత్రి, ఎమ్మెల్యేలకు స్థానికులు ఘనస్వాగతం పలికారు. పూలమాలలు, శాలువాలతో స్వాగతించారు. తమ గ్రామాలను ఈ ప్రాజెక్టుకు - మిగతా 3లో



## వైసీపీ విష ప్రచారం చేస్తోంది

- గోబెల్స్ కాదు... ఇక 'జగన్ బెల్స్' అని పిలవాలేమో!
- భక్తుల మనోభావాలపై జగన్మోహన్ రెడ్డి దండయాత్ర చేస్తున్నారన్న మంత్రి పార్థసారథి
- రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా వైసీపీ విష ప్రచారం చేస్తోందని ఆరోపణ
- తిరుమలలో మద్యం సీసాల కుట్రను సీసీ కెమెరాలు బట్టబయలు చేశాయని వెల్లడి
- స్వామిని నల్లరాయి అన్న భూమన ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని ఎద్దేవా
- లడ్డూ నెయ్యిలో అవినీతిపై విచారణ జరుగుతోందని, త్వరలో నిజాలు బయటపడతాయని వెల్లడి




## ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ

- ఈసీకి మరోసారి మమతా బెనర్జీ లేఖ
- 2002 నాటి ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ ప్రక్రియలో లోపాలు చోటు చేసుకున్నాయని ఆరోపణ
- నిజమైన ఓటర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్న మమతా బెనర్జీ
- ఎస్ఐఆర్ ప్రారంభమైనప్పటి నుంచి ఈసీకి ఇది ఐదో లేఖ



## మిత్రుల మధ్య విభేదాలు సహజమే..

- అందుకే ట్రంప్-మోదీ మధ్య దూరం!: అమెరికా రాయబారి
- ట్రంప్, మోదీ మధ్య స్నేహబంధం నిజమైందేనన్న అమెరికా రాయబారి
- ప్రపంచంలోనే భారత్ అతిపెద్ద దేశమన్న సెర్గియో గోర్
- రెండు దేశాల సత్సంబంధాలకు వాణిజ్యం చాలా కీలకమని వ్యాఖ్య



## అత్యాధునిక టెక్నాలజీతో అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు

- ఎన్‌హెచ్ఏఐపై నితిన్ గడ్కరీ ప్రశంసలు
- బెంగళూరు-కడప-విజయవాడ ఎకనామిక్ కారిడార్ నిర్మాణంలో 4 గిన్నిస్ రికార్డులు
- నూతన సాంకేతికతతో అద్భుతంగా నిర్మించారన్న గడ్కరీ
- ఈ రికార్డులు దేశానికి, ఏపీకి గర్వకారణమన్న చంద్రబాబు

# రాజ్యసభ సీటు రేసు చర్చ

**విజయవాడ :** కూటమిలో రాజ్యసభ సీటు రేసు చర్చకు దారితీస్తోంది. మరో నాలుగు నెలల్లో ఏపీలో నాలుగు రాజ్యసభ సీట్లు ఖాళీ కానున్నాయి. ఆ నాలుగు సీట్ల కోసం అటు టీడీపీ, ఇటు జనసేన, మరోవైపు బీజేపీలో ఎవరి ఎక్స్‌పెక్టేషన్స్ వాళ్లకు ఉన్నాయ్. టీడీపీలో అయితే పైరవీల పర్వం నెక్స్ట్ లెవల్‌లో నడుస్తోందట. ఈ ఏడాది మే-జూన్ మధ్య జరిగే రాజ్యసభ సభ్యుల ఎన్నికలపై అప్పుడే లాబీయింగ్ జోరందుకుందట. ఖాళీ అయ్యే నాలుగు సీట్లను టీడీపీ, కూటమి పార్టీలే గెలుచుకునే అవకాశం ఉంది.ఏపీ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమళ్ నత్వాని పదవీ కాలం 2026 జూన్ 21తో పూర్తి కానుంది. గతేడాది డిసెంబర్‌లో జరిగిన ఉపఎన్నికలో టీడీపీ తరఫున రాజ్యసభకు ఎన్నికైన సానా సతీష్ పదవీకాలం కూడా జూన్‌లోనే ముగుస్తుంది. వీళ్ల స్థానంలో నలుగురు నేతలు ఏపీ నుంచి రాజ్యసభకు ఎన్నిక కానున్నారు.అయితే మూడు పార్టీలు..నాలుగు సీట్లను ఎలా పంచుకుంటాయనేదే ఆసక్తికరంగా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు సార్లు రాజ్యసభకు ఉప ఎన్నికలు జరిగాయి. తొలుత మూడు స్థానాలకు, ఆ తర్వాత ఒక స్థానానికి ఎన్నిక జరిగితే టీడీపీ, బీజేపీ చెరో రెండు సీట్లు తీసుకున్నాయి. కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న జనసేనకు ఇప్పటివరకు రాజ్యసభలో అడుగుపెట్టే అవకాశం దక్కలేదు. ఈ పరిస్థితుల్లో త్వరలో ఖాళీ కానున్న రాజ్యసభ ఎన్నికల్లో జనసేనకు ఓ సీటు కేటాయిస్తారని అంటున్నారు. జనసేనకు కేటాయించే రాజ్యసభ సీటులో లింగమనేని రమేష్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. మెగాస్టార్ చిరంజీవి పేరు కూడా పరిశీలనలో ఉందని..తన అన్నయ్యను పెద్దలకు సభకు పంపితే ఎలా ఉంటుందనేదానిపై పార్టీ ముఖ్యనేతలతో పవన్ చర్చలు జరుపుతున్నట్లు ఇన్‌సైడ్ టాక్.నాలుగింట్లో ఒకటి జనసేనకు పోతే మిగిలేది మూడు సీట్లు. త్వరలో రిటైర్ అయ్యే నలుగురు రాజ్యసభ సభ్యుల్లో ఒకరైన రిలయన్స్ సంస్థలకు చెందిన పరిమళ్ నత్వానీని మళ్లీ రాజ్యసభకు పంపాలని బీజేపీ ఆలోచనగా చెబుతున్నారు. సేమ్‌టైమ్ బీజేపీ ఇంకో సీటును




కూడా కోరే అవకాశం ఉందన్న గుసగుసలు మొదలయ్యాయి. అదే గనుక జరిగితే..బీజేపీకి రెండు సీట్లు ఇస్తే టీడీపీకి దక్కేది ఒక్కటే సీటు. ఆ సీటులో కూడా గతేడాది డిసెంబర్‌లో జరిగిన ఉపఎన్నికలో టీడీపీ తరఫున ఎన్నికైన సానా సతీష్‌కే మళ్లీ రెన్యూవల్ చేస్తారని టాక్ వినిపిస్తోంది. దీంతో టీడీపీకి కొత్తగా ఒక్క రాజ్యసభ సీటు కూడా వచ్చే అవకాశం లేదన్న చర్చ జరుగుతోంది. టీడీపీలో చాలా మంది సీనియర్లు, గత ఎన్నికల్లో సీట్లు త్యాగం చేసిన లీడర్లు రాజ్యసభ రేసులో వెయిటింగ్‌లో ఉన్నారు. గత ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండిపోయిన గల్లా జయదేవ్, పొత్తుల్లో భాగంగా సీట్లు కోల్పోయిన దేవినేని ఉమా, పిఠాపురం వర్మ, జవహర్‌తో పాటు సీనియర్ నేత వర్ల రామయ్య, యనమల రామకృష్ణుడు, కంభంపాటి రామ్మోహన్‌రావు, టీడీ జనార్ధన్, కనకమేడల రవీంద్రకుమార్, రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డి..రాజ్యసభ బెర్తును ఆశిస్తున్న వారిలో ఉన్నారు.పెద్దల సభకు వెళ్లాలని ఆశపడుతున్న నేతలంతా టీడీపీకి, చంద్రబాబుకు సన్నిహితులు. పార్టీకి ఏదో విధంగా ఉపయోగపడిన వారే. కమ్మ, ఎస్సీ, బీసీ, రెడ్డి వర్గాల నుంచి ఆరేడుమంది రాజ్యసభ సీటు ఆశిస్తుండగా..తమకు దక్కే సీట్లపైనే టీడీపీ అధిష్టానం డైలమాలో ఉందట. ఎలాగైనా రెండు సీట్లు తీసుకుని ఒకటి సానా సతీష్‌కు రెన్యూవల్ చేయడంతో పాటు మరొక సీటు ఆశావహుల్లో ఎవరికో ఒకరికి ఇచ్చి మిగతా వారిని మండలి రేసులో పెట్టే ప్లాన్ చేస్తున్నారట చంద్రబాబు.

# ఉత్తరాంధ్రపై వైసీపీ గురి

**విశాఖపట్టణం :** ఉత్తరాంధ్రపై వైసీపీ స్పెషల్ ఫోకస్ పెట్టింది. రాష్ట్రంలో అత్యంత కీలకమైన, అతిపెద్ద నగరంగా ఉన్న విశాఖ పార్లమెంట్ సీటుపై అయితే అంతకు మించి కాన్సన్‌ట్రేషన్ పెట్టింది. వైసీపీ ఆవిర్భావం నుంచి..అక్కడ పూర్తి స్థాయి పట్టు సాధించలేకపోవడం ఫ్యాన్ పార్టీని కలవరపెడుతోందట. రాష్ట్రంలో అన్ని చోట్లా జెండా రెపరెపలాడినా, సాగర నగరం విశాఖలో మాత్రం పాతుకుపోవడం కుదరట్లేదట. 2019 ఎన్నికల్లో వైసీపీ ప్రభంజనంలో ట్రయాంగిల్ ఫైట్‌లో విశాఖ ఎంపీ సీటును వైసీపీ గెలిచినా సరే, అసెంబ్లీ స్థానాల్లో ఒక్కటి కూడా గెలవలేకపోయింది.ఇటీవల ఎన్నికల్లో కూటమి అబ్యర్థులు విశాఖలో స్టేట్ లెవల్ రికార్డు స్థాయి మెజార్టీలు సాధించగా, వైసీపీ అభ్యర్థులు కనీస పోటీని ఇవ్వలేక చేతులేత్తేశారు. పరిస్థితి ఇలానే కొనసాగితే ఫ్యూచర్‌లో ఇక కోలుకునే పరిస్థితి ఉండదని వైసీపీ పెద్దలు ఆలోచనలో పడ్డారట. అందుకే విశాఖపై వైసీపీ ఫుల్ ఫోకస్ పెట్టిందని టాక్.పార్టీకి సవాల్‌గా మారిన విశాఖ ఎంపీ స్థానంలో ఇంచార్జ్‌గా బలమైన నేతను బరిలోకి దింపాలని వైసీపీ పకడ్బందీగా పావులు కదుపుతోందట. గత ఎన్నికల్లో వైసీపీ నుంచి విశాఖ ఎంపీ అభ్యర్థిగా..సీనియర్ నాయకుడు బొత్స సత్యనారాయణ సతీమణి బొత్స ఝాన్సీ పోటీ చేశారు. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా బలమైన నాయకురాలిగా ఉన్న ఆమెను పార్టీ బరిలో నిలిపితే గౌరవ ప్రదమైన ఓట్లను కూడా సాధించలేకపోయారు. కనీసం 30 శాతం ఓట్లను కూడా సాధించలేక చితికిలపడ్డారు.గత ఎన్నికల ఫలితాల తర్వాత బొత్స ఝాన్సీ సొంతూరు విజయనగరం జిల్లాకు మాత్రమే పరిమితమై, విశాఖ వైపు కన్నెత్తి చూడటం మానేశారు. గత కొన్నాళ్లుగా విశాఖకు చెందిన అంశాలపై రాజకీయంగా రచ్చ రచ్చ జరుగుతున్నా సరే ఆమె ఎక్కడా కనపడట్లేదు. పోనీ విజయనగరంలోనైనా సరే పార్టీ యాక్టివిటీలో ఆమె వాయిస్ ఎక్కడా వినిపించడం లేదు. అయితే బొత్స ఝాన్సీ ఇప్పుడు విశాఖ ఎంపీ స్థానంలో బాధ్యతలు చేపట్టడానికి సముఖంగా లేరని తెలుస్తోంది. పార్టీ అధిష్టానం కూడా ఇదే అంశాన్ని గ్రహించిందట. దీంతో విశాఖ పార్లమెంట్ పరిధిలో పార్టీని బలోపేతం చేసేలా బలమైన నాయకుడి కోసం టార్చ్ ఆన్ చేసి సెర్చ్ చేస్తోందని టాక్.స్టీల్ సిటీ విశాఖలో పార్టీకి ఉక్కు లాంటి నేత కోసం వైసీపీ పెద్దలు వెతుకాలట మొదలుపెట్టారట. ఎంత సెర్చ్ సరే



సరైన ఆప్షన్ కనబడట్లేదంటున్నారు. దీంతో సరికొత్త ప్లాన్ దిశగా పార్టీ పెద్దలు అడుగులు వేస్తున్నట్లు రాజకీయవర్గాల్లో ప్రచారంలో ఉంది. మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌ను రాబోయే ఎన్నికల్లో విశాఖ ఎంపీగా పోటీ చేయించే ప్లాన్ చేశారట. కానీ గుడివాడ అమర్‌నాథ్ ఎట్టి పరిస్థితుల్లో ఎంపీగా పోటీ చేయనని..తనకు స్టేట్ పాలిటిక్స్ అంటేనే ఇష్టమంటున్నారట. మళ్లీ ఎమ్మెల్యేగా గెలిచి క్యాబినెట్‌లో అడుగు పెట్టాలనేది ఆయన కల అంటున్నారు. దీంతో గతంలో విశాఖ పార్లమెంట్‌కు వైసీపీ నుంచి ఎన్నికైన రియల్ ఎస్టేట్ వ్యాపారి ఎంవీవీ సత్యనారాయణనే ప్రస్తుతానికి బెస్ట్ ఆప్షన్‌గా భావిస్తున్నారట.గత ఎన్నికల్లో విశాఖ ఈస్ట్ నుంచి అసెంబ్లీకి పోటీ చేసి ఓడిపోయిన ఆయన్ను తిరిగి రీయాక్టివేట్ చేయడం ద్వారా క్యాడర్‌కు మంచి సంకేతాలు పంపాలన్నది వైసీపీ ప్లాన్ అంటున్నారు. గత ఎన్నికల్లో ఓటమి తర్వాత ఎంవీవీ కూడా ఎక్కడా యాక్టీవ్‌గా కనిపించడం లేదు. పొలిటికల్‌గా పూర్తిగా సైలెంట్ అయిపోయారు. తన వ్యాపార, వ్యవహారాలను మాత్రమే చక్కబెట్టుకుంటున్నారు. వైసీపీకి అంటీముట్టనట్లుగా ఉంటూ..పార్టీని గాలికి వదిలేశారు. అయినా ఆయనపై అధిష్టానం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. పైగా పార్టీ అధినేత జగన్‌తో జరిగే ప్రతీ సమావేశానికి ఎంవీవీకి ఇప్పటికీ ఆహ్వానం పంపుతూనే ఉన్నారట.ఆయన పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకున్నా..వైసీపీ పెద్దలు మాత్రం ఆయన్ను దూరం పెట్టినట్లు కనిపించడం లేదు. దీంతో ఇప్పుడు ఎంవీవీని యాక్టివేట్ చేస్తే విశాఖ ఎంపీ సీటుతో పాటుగా ఈ పరిధిలోని అసెంబ్లీ స్థానాల్లోని క్యాడర్‌కు ఊపు వస్తుందని పార్టీ అగ్రనేతలు భావిస్తున్నారట. కూటమి అధికారంలోకి రాగానే ఎంవీవీకి చెందిన హయగ్రీవ ప్రాజెక్ట్స్, సిరిపురంలోని ఎంవీవీ పీక్ వంటి భారీ నిర్మాణాలపై కన్నెర్ర చేసింది. దీంతో ఎంవీవీ పొలిటికల్‌గా అండర్ గ్రౌండ్‌లోకి వెళ్లిపోయారు. ఇప్పుడు వైసీపీ పెద్దలు ఆయన్ను రియాక్టివేట్ చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలకు ఎంవీవీ గ్రీన్‌సిగ్నల్ ఇస్తారా..లేక కూటమి పవర్‌లో ఉందని మొహం చాటేస్తారా..అన్నది క్లారిటీ రావాలంటే మరికొన్నాళ్లు ఆగాల్సిందే.

# రాజధాని రచ్చ

**అమరావతి :** అమరావతి రాజధాని విషయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ , ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అవలంబిస్తున్న తీరు రాజకీయ వర్గాల్లోనే కాకుండా సామాన్య ప్రజల్లోనూ తీవ్ర చర్చకు దారితీస్తోంది. ఒక ప్రధాన రాజకీయ పార్టీ రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన కీలకమైన అంశంపై కాలక్రమేణా తన వైఖరిని మార్చుకుంటూ రావడం, ఆ పార్టీ రాజకీయ పరిపక్వతను , విశ్వసనీయతను ప్రశ్నార్థకం చేస్తోంది.రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సాక్షిగా అమరావతిని రాజధానిగా నిర్ణయించినప్పుడు, అప్పటి ప్రతిపక్ష నేతగా జగన్ మోహన్ రెడ్డి హృదయపూర్వకంగా ఆమోదం తెలిపారు. రాజధాని కనీసం 30 వేల ఎకరాల్లో ఉండాలి, అప్పుడే అది మహా నగరమవుతుంది అని ఆనాడు ఆయన చేసిన ప్రసంగాలు నేటికీ రికార్డుల్లో ఉన్నాయి. అయితే, అధికారంలోకి వచ్చిన తర్వాత అదే 33 వేల ఎకరాల సేకరణను తప్పుబట్టడం, దానిని ఒక రియల్ ఎస్టేట్ కుంభకోణంగా చిత్రించడం ప్రజల్లో మొదటి అనుమాన బీజాన్ని నాటింది. 2019 ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు కంటే గొప్పగా అమరావతిని నిర్మిస్తాం అని ప్రజలకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్, అనూహ్యంగా మూడు రాజధానుల నినాదాన్ని తెరపైకి తెచ్చారు. వికేంద్రీకరణ పేరుతో అమరావతిని కేవలం శాసన రాజధాని కే పరిమితం చేయడం వల్ల వేల సంఖ్యలో రైతులు రోడ్డున పడ్డారు. ఐదేళ్ల పాటు అభివృద్ధిని పూర్తిగా నిలిపివేసి, న్యాయస్థానాల్లో కేసులు వేస్తూ కాలయాపన చేయడం వల్ల రాజధాని ప్రాంతం ఒక శిథిలారణ్యంగా మారిందిమూడు రాజధానుల విధానానికి మద్దతు లభించలేదు. ఎన్నికల్లో మునుపెన్నడూ లేని విధంగా 11 సీట్లకు పడిపోయిన తర్వాత, వైసీపీ తన పంథాను మార్చుకున్నట్లు కనిపించింది. మళ్ళీ తాము కూడా అమరావతినే రాజధానిగా కొనసాగిస్తామని సజ్జల ప్రకటించారు. కానీ ఇప్పుడు కొత్తగా అమరావతిని నదీగర్భంలో కడుతున్నారంటూ జగన్ చేస్తున్న వ్యాఖ్యలు మరో కొత్త గందరగోళానికి తెరలేపాయి. రివర్ బేసిన్ అంటే ఏమిటో స్పష్టత లేకుండా ఇటువంటి ఆరోపణలు చేయడం కేవలం అభివృద్ధిని అడ్డుకోవడమేనని విమర్శలు వస్తున్నాయి. గతంలో ఇదే అమరావతిలో తన నివాసాన్ని నిర్మించుకున్నప్పుడు లేని పర్యావరణ ముప్పు, ఇప్పుడు ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటేనే కనిపిస్తోందా అని సామాన్య జనం ప్రశ్నిస్తున్నారు.రాజకీయాల్లో వ్యూహాలు మారవచ్చు కానీ, ఒక రాష్ట్ర మనుగడకు సంబంధించిన ప్రాజెక్టుపై విధానం మాటిమాటికీ మారకూడదు. జగన్ , వైసీపీ అనుసరిస్తున్న ఈ “యూ-టర్న్” రాజకీయం వల్ల ప్రజల్లో పార్టీ పట్ల నమ్మకం సడలుతోంది. ఒకసారి రాజధాని అని, మరోసారి కాదని, మళ్ళీ అవునని, ఇప్పుడు మునిగిపోతుందని చెప్పడం ద్వారా వైసీపీ తన సొంత కేడర్‌ను కూడా అయోమయంలో పడేస్తోంది. నిత్యం మాట తప్పను.. మడమ తిప్పను అని చెప్పే నాయకుడు, రాజధాని విషయంలో ఇన్నిసార్లు మాట మార్చడం ఆయన రాజకీయ జీవితంలో ఒక పెద్ద మైనస్‌గా మిగిలిపోయే ప్రమాదం ఉంది. ప్రజలు రాజకీయ పార్టీల నుంచి ఆశించేది స్థిరత్వం. ఈ గందరగోళం ఇలాగే కొనసాగితే, రాబోయే రోజుల్లో కూడా ప్రజల నుంచి సానుకూల స్పందన రావడం కష్టమే. ఇప్పటికైనా విమర్శల కోసం విమర్శలు మానేసి, నిర్మాణాత్మకమైన వైఖరిని అవలంబించడమే ఆ పార్టీకి శ్రేయస్కరం అనేది ఎక్కువ మంది భావన.

## పోలవరం అద్భుతమైన ప్రాజెక్టు

-మొదటిపేజీ తరువాయి

ప్రాజెక్టు అని చంద్రబాబు చెప్పారు. అభివృద్ధిలో రైతులను భాగస్వాములను చేస్తున్నామన్నారు. పోలవరం అద్భుతమైన ప్రాజెక్టు అని.. అది పూర్తయితే దక్షిణ భారతంలో ఏ రాష్ట్రమూ మనతో పోటీ పడలేదని చెప్పారు. నల్లమలసాగర్ ద్వారా రాయలసీమ ప్రాంతంతో పాటు ప్రకాశం జిల్లాలోని పలు ప్రాంతాలకు నీరు ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఈ ప్రాజెక్టుతో ఎవరికీ నష్టం లేదన్నారు. ఎగువ నుంచి వదిలిన నీళ్లు పోలవరం నుంచి నల్లమల సాగర్‌కు తీసుకెళ్లి వాడుకుంటే తప్పేంటని ప్రశ్నించారు. పోలవరంలో మిగిలిన నీటిని తెలంగాణ కూడా వినియోగించుకునే అవకాశం ఉంటుందన్నారు. ఆ రాష్ట్రంలో ప్రాజెక్టులు కట్టినప్పుడు తానెప్పుడూ అడ్డు చెప్పలేదని సీఎం గుర్తుచేశారు. భోగాపురం ఎయిర్‌పోర్టును త్వరలోనే జాతికి అంకితం చేస్తామన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కేంద్ర ప్రభుత్వ సహకారంతో కాపాడుకున్నామని వివరించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల సెంటిమెంట్ అని.. ఆ ప్లాంట్‌ను నిలబెట్టి తీరుతామన్నారు. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వచ్చాయని తెలిపారు. పెట్టుబడులకు డెస్టినేషన్‌గా రాష్ట్రం మారిందన్నారు. ఎస్ఐపీబీ ద్వారా రూ.8.74లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపామని.. వాటి ద్వారా కూడా పెద్దఎత్తున ఉద్యోగాలు వస్తాయన్నారు.

## గడ్కరీ వేగం అందరికీ తెలుసు...

బెంగళూరు-విజయవాడ ఎకనామిక్ కారిడార్ నిర్మాణంలో నాలుగు గిన్నిస్ ప్రపంచ రికార్డులు సాధించడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ ఘనత సాధించిన ప్రతి ఒక్కరినీ ఆయన అభినందించారు. మంత్రులు, కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లతో కలిసి ఈ విజయోత్సవ కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. “కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పనిచేసే వేగం, సామర్థ్యం దేశంలో అందరికీ తెలుసు. ఆయన నాయకత్వంలో ప్రపంచస్థాయి రికార్డు సాధించడం గర్వకారణం,“ అని కొనియాడారు. వేగంగా, అత్యంత పొడవైన 6 లేన్ల బిటుమిన్ రహదారిని నిర్మించి గిన్నీస్ రికార్డు సాధించిన రాజ్ పథ్ ఇన్ ఫ్రా కామ్ సంస్థను ప్రత్యేకంగా అభినందించారు. జనవరి 6 నుంచి 11వ తేదీ వరకు కేవలం ఐదు రోజుల్లో ఏకబిగిన 52 కిలోమీటర్ల మేర 6 లేన్ల రహదారిని నిర్మించారని, అదేవిధంగా నిరంతరాయంగా 10,655 మెట్రిక్ టన్నుల బిటుమిన్ కాంక్రీట్‌ను వేసి మరో ప్రపంచ రికార్డు నెలకొల్పారని వివరించారు. దీంతో పాటు 84.4 కిలోమీటర్ల నాలుగు లేన్ల రహదారి నిర్మాణ రికార్డును కూడా తిరగరాసినట్లు పేర్కొన్నారు. అమరావతి నుంచి బెంగళూరుకు నేరుగా నిర్మించ తలపెట్టిన రహదారికి ‘అమరావతి-బెంగళూరు రోడ్డు‘గా పేరు పెట్టాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. బృందంగా పనిచేసి ఈ విజయాన్ని అందుకున్న అందరికీ మరోసారి అభినందనలు తెలియజేశారు.

## అమరావతిలో జోరుగా రెండో విడత ల్యాండ్ పూలింగ్..

-మొదటిపేజీ తరువాయి

ఎంపిక చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకి రైతులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ రెండో దశలో మొత్తం 7 గ్రామాల్లో భూసమీకరణ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో పల్నాడు జిల్లా అమరావతి మండలంలో వైకుంఠపురం, పెదమద్దూరు, ఎండ్రాయి, కర్లపూడి, లేమల్లె... గుంటూరు జిల్లా తుళ్లూరు మండలంలో వడ్డమాను, హరిశ్చంద్రపురం, పెదపరిమి గ్రామాలు ఉన్నాయి. ఇప్పటివరకు 4 గ్రామాల్లో ప్రక్రియ ప్రారంభమైంది (కర్లపూడి-లేమల్లెతో సహా). ఈ భూములను అంతర్జాతీయ విమానాశ్రయం, క్రీడా నగరం (ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ), స్మార్ట్ పరిశ్రమలు, రైల్వే ట్రాక్, ఇన్నర్ రింగ్ రోడ్ వంటి పెద్ద ప్రాజెక్టుల కోసం ఉపయోగించనున్నట్టు తెలుస్తోంది. మొదటి దశలో 34,000 ఎకరాలు ఇప్పటికే పూల్ అయ్యాయి, ఇప్పుడు ఇంకా విస్తరణతో అమరావతి మరింత పెద్ద నగరంగా మారనుంది.

## వైసీపీ విష ప్రచారం చేస్తోంది




వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి భక్తుల మనోభావాలపై దండయాత్ర చేస్తున్నారని, రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా అబద్ధాలతో విష ప్రచారం సాగిస్తున్నారని రాష్ట్ర సమాచార, గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం నాడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ప్రజల సంతృప్తే లక్ష్యంగా పనిచేస్తుంటే, వైసీపీ మాత్రం విధ్వంసక ధోరణి వీడటం లేదన్నారు. అబద్ధాలను ప్రచారం చేయడంలో గతంలో ‘గోబెల్స్‘ పేరు వినేవాళ్లమని, ఇప్పుడు జగన్ బృందం తీరు చూస్తుంటే దాన్ని ‘జగన్ బెల్స్‘ ప్రచారం అని పిలవాల్సి వస్తోందని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలపడానికి, జీఎస్‌డీపీ, తలసరి ఆదాయం పెంచడానికి నిరంతరం శ్రమిస్తున్నారని పార్థసారథి తెలిపారు. అయితే, అధికారం కోల్పోయిన వైసీపీ నేతలు అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై పోరాడాల్సింది పోయి, ప్రభుత్వంపై బురద చల్లడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. వారి తీరు చూస్తుంటే “వంద ఎలుకలు తిన్న పిల్లి కాశీ యాత్రకు వెళ్లినట్లు“ఉందని, రాష్ట్ర ఆదాయానికి కీలకమైన ఆధ్యాత్మిక పర్యాటకాన్ని దెబ్బతీయడానికి కంకణం కట్టుకున్నారని మండిపడ్డారు. తిరుమల పవిత్రతను దెబ్బతీసేందుకు వైసీపీ పెద్ద కుట్ర పన్నిందని పార్థసారథి ఆరోపించారు. ఇటీవల తిరుమలలో మద్యం సీసాలు దొరికాయని చేసిన ప్రచారం వెనుక వైసీపీ నేతల హస్తం ఉందని అన్నారు. “తిరుపతిలో ఖాళీ మద్యం సీసాలను కొనుగోలు చేసి, వాటిని కొండపైకి తీసుకెళ్లి పెట్టి.. అపవిత్రం జరిగిందని నమ్మించే ప్రయత్నం చేశారు. చంద్రబాబు గారు ఏర్పాటు చేసిన వేల సీసీ కెమెరాల వల్ల ఈ కుట్ర బయటపడింది. ఈ దుశ్చర్యకు పాల్పడిన వారు పోలీసులకు చిక్కారు. వారు సాక్షి పత్రిక విలేకరులో లేదా భూమన కరుణాకర్ రెడ్డి అనుచరులో అని తిరుపతిలో చర్చ జరుగుతోంది“ అని ఆయన వివరించారు. గతంలో వెంకటేశ్వర స్వామిని ‘నల్లరాయి‘ అని కించపరిచిన భూమన, ఇప్పుడు ఒంటినిండా నామాలు పెట్టుకుని హిందువునని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. వైసీపీ హయాంలో తిరుమల లడ్డూ ప్రసాదం కోసం వాడిన నెయ్యిలో కనీసం 20 శాతం స్వచ్ఛత కూడా లేదని, పామాయిల్, జంతువుల కొవ్వు కలిసిందన్న ఆరోపణలపై విచారణ జరుగుతోందని మంత్రి వెల్లడించారు. కేవలం ముడుపుల కోసమే నాణ్యత లేని సంస్థల నుంచి నెయ్యి కొన్నారని ఆరోపించారు. దేవుడిపై నమ్మకం లేని భూమనకు ఛైర్మన్ పదవి ఇచ్చి, తిరుమల నిధులను భక్తుల సౌకర్యాలకు కాకుండా తిరుపతిలో రాజకీయ లబ్ధి కోసం ఖర్చు చేశారని దుయ్యబట్టారు. వివేకానంద రెడ్డి హత్య కేసులో సాక్షులు అనుమానాస్పదంగా మరణించినట్లే, వైసీపీ హయాంలో జరిగిన పరకామణి దొంగతనం కేసులో సాక్షిగా ఉన్న అధికారి కూడా రైలు కింద పడి చనిపోవడం వెనుక ఉన్న మిస్టరీ ఏమిటని ప్రశ్నించారు. గోవిందరాజస్వామి ఆలయంలో బంగారు తాపడం కోసం వాడాల్సిన కిలోల కొద్దీ బంగారాన్ని సైతం దోచేశారని ఆరోపించారు. గత ఐదేళ్ల తమ దోపిడీని కప్పిపుచ్చుకోవడానికే వైసీపీ ఇలాంటి తప్పుడు ప్రచారాలకు పాల్పడుతోందని, ప్రజలు వాస్తవాలను గమనించాలని కోరారు. “మీరు అభివృద్ధికి సహకరించకపోయినా ఫర్వాలేదు, కనీసం నోరు మూసుకుని ఉండి రాష్ట్రంపై విషం చిమ్మకండి“ అని వైసీపీ నేతలకు ఆయన హితవు పలికారు.

# సంక్రాంతి ముసుగులో జూదానికి చోటు లేదు!

-జూదం నిర్వహిస్తే చట్టం చేతిలో చిక్కక తప్పదు
-శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన పరిణామాలు
-అక్రమ జూదాలపై ఎటపాక పోలీసుల అప్రమత్తత
-కోడి పందేలు,పేకాటలకు తావులేదని హెచ్చరించిన సీఐ కన్నపరాజు,ఎస్సై అప్పలరాజు




**ఎటపాక,జనవరి 12,ప్రజాజ్యోతి:**
ఎటపాక మండలం పరిధిలో అక్రమ జూద క్రీడలకు తావులేకుండా కఠిన చర్యలు చేపడతామని ఎటపాక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ యం.కన్నపరాజు, ఎస్సై జి.అప్పలరాజు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు.కోడి పందేలు పేకాటలు,ఇతర రకాల బెట్టింగులు నిర్వహిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని వారు తేల్చిచెప్పారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంతాల్లో సంక్రాంతి పండుగను అడ్డుగా పెట్టుకుని అక్రమ జూద క్రీడలు నిర్వహించే ప్రయత్నాలు జరుగుతున్నాయని,వాటిని పూర్తిస్థాయిలో అరికట్టేందుకు పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉందని తెలిపారు. చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.జూద క్రీడల నియంత్రణలో భాగంగా ఎటపాక మండలం వ్యాప్తంగా ఇప్పటికే ముందస్తు చర్యలు చేపట్టామని వెల్లడించారు.ఎక్కడైనా అక్రమ పందేలు జరుగుతున్నాయన్న సమాచారం అందిన వెంటనే దాడులు నిర్వహించేందుకు ప్రత్యేక బృందాలను సిద్ధం చేసినట్లు తెలిపారు.నిత్యం డ్రోన్ కెమేరాల ద్వారా పర్యవేక్షణ కొనసాగిస్తూ,అనుమానాస్పద కదలికలపై నిఘా పెంచినట్లు చెప్పారు.ప్రజలు శాంతిభద్రతలకు భంగం కలిగించే కార్యకలాపాలకు దూరంగా ఉండాలని,చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన పరిణామాలు తప్పవని హెచ్చరించారు.అక్రమ జూదాలపై సమాచారం అందిస్తే గోప్యతను కాపాడుతూ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# విద్యాహక్కు చట్టాన్ని తుంగలో తొక్కుతున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల పై చర్యలు తీసుకోవాలని పీడీఎస్ యు నిరసన




**గుంతకల్లు జనవరి 12 (ప్రజా జ్యోతి):**
విద్యాహక్కు చట్టాన్ని తుంగలో తొక్కుతు, 2024బి 2025 అకాడమిక్ ఇయర్ ఇంకా పూర్తి కాలేదు అప్పుడే 2026బి2027 ముందస్తు అడ్మిషన్లకు సేకరిస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలు అక్రమ అడ్మిషన్ల పై చర్యలు తీసుకోవాలీ సోమవారం పి.డి.ఎస్.యు గుంతకల్లు నియోజకవర్గం కార్యదర్శి వి. వినోద్ ఆధ్వర్యంలో మండలం లో ఎం.ఈ.ఓ కార్యాలయం దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహించి ఎంఈఓ సుబ్బ రాయుడు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పి.డి.ఎస్.యు నియోజకవర్గ కార్యదర్శి వి.వినోద్ మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలో సెలవుల దినాల్లో కూడా ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల వాళ్ళు విచ్చల విడిగా గడప గడప కి తిరుగు తూ మా పాఠశాలలో మంచి విద్య బోధన దొరుకుతుంది అంటూ కరపత్రాలు పట్టుకొని విద్యార్థుల తల్లిదండ్రులకు ఇంటి దగ్గరికి వెళ్లి మాయ మాటలు చెప్పి ధనర్జన నే ధ్యేయంగా విద్య హక్కు చట్టా లను తుంగలోకీ తొక్కుతూ ప్రభుత్వ నియమ నిబంధన లను ఏమాత్రం కూడా పట్టించు కోకుండా తిరుగుతూ అడ్మిష న్లు సేకరిస్తానన్నారు,ఇంత విచ్చలవిడిగా ప్రైవేట్ కార్పొ రేట్ విద్యాసంస్థలు అడ్మిషన్ల పై విద్యాశాఖ అధికారులు ఏ మాత్రం చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. గుంతక ల్లు విద్యాశాఖ అధికారులు కార్పొరేట్ విద్యాసంస్థలతో అవినీతి అక్రమాలకు పాల్ప డుతూ ఉన్నారు.అందువలన చర్యలు తీసుకోకుండా ఉన్నా రు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు మూసుకున్న కళ్ళకు కట్టుకున్న గంతులు తెరిచలన్ని ఎం.ఈ.ఓ కార్యాలయం దగ్గర అడ్మిషన్స్ యొక్క కర్ర పత్రాలను తగలపెట్టడం జరిగింది. కావున ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల పైన తక్షణమే చర్యలు తీసుకోవా లని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్ యు డిమాండ్ చేస్తున్నామని, లేని పక్షంలోన ప్రైవేట్ కార్పెట్ విద్యా సంస్థలపై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకి శ్రీకారం చుడతామని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో పి.డి.ఎస్.యు నియోజకవర్గ కార్యవర్గ సభ్యు లు బి.రాజేష్ బి.సాయి, బి. పవన్, ఏ.జగన్నాథ్, పి.డి.ఎస్. యు నియోజకవర్గ నాయకు లు హర్ష, వైభవ్, మల్లీ, హర్ష యాదవ్ తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.


# పేదలకు పెద్ద కొడుకుగా ముఖ్యమంత్రి



**బుట్టాయగూడెం జనవరి12(ప్రజాజ్యోతి):-**
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని పేదలకు పెద్దకొడుకుగా ఉంటూ వారికి అండగా నిలబడుతున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్, పోలవరం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ బొరగం శ్రీనివాసులు కొనియాడారు.మండలంలోని బుసరాజుపల్లి లో టిడిపి నియోజవర్గం క్యాంప్ కార్యాలయం నందు సోమవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ ఆరోగ్య సమస్యల వల్ల పేదలు ఆసుపత్రుల పాలై ఆర్థికంగా చితికి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అఃదుకే వారికి ఎంతో కొంత ఆసరాగా ఉండడం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి కొంత సొమ్మును చెక్కుల ద్వారా ప్రభుత్వం అందించడం చాలా సంతోషించదగ్గ విషయం అని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పుడు పేదల గురించి ఆలోచించే వ్యక్తి అని,పేదల సంక్షేమమే ఆయన లక్ష్య మని ఆయన అన్నారు.నీకు కష్టం ఎదురైనప్పుడు మీ కుటుంబాన్ని పెద్ద కొడుకు లాగా ఉండి ఆదుకుంటునన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట నిలబెట్టుకుంటున్నారని ఆయన అన్నారు.అనంతరం నియోజకవర్గం లోని మొత్తం 18మంది లబ్దిదారులకు గాను రూ11,56756ల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బొరగం శ్రీనివాసులు అందించారు.ఈ కార్యక్రమంలో జిసిసి డైరెక్టర్ మడకం కన్నపరాజు, కొయ్యలగూడెం మాజీ మండల పార్టీ అధ్యక్షులు పారేపల్లి నరేష్,ఎఎంసి డైరెక్టర్,జిల్లా అధికారప్రతినిధి జారం చాంది,మండల ఉపాధ్యక్షులు కేరం వెంకటేశ్వరావు,వాడపల్లి రాధాకృష్ణ,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ మనెల్లి బాలు, కొండ్రెడ్డి పూర్ణ, సుదగాని సత్యనారాయణ,పి వెంకటేశ్వరావు, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సున్నం నాగేశ్వరరావు,ఎస్కె బాజి తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై నిఘా ఉంచాలి

-సబ్ యూనిట్ అధికారి జి. జయరామయ్య






**లక్కీరెడ్డిపల్లి జనవరి 12 ప్రజా జ్యోతి**
సీజనల్ (కాలానుగుణ )వ్యాధులపై ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో నిఘా ఉంచాలని లక్కీరెడ్డి పల్లి మలేరియా సబ్ యూనిట్ అధికారి జి.జయరామయ్య అన్నారు. సోమవారం స్థానిక సి. హెచ్. సి లో లక్కీరెడ్డి పల్లి మలేరియా సబ్ యూనిట్ పరిధిలో గల 06 పి. హెచ్. సి ల హెల్త్ అసిస్టెంట్ లతో సీసనల్ వ్యాధుల నియంత్రణ పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సబ్ యూనిట్ అధికారి జి. జయరామయ్య మాట్లాడుచు పురుష ఆరోగకార్యకర్తలు ప్రతీ రోజు తమకు కేటాయించిన గ్రామాలను సందర్శించి లార్వా మరియు జ్వరాల సర్వే లను నిర్దేశించిన ఫార్మేట్ ప్రకారం నిర్వహించాలని, జ్వరపు కేసులను గుర్తించి వారి నుండి రక్త నమూనాలను సేకరించాలని, రోగి పరిస్థితిని బట్టి రెఫెర్ చేయాలని, అనుమానిత జ్వరపీడితులనుండి కూడా సాంపిల్స్ సేకరించి పి.హెచ్. సి లోని ల్యాబ్ కు పంపాలని మరియు పైపు లైన్ లీకేజిలను గుర్తించి పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లాలని, మరమ్మత్తులు చేయించాలని అన్నారు. గ్రామాల్లోకి అపరిశుభ్ర పారిశుధ్య వాతావరణం ఉంటే అనగా డ్రైనేజ్ బ్లాక్, దిబ్బలు, ట్యాంక్ క్లీనింగ్ వంటివి కూడా అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉంది కావున అటువంటి పరిస్థితి ఉంటే పంచాయతీ రాజ్ శాఖ వారి నోటీస్ కు తీసుకు పోవాలి. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం కోసం లైన్ డిపార్ట్మెంట్ల యొక్క సహాయం తీసుకొని ఔట బ్రేక్స్ రాకుండా చేయవలసిన భాధ్యత మనందరి పైన ఉందని చేసిన పనికి డాకుమెంటేషన్ ఉంచుకోవాలని తెలిపారు. డెంగీ, మలేరియా పాజిటివ్ కేసులు వస్తే రెస్పాన్స్ టీమ్ సిద్ధంగా ఉండాలని హెచ్చరిక చేశారు.ఫ్రైడే డ్రైడే నిక్కచ్చిగా అమలు చెయాలని సూచనలు చేశారు. అనంతరం రికార్డులు పరిశీలించి హెల్త్ అసిస్టెంట్ లకు తగు సూచనలు చేశారు.

# ప్రభుత్వ భూములు స్వాహా చేసిన వీఆర్వో హనుమన్న ను సస్పెండ్ చేయాలి

-సీపీయం పార్టీ డిమాండ్



**ప్యాపిలి జనవరి 12 ప్రజాజ్యోతి:**
ప్రభుత్వ భూములను కాపాడేటువంటి రెవెన్యూ వ్యవస్థలో పనిచేస్తూ ప్రభుత్వ భూములనే తమ సొంతానికి ఉపయోగించుకునే విధంగా ప్రభుత్వ భూమిని స్వాహా చేసిన ప్రస్తుత కొమ్మ మర్రి గ్రామ రెవెన్యూ పరిధి విఆర్ఓ బోయ హనుమన్న చేసిన భూ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి రెవెన్యూ వ్యవస్థకే మచ్చ తెచ్చిన విఆర్ఓ ను తక్షణమే విదుల నుంచి తొలగించాలని సిపిఎం పార్టీ నాయకులు వాూా.రహీ మాన్ ,నక్కి శ్రీకాంత్,షేమిమ్ బేగం డిమాండ్ చేశారు. సోమవారం రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్డిఓ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆర్డిఓ నరసింహులు గారికి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్యాపిలి మండల పరిధిలోని మెట్టుపల్లి గ్రామ రెవెన్యూ పరిధి లోని 265-1 సర్వే నెంబర్లు ప్రభుత్వానికి చెందిన 14.81 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉన్నదని ఇందులోని కొంత భూమిని ఆనాటి కాలంలో పేద ప్రజలకు పంపిణీ చేయడం జరిగి మరికొంత భూమి ప్రభుత్వ భూమిగా ఉన్నది మిగిలిన ఈ ప్రభుత్వ భూమిపై గ్రామ రెవెన్యూ అధికారి అయిన వీఆర్వో బోయ హనుమన్న గారు కన్నేసి వారి రెవెన్యూ పరిధిలోని కొంతమంది అధికారులను ముడుపులతో లోపర్చుకొని వీఆర్వో బోయ హనుమన్న గారి భార్య బోయ చిన్న ఎల్లమ్మ గారి పేరు ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని ఈ పట్టా తయారు చేసుకుని రెవెన్యూ ఆన్లైన్ రికార్డు సృష్టించి ఖాతా నెంబర్ 1735 చేసి పట్టా పాస్ పుస్తకం మంజూరు చేయించుకుని "కంచె సేను మేసే" అన్న చందంగా ప్రభుత్వ భూమిని స్వాహా చేసి ఈ విధంగా ప్రభుత్వాన్ని రెవెన్యూ వ్యవస్థను మోసం చేయడం జరిగిందని వారు వివరించారు అంతేకాక ఇదే అదునుగా పాస్ పుస్తకాలను తాకట్టులో పెట్టి బ్యాంకు ద్వారా కూడా లక్షల రూపాయలు తీసుకొని మరోపక్క బ్యాంకు అధికారులను కూడా మోసం చేయడం జరిగిందని వారు ఆర్డీవోకు వివరంగా తెలియజేయడం జరిగింది ఇలాంటి విఆర్ఓ వల్ల రెవెన్యూ వ్యవస్థకే చెడ్డ పేరు వస్తుందని తక్షణమే స్వాహా చేసిన భూమి రెవెన్యూ ఆన్లైన్లో ఉన్న వీఆర్వో బోయ హనుమంతు గారి భార్య బోయ చిన్న ఎల్లమ్మ గారి పేరును తొలగించి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని ఇంత ప్రభుత్వ భూములను వీఆర్వో బోయ హనుమన్న ను తక్షణమే విధుల నుంచి తొలగించి ప్రభుత్వ భూములను కాపాడి రెవెన్యూ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం చేకూరే విధంగా క్రిమినల్ కేసు నమోదు చేయాలని వారి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మద్ది లక్ష్మీదేవి పాల్గొన్నారు.

## ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిన్నూరులో ముగ్గుల పోటీలు




**పాలకొల్లు. ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం జనవరి 12.**
ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిఏటా నియోజకవర్గ స్థాయిలో జరుగుతున్న మహిళలకు ముగ్గుల పోటీలలో భాగంగా జిన్నూరులో సొసైటీ అధ్యక్షులు దేవళ్ళ ప్రసాద్ ఇంటి ఆవరణలో సోమవారం పాలకొల్లు నియోజకవర్గ పరిధిలోని పోడూరు మండలంలో గల ఎనిమిది గ్రామాల మహిళలకు ముగ్గులు పోటీలు జరిపారు. ఈ పోటీలను ధర్మారావు ఫౌండేషన్ సభ్యులు పర్యవేక్షించారు. అనంతరం జరిగిన సభలో పోటీలలో పాల్గొన్న మహిళలలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన మహిళలకు బహుమతులను అందజేశారు పోటీల్లో పాల్గొన్న మహిళలకు ప్రోత్సాహక బహుమతులను దేవళ్ళ ప్రసాద్ తదితర నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా పాలకొల్లు ఏఎంసీ వైస్ చైర్మన్ దాసరి రత్నరాజు మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయపరంగా సంక్రాంతికి వేసే రంగవల్లుల ప్రత్యేకతను ఈ తరం యువతకు తెలియజేయడానికి మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంగవల్లుల పోటీలు నిర్వహిస్తున్నారన్నారు.నీటిసంఘం అధ్యక్షులు దేవళ్ల రామకోటి నియోజకవర్గం టీడీపీ నాయకులు పీతల శ్రీనివాస్ గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు కర్నేని రోజారమణి జి వెంకటేశ్వరరావు పాలవలస తులసిరావు స్థానిక మండల టిడిపి నాయకులు మేడిశెట్టి బుజ్జి లంకలపల్లి గంటయ్య యలకల శ్రీనివాస్ శీలం వాసు కుక్కల సత్యనారాయణ యల్లమిల్లి వెంకటరావు బాలం పురుషోత్తం ఆచంట స్థాయి గుబ్బల శ్రీరామ్ గుడాల ప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం

డ్రైవర్‌పై రాష్ అండ్ నిగ్లిజెంట్ డ్రైవింగ్ కేసు



**కూనవరం,జనవరి 12 (ప్రజాజ్యోతి):**
కూనవరం మండలంలో నిబంధనలకు విరుద్ధంగా అనుమతికి మించి ప్రయాణికులను ఎక్కించుకుని, ప్రమాదకరంగా వాహనం నడుపుతున్న టాటా మ్యాజిక్‌పై పోలీసులు చర్యలు చేపట్టారు. సోమవారం కూనవరం పరిధిలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది.అత్యధిక సంఖ్యలో ప్రయాణికులను ఎక్కించుకుని,నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రయాణికులకు,వాహనంలో ఉన్న వారికి ప్రాణాపాయం కలిగించేలా వ్యవహరిస్తున్న టాటా మ్యాజిక్‌ను కూనవరం ఎస్సై రామకృష్ణ గుర్తించి వాహనాన్ని నిలిపివేశారు. వాహనాన్ని పరిశీలించిన అనంతరం డ్రైవర్‌పై రాష్ అండ్ నిగ్లిజెంట్ డ్రైవింగ్ కేసును నమోదు చేశారు.ప్రయాణికుల భద్రతను లెక్కచేయకుండా, నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై రామకృష్ణ హెచ్చరించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అతిభారం, అతివేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాల ముప్పు అధికంగా ఉంటుందని పేర్కొన్నారు.ఇలాంటి చర్యలపై పోలీస్ శాఖ నిరంతరం నిఘా కొనసాగిస్తుందని, వాహనదారులు రవాణా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

## శ్రీ పూజ్య మహర్షి మహేష్ యోగివర్యుల జన్మదిన మహోత్సవమునకు హాజరైన ఎంపీ హరీష్ బాలయోగి



**కాట్రేనికోన ప్రజాజ్యోతి 12:**
డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం కందికుప్ప శివారు మొల్లేటిమొగలో వేద పాఠశాలలో ఉద్దరాజు ఆనందరాజు ఫౌండేషన్, భీమవరం మరియు ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య, మహర్షి వేదిక యూనివర్సిటీ, నెదర్లాండ్స్ సంయుక్త నిర్వహణలో శ్రీ పూజ్య మహర్షి మహేష్ యోగివర్యుల 109 వ జన్మదిన మహోత్సవమునకు అమలాపురం ఎంపీ హరీష్ బాలయోగి, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు లు హాజరయ్యారు. వేద పాఠశాలలోని పరమేశ్వరుని దర్శనం అనంతరం జరిగిన పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనతరం పలువురు ఘనాపాటి లను ఎంపీ హరీష్, ఎమ్మెల్యే బుచ్చిబాబు లు సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో మల్లెటిమల తెలుగుదేశం నాయకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## జాతీయ యువజన దినోత్సవం మరియు స్వామి వివేకానంద జయంతి కార్యక్రమం



**ఆళ్లగడ్డ జనవరి 12 ప్రజా జ్యోతి న్యూస్**

జాతీయ యువజన దినోత్సవం మరియు స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీ ఆవుల పుల్లారెడ్డి సేవాసమితి ఆవరణలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ ఆళ్లగడ్డ అధ్యక్షులు శ్రీ ఆవుల విజయభాస్కర్ రెడ్డి గారి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. సోమవారం ఉదయం 10 గంటలకు స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విజయభాస్కర్ రెడ్డి గారు మాట్లాడుతూ.. నేటి యువత స్వామి వివేకానందుని ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రెంకల పుల్లయ్య, నాగరాజు, శంకర్ రెడ్డి, ముని రామకృష్ణ, గుర్రెడ్డి, సుబ్బరాయుడు, కృష్ణారెడ్డి, నారాయణ, ప్రముఖ కాంట్రాక్టర్ దస్తగిరి మరియు ఇతర సేవాసమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఇరిగేల సోదరులు



**ఆళ్లగడ్డ జనవరి 12 ప్రజా జ్యోతి న్యూస్**

ఆళ్లగడ్డ టౌన్ యేసునాథపురం వీధికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ నాగేల్ల శికామణి కుమారుని వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆళ్లగడ్డ తాలూక.జనసేన పార్టీ అధికారప్రతినిధి ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముళ్ళ షరీఫ్ ఎర్రగొండ బ్రదర్స్ చంద్రబాబు, తాలూకా జనసేన పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు డాలు రత్నమయ్య మరియు జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## రాహుల్ వృద్ధాశ్రమం వద్ద మహిళలకు ముగ్గుల పోటీలు




**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం జనవరి 12. స్థానిక**

రాహుల్ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో రాహుల్ వృద్ధాశ్రమం వద్ద రాహుల్ సామాజిక సేవా సంస్థ నిర్వాహకులు జోగాధ ఉమా మహేశ్వరరావు పర్యవేక్షణ లో సోమవారం మహిళలకు ముగ్గుల పోటీలు జరిగాయి.ఈ పోటీలలో ప్రథమ బహుమతి పావని, ద్వితీయ బహుమతి వెంపటాపు దేవి, తృతీయ బహుమతి సెగ్గ మనోజ్ఞ గార్లు పొందగా వారికీ రూ. 1500, 1000, 500 వంతున నగదు బహుమతులను అందచేశారు. పోటీలో పాల్గోన్న 17మందికి చీరలు బహుమతిగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వారిచే అందచేశారు. వైసిపి పట్టణ అధ్యక్షులు శ్రీ కోరాడ శ్రీనివాసరావు, వైసిపి మున్సిపల్ విభాగం అధ్యక్షులు శ్రీ జోగి వెంకటేశ్వరరావు, వైసిపి ప్రచార విభాగం అధ్యక్షులు శ్రీ కెల్లా పెద్ది రాజు, వైసిపి చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు శ్రీ వీరా మల్లికార్జునుడు, వైసిపి పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు పెచ్చేటి లక్ష్మి విమల, పైలా వరలక్ష్మి, రొక్కాల మేరీ పాల్గొన్నారు.

## చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ యువజన దినోత్సవం

**చింతూరు జనవరి 12 ప్రజాజ్యోతి**



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం జాతీయ యువజన దినోత్సవం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. కె రత్న మాణిక్యం తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ యువతకు మార్గ నిర్దేశకుడు,భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలలో చాటిన గొప్ప మేధావి స్వామి వివేకానందుడు అన్నారు. 'కెరటం నాకు ఆదర్శం...లేచి పడుతున్నందుకు కాదు... పడినా తిరిగి లేస్తున్నందుకు', 'ప్రయత్నం చేసి ఓడిపోగానీ.... ప్రయత్నం చేయడంలో మాత్రం ఓడిపోకు', 'లక్ష్యం కోసం అలుపెరుగక శ్రమిస్తుంటే...నేడు కాకపోయినా రేపైనా విజయం సాధ్యమవుతుంది' లాంటి వివేకానందుని బోధనలు నేటి యువతకు ఆచరనీయమన్నారు.కళాశాల వైస్ ప్రిన్సిపల్ ముల్లి శేఖర్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంటుందని, తమ విలువైన జీవితాన్ని నాశనం చేసే మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, క్రమశిక్షణ, అవగాహన, సామాజిక బాధ్యతతో కూడిన యువతే బలమైన సమాజాన్ని నిర్మిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి.వెంకట్రావు,డాక్టర్.వై పద్మ,డాక్టర్. కె.శకుంతల,జి. హారతి,ఎస్.అప్పనమ్మ,

# భగవానపురం శివారులో కోడిపందాలపై మెరుపు దాడి

**నలుగురు అరెస్ట్..**

**ఐదు బైకులు, కోడి కత్తులు,నగదు స్వాధీనం**

**కూనవరం,జనవరి 12 (ప్రజాజ్యోతి):**



కూనవరం మండలం లోని పెద ఆర్కూర్ పంచాయతీ పరిధిలో ఉన్న భగవానపురం శివారు ప్రాంతంలో అక్రమంగా నిర్వహిస్తున్న కోడిపందాల స్థావరంపై కూనవరం ఎస్సై బొడ్డు రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది సోమవారం మెరుపు దాడి నిర్వహించారు. గ్రామ శివారు ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకుని నిషేధిత కోడిపందాలు కొనసాగుతున్నాయన్న నమ్మదగిన సమాచారం అందడంతో పోలీసులు ముందస్తు ప్రణాళికతో దాడి చేయగా,సంఘటన స్థలంలో కోడిపందాలు ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుంచి ఐదు ద్విచక్ర వాహనాలు, రెండు కోళ్లు, కోడిపందాల్లో వినియోగించే మూడు పదునైన కోడి కత్తులు, అలాగే రూ.2,650 నగదును స్వాధీనం చేసుకున్నారు.ప్రభుత్వ నిబంధనలు మరియు చట్టాలను ఉల్లంఘిస్తూ అక్రమ జూద క్రీడలైన కోడిపందాలను నిర్వహించడం నేరమని ఎస్సై స్పష్టం చేశారు.ఇటువంటి అక్రమ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని,మండల పరిధిలో పోలీసుల నిఘా మరింత కట్టుదిట్టంగా కొనసాగుతుందని తెలిపారు.కోడిపందాలు నిర్వహించిన వ్యక్తులపై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు వెల్లడించారు.అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించిన స్థానికులకు పోలీసులు కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు ఆత్మకూరు నియోజకవర్గంలో మంత్రి ఆనం, ఎంపీ వేమిరెడ్డి పర్యటన...

**-ఆరు విపిఆర్ అమృతధార మినరల్ వాటర్‌ప్లాంట్లు, సిమెంటురోడ్లకు ప్రారంభోత్సవాలు**

**ఆత్మకూరు జనవరి 12, ప్రజా జ్యోతి ఆర్ సి ఇంచార్జ్:**




గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు, మెరుగైన మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా ఆత్మకూరు నియోజకవర్గంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి విస్తృతంగా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. నేడు ఉదయం నియోజకవర్గంలోని అనంతసాగరం,మర్రిపాడు, ఏఎస్‌పేట,సంగం,చేజర్ల మండలాల్లో అభివృద్ధి పనులకు మంత్రి,ఎంపీ ప్రారంభోత్సవాలు చేయనున్నారు.నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలోని విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన 6 అమృతధార వాటర్‌ప్లాంట్లను, 69లక్షల ఉపాధిహామీ నిధులతో నిర్మించిన సిమెంటురోడ్ల ప్రారంభోత్సవం, ఏఎస్ పేట మండలం మదరాబాదులో 22.80లక్షలతో జల్‌జీవన్ మిషన్ రక్షిత మంచినీటి పథకం ప్రారంభోత్సవాల్లో మంత్రి, ఎంపీ పాల్గొంటారు. అనంతసాగరం మండలం ఎగువపల్లి, మర్రిపాడు మండలం రాజుపాలెం, ఏఎస్‌పేట మండలం మదరాబాదు, కావలియడవల్లి, సంగం మండల కేంద్రంలో, చేజర్ల మండలం ఎన్‌వి కండ్రిగలో విపిఆర్ అమృతధార వాటర్‌ప్లాంట్లు, సిమెంటురోడ్లను మంత్రి, ఎంపీ ప్రారంభిస్తారు..

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**నందవరం జనవరి 12(ప్రజా జ్యోతి ):**



స్థానిక మండల కేంద్రమైన నందవరంలో విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో 163 వ స్వామి వివేకానంద జయంతి ని విశ్వహిందూ పరిషత్ మంత్రాలయం ప్రఖండ కార్యదర్శి బెలగల్ జగదీష్ సోమవారం ముందుగా స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన జీవిత చరిత్రను తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద చిన్న వయసులోనే పాఠశాల లో చాలా వినయంగా ఉండేవారు అన్నారు. విద్యాబోధన అందించే ఉపాధ్యాయులు విద్యార్థులను మీరు పెద్దయ్యాక ఏమి అవుతారని అడిగితే స్వామి వివేకానంద నేను గుర్రపు బండి నడుపుతా అన్నారు. అందరూ పాఠశాల నందు ఎగతాళిగా స్వామిని వెక్కిరించారు. అందుకు స్వామి అందరికీ సమాధానం ఒకే రీతిగా భగవద్గీతలో శ్రీకృష్ణ భగవానుడు గుర్రపు రథోత్సవాన్ని నడిపాడు కాబట్టి నేను కూడా ఆ విధంగా ఉంటానని తెలియపరిచాడు. ఇవే కాకుండా స్వామి వివేకానంద భారతదేశ గొప్ప చరిత్రను విదేశాలలో తెలిపి విదేశీయులను భారతదేశ సంస్కృతి సంప్రదాయాల వైపు మళ్ళించారని అన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు భారతదేశం విదేశీయుల్లో గొప్ప దేశంగా భావిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రఖండ గోరక్ష ప్రముఖ గోవర్ధన్ నాయుడు, ప్రఖండ బజరంగ్దళ్ ఒంటెద్దు రాముడు, ఖండా కార్యదర్శి జిముకల రవికుమార్, ఉపాధ్యక్షులు చుక్క విరేష్, చాకలి మునిస్వామి, గోరక్ష ప్రముఖ తోట రమేష్, సహకార దర్శి జముకల గణేష్, ఉప్పర రమేష్,కండ బజరంగ్దళ్ సంయోజక్ వినోద్, సహసంయోజక్ తెలుగు పవన్ కుమార్, బసవరాజు,లక్ష్మన్న, బద్రీనాథ్ గౌడ్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు..

# డప్పు కళాకారుల సమస్యలపై మడకశిరలో ధర్నా

**-ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా**

**-45 ఏళ్లకే పెన్షన్ ఇవ్వాలి**

**మడకశిర, (ప్రజా జ్యోతి) జనవరి 12** మడకశిర ఇన్చార్జ్







మడకశిర:డప్పు కళాకారుల సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేస్తూ మడకశిర తాలూకా తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సర్కిల్ నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు కళాకారులు ర్యాలీగా నినాదాలతో ప్రదర్శన నిర్వహించారు.కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ, ఉపాధ్యక్షులు రామాంజనేయులు, యోగానంద మాట్లాడుతూడప్పు కళాకారులు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని, వారి జీవనోపాధి కోసం ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా, ప్రతి డప్పు కళాకారుడికి నెలకు రూ.7,000 పెన్షన్ మంజూరు చేయాలని, కొత్తగా అర్హత పొందినవారికి పెన్షన్‌ను ఆన్‌లైన్‌లో వెంటనే విడుదల చేయాలని కోరారు.అలాగే, భూమిలేని కళాకారులకు రెండు ఎకరాల భూమి కేటాయించాలనీ, ప్రమాద బీమా రూ.5 లక్షల నుండి రూ.10 లక్షల వరకు కల్పించాలనీ, 45 ఏళ్ల వయస్సు నిండిన ప్రతి డప్పు కళాకారుడికి పెన్షన్ మంజూరు చేయాలనీ, వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి డప్పు కళాకారుడిని గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలనీ వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మడకశిర కెవిపిఎస్ కమిటీ సభ్యులు, మండల కార్యదర్శి బి. రవి తదితరులు పాల్గొన్నారు.

# ఆస్క్ అఖిల ప్రోగ్రాం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అఖిలప్రియ

**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 12**



స్వామి వివేకానంద జయంతి మరియు, నేషనల్ యూత్ డే సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో, ఆస్కఅఖిల అనే ప్రోగ్రాంను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా నేషనల్ యూత్ డే సందర్భంగా వివిధ కాలేజీలకు సంబంధించిన విద్యార్థిని విద్యార్థులకు, వ్యాసరచన పోటీలు ప్రసంగ పోటీలు నిర్వహించడం జరిగింది, వీరిలో గెలుపొందిన వారికి 5 కాలేజీలకు సంబంధించిన, వారికీ వ్యాసరచన పోటీలకు ముగ్గురు, ప్రసంగం పోటీలకు ముగ్గురు ఇలా 30 బహుమతులు అందించడం జరిగింది. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ విద్యార్థిని విద్యార్థులతో వారు అడిగే ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు, అలాగే లోకేష్ అన్న పుట్టినరోజు సందర్భంగా ఈ నెల 23వ తేదీన టాటా కంపెనీ వారితో మాట్లాడి జాబ్ మేళా నిర్వహించబడుతుందని, ఇది కేవలం అమ్మాయిలకే అవకాశం ఉంటుందని తెలియజేశారు. అబ్బాయిలకు మళ్లీ మార్చి నెలలో ఉంటుందని 500 మందికి పైగా జాబ్ ఆపర్చునిటీ దొరుకుతుందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలియజేసారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మరియు విద్యార్థిని విద్యార్థులు రక్తదానం చేయడం జరిగింది. ఆదివారం జరిగినటువంటి స్వచ్ఛ కోనేరు స్వచ్ఛ అహోబిలం కార్యక్రమం చూసి ఎంతోమంది ప్రముఖులు మిత్రులు నాకు ఫోన్ చేయడం జరిగిందని, ఇది చాలా మంచి ప్రోగ్రామ్ అని ఇలా ఇంకా ఎన్నో ప్రోగ్రామ్స్ మీ ఆధ్వర్యంలో జరుగుతే ఆళ్లగడ్డ అభివృద్ధి చెందుతుంది అని తెలియజేశారు.

# జలవనరుల కేంద్రం ఆధ్వర్యంలో రైతు సేవా సిబ్బందికి పూర్వ అభ్యాస శిక్షణా కార్యక్రమం

**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి జనవరి 12**




కడప జిల్లా జలవనరుల కేంద్రం ఆధ్వర్యంలో రైతు సేవా కేంద్ర (ఆర్.ఎస్.కె) సిబ్బందికి పూర్వ అభ్యాస శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఏఆర్ఎస్ శాస్త్రవేత్తలు డా. ప్రభాకర్ రెడ్డి డా. సునీల్ కుమార్ (ఎంటమాలజీ), కేవీకే హెడ్ డా. అంకయ్య డాట్ కో-ఆర్డినేటర్ డా. కృష్ణప్రియ కేవీకే కో-ఆర్డినేటర్ డా. మానస (హార్టికల్చర్), అలాగే ఎం. నాగరాజు (డీడీఏ ఎఫ్‌టీసీ) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్.ఎస్.కె సిబ్బందిని ఉద్దేశించి ప్రస్తుత కాలంలో రైతులకు అవసరమైన పంట యాజమాన్య పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానం, పురుగు మరియు రోగ నియంత్రణ అంశాలపై నిపుణులు విస్తృతంగా వివరించారు. డా. ఎన్. కృష్ణప్రియ మాట్లాడుతూ, ఏరువాక కేంద్రం ద్వారా రైతులకు అందిస్తున్న వివిధ కార్యక్రమాలు, సాంకేతిక సేవలు, శిక్షణా శిబిరాలు, రైతుల సమస్యల పరిష్కారంలో ఏరువాక కేంద్రం పాత్రను విశదీకరించారు. నూతన సాంకేతిక పరిజ్ఞానం, పంటల ఉత్పత్తి పెంపు, సమర్థవంతమైన ఇన్‌పుట్ వినియోగం, కీటక మరియు రోగ నియంత్రణలో శాస్త్రీయ సలహాలు రైతులకు అందుతున్నాయని తెలిపారు. గ్రామ స్థాయిలో పనిచేసే వీఏఏలు, వీఏహెచ్ఏలు ఈ కార్యక్రమాలను రైతులకు చేరవేయడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఏఆర్ఎస్ శాస్త్రవేత్త డా. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, రబీ కాలంలో సాగు చేసే నువ్వుల పంటకు అనుకూలమైన రకాలు, పంట యాజమాన్య పద్ధతులు, భూసార పరీక్షల ప్రాముఖ్యత, అలాగే తమ కార్యాలయం ద్వారా రైతులకు అందించే వివిధ పథకాలపై వివరించారు. డా. సునీల్ కుమార్ రబీ కాలంలో సాగు చేసే వరి, శనగ, మినుము పంటల్లో వచ్చే ముఖ్యమైన పురుగు తెగుళ్ల గురించి అవగాహన కల్పించారు. కేవీకే హెడ్ డా. అంకయ్య పసుపు, తమలపాకు పంటల యాజమాన్య పద్ధతులు, పురుగు మరియు రోగ నియంత్రణపై సమగ్రంగా వివరించారు. డా. మానస రబీ కాలంలో మామిడి పంటకు అవసరమైన ఎరువుల యాజమాన్యం, పోషక లోపాలు, పురుగు మరియు తెగుళ్ల నియంత్రణ పద్ధతులపై సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కడప వ్యవసాయ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మీ మాధవి ఎస్. అశోక్ రెడ్డి గారు (సహాయ వ్యవసాయ సంచాలకులు), జిల్లా వనరుల కేంద్రం, ఊటుకూరు కడపకు చెందిన అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.**-యం. నాగరాజు ఉప సంచాలకులు జిల్లా వనరుల కేంద్రం, ఊటుకూరు కడప**

# వివేకానంద జీవితం యువతకు ఆదర్శం

**గుంతకల్లు జనవరి 12 (ప్రజా జ్యోతి):**
స్వామి వివేకానంద జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయమని బిజెపి నాయకులు పేర్కొన్నారు. స్వామి వివేకానంద 163 వ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ న్యూ టౌన్ పట్టణ అధ్యక్షులు వాసం రవిబాబు ఆధ్వర్యంలో పట్టణంలోని వివేకానంద పార్క్ నందు గల స్వామి వివేకానంద విగ్రహానికి బిజెపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చడం జరిగినది. బిజెపి నాయకులు మాట్లాడుతూ స్వామి వివేకానంద వారి జయంతి మరియు భారత యువజన దినోత్సవ సందర్భంగా స్వామి వివేకానంద స్ఫూర్తి యువత లో ధైర్యం, ఆత్మవిశ్వాసం నింపడం, దేశభక్తిని రగిలించ డం, సామాజిక సేవకు ప్రేరేపిం చడం, జాతీయతా భావాన్ని పెంపొందించడం వంటి వాటిపై కేంద్రీకృతమై ఉంటుంది, ఆయన ఆలోచనలు, సూక్తులు యువతను సన్మార్గంలో నడిపిస్తూ, లోపలి నుంచి బలం పొంది, భారతదేశ సంప్రదాయాలను ప్రపంచానికి



చాటాలని ప్రోత్సహిస్తాయి. ఆయన సందేశాలు "ఉత్తిష్ఠత, జాగ్రత, ప్రాప్యవరాన్నిర్బోధ త" (లేవండి, మేల్కొనండి, లక్ష్యం చేరేవరకు ఆగవద్దు) వంటి నినాదాలతో యువతకు మార్గదర్శకం చేస్తాయి. స్వామి వివేకానంద వారి స్ఫూర్తితో మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశం యొక్క అభివృద్ధి,దేశ యువత యొక్క శక్తిని మన దేశ సామర్థ్యాన్ని ప్రపంచ దేశాలకు సరసన నిలిపి చాటిచెప్పారు. వికాసిత్ భారత్ స్ఫూర్తితో నేడు మన ప్రధాని పరిపాలన కొనసాగిస్తు న్నారు. అంటే అది స్వామి వివేకానంద ఆశయ సాధనలో ఒక భాగమే ఎన్ని తరాలు మారినా భవిష్యత్ తరాలు అందరూ కూడా స్వామి వివేకానంద ని స్మరిస్తూ వారు చూపిన మార్గాన్ని అనుసరిస్తూ స్ఫూర్తి పొందవలసిన అవస రం ఎంతైనా ఉందని తెలియజే శారు. ఈ కార్యక్రమంలో న్యూ టౌన్ పట్టణ అధ్యక్షుడు వాసం రవిబాబు,జిల్లా మాజీ ఉపాధ్య క్షులు కొలిమి రామాంజనేయు లు,జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసముద్రం శ్రీదేవి,జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సింగంశెట్టి విశ్వనాథ్,పట్టణ కార్యదర్శి నారాయణరెడ్డి, నాయకులు రాజశేఖర్, మోహన్,వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు

-రైతు సంఘం నాయకుడు అప్పలరాజును వెంటనే విడుదల చేయాలి. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వెంకటేశ్వర రెడ్డి

-ప్రజాపక్ష నాయకుడి పై పీడీ యాక్ట్ పెట్టడం ప్రభుత్వ దాష్టికానికి నిదర్శనం. సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర

-ప్రభుత్వ అక్రమ అరెస్టుల వల్ల రాష్ట్రంలో వేలాది అప్పలరాజులు పుడతారు. రైతు సంఘం మండల కార్యదర్శి సిద్దయ్య గౌడ్

**పత్తికొండ జనవరి 12 (ప్రజా జ్యోతి)**
ప్రజా సమస్యలపై పనిచేస్తున్న అనకాపల్లి రైతు సంఘం నాయకులు అప్పలరాజుపై పెట్టిన పీడీ యాక్ట్ వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రజా సంఘాలు సిఐటియు, రైతు



సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, ఆధ్వర్యంలో సోమవారం పత్తికొండ పట్టణంలోని స్థానిక ఎర్రగుడి ఈశ్వర్ రెడ్డి భవనం నుండి ర్యాలీ నిర్వహించి నాలుగు స్తంభాల కూడలి దగ్గర ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ సంఘం మండల కార్యదర్శి నరసన్న, అధ్యక్షతన వహించగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వెంకటేశ్వర రెడ్డి, పీఎం పార్టీ సీనియర్ నాయకులు రంగారెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర, రైతు సంఘం మండల కార్యదర్శి సిద్దయ్య గౌడ్, మాట్లాడుతూ రాష్ట్ర కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగానికి విరుద్ధంగా నిరంకుశ పరిపాలన సాగిస్తుందని అన్నారు. రైతాంగ, వ్యవసాయ కార్మికుల, ప్రజా సమస్యలపై పని చేసే అప్పలరాజు పై పిడి యాక్ట్ పెట్టడం దుర్మార్గమన్నారు. రైతుల భూములు తీసుకోవద్దని, మత్స్యకారుల కడుపు కొట్టవద్దని, కూలీలకు అన్యాయం చేయవద్దని ప్రభుత్వాన్ని ప్రశ్నించడమే నేరమా అని వారన్నారు వెంటనే అప్పలరాజును విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటి నాయకులు గోపాల్, డివైఎఫ్ఐ నాయకులు డి. అల్లిపిర, జయప్రకాష్ గౌడ్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బుజ్జులు, శికామణి, ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి రమేష్, రామాంజనేయులు, రైతు సంఘం నాయకులు రాజుల కారన్న, ప్రజా సంఘాలు కార్మిక సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ కార్యాలయం నందు సంక్రాంతి సంబరాలు

ముగ్గుల పోటీ కరపత్రాలు పంచుతున్న సిపిఐ పట్టణ కార్యదర్శి ఎన్ రామాంజనేయులు ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి శివ

**పత్తికొండ జనవరి 12 (ప్రజా జ్యోతి)**
పత్తికొండ పట్టణంలోని చదువుల రామయ్య భవన్ సిపిఐ కార్యాలయం నందు సంక్రాంతి పండగ సందర్భంగా ఏఐవైఎఫ్ ఏఐఎస్ఎఫ్ మహిళా సమైక్య ఆధ్వర్యంలో భోగి పండుగ రోజు ఉదయం 10 గంటలకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నారు చదువులు రామయ్య భవన్ నందు నిర్వహించబోయే సంక్రాంతి సంబరాలకు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రయ్య, ముఖ్యఅతిథిగా



పాల్గొంటున్నారని పత్తికొండ పట్టణంలోని ఒకటో వార్డు నందు సిపిఐ పట్టణ కార్యదర్శి ఎన్ రామాంజనేయులు ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి శివ ముగ్గుల పోటీ కరపత్రాలు పంచుతూ పత్తికొండ పట్టణం లోని మహిళలు చిన్నారులు పాల్గొని సంక్రాంతి సంబరాలు అందరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు మహిళలు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## శ్రీ స్వామి వివేకానంద స్కూల్లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి మహోత్సవం



**కూనవరం,జనవరి 12 (ప్రజాజ్యోతి):**
పోలవరం జిల్లా,కూనవరం మండలం,చూచిరేవుల గూడెం గ్రామంలో గల శ్రీ స్వామి వివేకానంద స్కూల్ లో స్వామి వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకొని సోమవారం ఘనంగా స్వామి వివేకానంద జయంతి మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న కాకునూరు కృష్ణార్జునరావు విద్యార్థినీ-విద్యార్థులకు శ్రీ స్వామి వివేకానందుల జీవిత చరిత్ర, తత్వాలు, యువతకు ఆయన ఇచ్చిన సందేశాల గురించి విపులంగా వివరించారు. స్వామి వివేకానంద బోధనలు నేటి యువతకు మార్గదర్శకమని, ప్రతి ఒక్కరూ ఆయన ఆదర్శాలు, అడుగుజాడల్లో నడుచుకొని సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, విద్యార్థినీ-విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని స్వామి వివేకానందకు ఘన నివాళులు అర్పించారు.

# రూ.20 లక్షల నిధులతో కోతులగుట్ట సిహెచ్‌సీకి ప్రహరీ గోడ

ఎంపీపీ పాయం రంగమ్మ శంకుస్థాపన



**కూనవరం,జనవరి 12 (ప్రజాజ్యోతి):**
కూనవరం మండలం, కోతులగుట్ట ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సిహెచ్‌సీ) కు రూ.20 లక్షల నిధులతో మంజూరైన ప్రహరీ గోడ నిర్మాణ పనులకు సోమవారం కూనవరం ఎంపీపీ పాయం రంగమ్మ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసుపత్రి భద్రతను దృష్టిలో ఉంచుకొని ఆసుపత్రి ప్రాంగణం మూడు వైపులా ప్రహరీ గోడను నిర్మించనున్నట్లు,ఈ పనులను నెల రోజుల వ్యవధిలో పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌సీ సూపరింటెండెంట్ డా. కె. మహేష్ బాబు,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎడవల్లి భాస్కరరావు, మాజీ ఎంపీపీ, టీడీపీ నాయకులు పోడియం అప్పారావు, టీడీపీ నాయకులు గడ్డిపాటి ప్రసాద్, ఫార్మసీ ఆఫీసర్ తుష్టి జోగారావు, కాంట్రాక్టర్ సాయి తదితరులు పాల్గొన్నారు.


# ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలు



సంక్రాంతి పండుగ సంబరాలు నిర్వహిస్తున్న సూపర్వైజర్ సుశీల..

**చాగలమర్రి జనవరి 12 ( ప్రజా జ్యోతి)**
సమగ్ర శిశు అభివృద్ధి సంస్థ ఆళ్లగడ్డ ప్రాజెక్టు సిడిపిఓ ఆదేశాల మేరకు చాగలమర్రి మండలంలో సూపర్వైజర్ సుశీల ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు సోమవారం ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాలలోని పిల్లలతో హరిదాసు , పెద్దవారి వేషధారణలు , పిండి వంటలు, భోగి పళ్ళతో పండగ ఆనందంతో భోగి మంటలు చుట్టూ ప్రదక్షణలు చేస్తూ కోలాటం చేశారు. పండుగ సంబరాలలో అంగన్వాడి టీచర్లు హసీనా, చంద్రకళ, ఇందుమతి, మై మూన్, అంగన్వాడి ఆయా కేజియా, పారిశుద్ధ్య కార్మికురాలు ఎద్దు సునీత, అంగన్వాడి కేంద్రాల్లోని పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ దస్తగిరి స్వామి ఉరుసు మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బీవీ



**గోనెగండ్ల జనవరి 12(ప్రజా జ్యోతి):**
పెద్ద మరివీడు గ్రామంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ దస్తగిరియ్యా స్వామి ఉరుసు సందర్భంగా ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. శ్రీ శ్రీ శ్రీ దస్తగిరియ్యా స్వామి దర్గాలో ప్రత్యేక దువ్వా, ప్రార్థనలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా గ్రామ ఉరుసు సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన జట్లకు ఎమ్మెల్యే బహుమతులు ప్రదానం చేసి, క్రీడాకారులను అభినందించారు. అనంతరం గ్రామ ప్రజలకు ఉరుసు శుభాకాంక్షలు తెలియజేస్తూ, శ్రీ దస్తగిరియ్యా స్వామి కృపతో గ్రామ ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో, ఐక్యతతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## పెద్దకడబూరు కేజీబీవీ S.O ని సస్పెండ్ చేయాలి

-షోకస్ నోటీసులతో కాలయాపన చేయడం తగదు

ఆర్ ఏ వి ఎఫ్, ఆర్ యు ఎస్ ఎఫ్



**జనవరి 12(ప్రజా జ్యోతి):**
పెద్దకడబూరు లోనే తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆర్ఏవీఎఫ్,ఆర్ యు ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తహసిల్దార్ ప్రియా దర్శిని కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు రఘునాథ్ కృష్ణ కాజా మాట్లాడుతూ పెద్దకడబూర్ కస్తూర్బా గాంధీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ అయినటువంటి రుక్సానా పర్వీన్ ను సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు ముఖ్యంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించకుండా ఉడికి ఉడకని అన్నం నీళ్ల చారు మరియు చిన్న సైజు గుడ్లు ఇస్తూ విద్యార్థులకు నాసిరకం భోజనం పెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు ఉన్నత విద్యాశాఖ అధికారులు కేవలం షోకాస్ నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారని వారు అన్నారు ఆమె అవినీతి అక్రమాలపై సమగ్రంగా విచారణ జరిపి ఆమెను సస్పెండ్ చేయాలని వారు అన్నారు అలాగే అదనపు తరగతి గది నిర్మాణాలలో అవినీతి జరుగుతున్న పట్టించుకోకుండా ఉన్నారని నాసిరకంగా తరగతి నిర్మాణం చేపడితే అది కూలిపోయి ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని వారు అన్నారు ఇకనైనా ఉన్నత అధికారులు స్పందించి ఎస్ఓ ని సస్పెండ్ చెయ్యకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలో చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అన్నదమ్ముల దారుణ హత్య 13 మంది అరెస్ట్ డి.ఎస్.పి భార్గవి

**ఎమ్మిగనూరు జనవరి 12 (ప్రజా జ్యోతి):**
మండల పరిధిలో కందనతి గ్రామంలో ఇటీవల అన్నదమ్ములు దారుణహత్యకు గురైన విషయం తెలిసిందే. తాజాగా ఈ కేసులో 13 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఎమ్మిగనూరు డివిజన్ డి.ఎస్.పి భార్గవి ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 2 ఏళ్ల క్రితం జరిగిన



హత్య కేసులో ప్రతీకారంగా వీరిద్దరిని దుండగులు హత్య చేసినట్టు విచారణలో తేలింది. దీంతో నిందితులను అరెస్ట్ చేసి దాడికి ఉపయోగించిన వేటకొడవళ్ళు, గొడ్డలితో పాటు కర్రలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు..

# గంజాయి పై ఉక్కు పాదం.

-ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు



**చింతూరు జనవరి 12 ప్రజాజ్యోతి**
చింతూరు పోలీసు సిబ్బంది స్టేషన్ ఎదుట ముమ్మరంగా వాహన తనిఖీలు సోమవారం నిర్వహించారు. గంజాయి రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను మందంజలో ఉంచాలనే ఉద్దేశంతో రాష్ట్ర హోంమంత్రి, వంగలపూడి అనిత, జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్,ఎ ఎస్పి బొడ్డు హేమంత్ కుమార్ ఆదేశాల మేరకు గంజాయి రహిత జిల్లాగా ఉంచడానికి చింతూరు సీఐ గోపాలకృష్ణ, ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో ఒరిస్సా నుండి ఆంధ్రప్రదేశ్ కు, భద్రాచలం వైపు వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సిఐ గోపాలకృష్ణ మాట్లాడుతూ ఒరిస్సా రాష్ట్రానికి అనుకొని ఉన్న పోలీసు సర్కిల్ అయిన చింతూరు లో గంజాయి రవాణా అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉండటంతో ప్రత్యేక సిబ్బందితో ప్రతిరోజు చింతూరు, మోతుగూడెం, డొంకరాయి పోలీస్ స్టేషన్ ల ఎదుట వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా అనుమానం వచ్చిన వ్యక్తుల వేలిముద్రలను ఆన్లైన్ ద్వారా పరీక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిఐ,ఎస్ఐలతో పాటు ప్రత్యేక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

**ఎమ్మిగనూరు జనవరి 12(ప్రజా జ్యోతి ):**



ప్రజాసేవే లక్ష్యంగా, ప్రజా సమస్యల పరిష్కారమే ఆశయంగా రాజకీయ–సామాజిక జీవితంలో ముందుకు సాగుతున్న మీ నాయకత్వం అనేక మందికి స్ఫూర్తిగా నిలుస్తోంది.బుట్టా ఫౌండేషన్ ద్వారా పేదలు, బడుగు వర్గాలు, నిరుపేద కుటుంబాలకు మీరు అందిస్తున్న సేవలు ప్రశంసనీయం. ప్రజల నమ్మకంతో, సేవాభావంతో మీరు మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, సమాజ అభివృద్ధిలో మరింత కీలక పాత్ర పోషించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. ఈ శుభదినాన మీకు ఆరోగ్యం, ఆనందం, దీర్ఘాయుష్షు, ప్రజల ఆశీస్సులతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ మరోసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన 1వార్డు కౌన్సిలర్ నాగేశప్ప తెలిపారు.

## టేకులబోరు ఉదయ భాస్కర్ కాలనీలో పర్యటించిన చింతూరు ఏఎస్పీ బొడ్డు హేమంత్



**కూనవరం,జనవరి 12 (ప్రజాజ్యోతి):**

కూనవరం మండలం, టేకులబోరు గ్రామంలోని ఉదయ భాస్కర్ కాలనీలో చింతూరు ఏఎస్పీ బొడ్డు హేమంత్ సోమవారం పర్యటించారు.ఈ సందర్భంగా కాలనీలో నివసిస్తున్న ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు తెలుసుకున్నారు.ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఏఎస్పీ హామీ ఇచ్చారు.అనంతరం కాలనీలోని పేద కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేసి మానవీయతను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానికులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గుండెపోటుతో అచ్చె సత్యనారాయణ మృతి

### భౌతికకాయానికి టీడీపీ నేతల నివాళి



**కూనవరం,జనవరి 12 (ప్రజాజ్యోతి):**

కూనవరం మండలం ముల్లూరు గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త అచ్చె సత్యనారాయణ (55) ఆదివారం రాత్రి గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు.ఆయన మరణ వార్త గ్రామంలో విషాదాన్ని నింపింది.సోమవారం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎడవల్లి భాస్కరరావుతో పాటు పొడియం అప్పారావు, బరపాటి ప్రకాష్ తదితర టీడీపీ నేతలు ఆయన నివాసానికి చేరుకొని భౌతికకాయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా టీడీపీ జెండాను కప్పి ఘనంగా నివాళులర్పించారు.

## అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి ఓంకార్ చారిటబుల్ ట్రస్ట్ చేయూత

**కూనవరం,జనవరి 12 (ప్రజాజ్యోతి):**




పోలవరం జిల్లా,కూనవరంలో గల చేపల బజార్‌లో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన వేములపల్లి రామారావు కుటుంబానికి ఓంకార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మానవీయ సహాయం అందించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ట్రస్ట్ తరఫున రూ.10 వేలు నగదు ఆర్థిక సహాయంతో పాటు ఒక బియ్యం బ్యాగ్‌ను అందజేయడం జరిగింది.ఈ సహాయ కార్యక్రమంలో ఓంకార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎన్.బి. స్వామి పాల్గొని,బాధిత కుటుంబానికి అండగా ట్రస్ట్ ఎల్లప్పుడూ నిలుస్తుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు చిచ్చడి రాజేష్, మీసాల మహేంద్ర, చిచ్చడి రాజు, పూనెం సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

## మందలూరు గ్రామంలోసంక్రాంతి ముగ్గుల పోటీలు.

**రుద్రవరం జనవరి 12 ప్రజా జ్యోతి న్యూస్**




రుద్రవరం మండలం మందలూరు గ్రామంలో సోమవారం జి.బి. ఫెర్టిలైజర్స్ & పెస్టిసైడ్స్ మరియు కోరమాండల్ కంపెనీల ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని స్థానిక దర్గా సమీపంలో ఏర్పాటు చేసిన ఈ పోటీల్లో గ్రామానికి చెందిన మహిళలు ఉత్సాహంగా పాల్గొని ఆకర్షణీయమైన ముగ్గులు వేశారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి నిర్వాహకులు బహుమతులు ప్రధానం చేయగా, పాల్గొన్న ఇతర మహిళలకు కూడా ప్రోత్సాహకరంగా కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కోరమాండల్ మార్కెటింగ్ ఆఫీసర్ చెన్నకేశవులు, దిలీప్ కుమార్ రెడ్డి, జి.బి. ఫెర్టిలైజర్స్ డీలర్ రామశేఖర్ రెడ్డి, వి.ఆర్.ఓ మురళీ మోహన్, గ్రామ కార్యదర్శి ఆదిలక్ష్మి, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యకర్తలే పార్టీ బలం ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు

### గ్రామాల్లో ప్రతి సమస్య పరిష్కారం నా బాధ్యత

### రోళ్ల మండలంలో గుడ్డుగుర్కి పంచాయతీ ఎమ్మెల్యే భరోసా

**మడకశిర, జనవరి 12 (ప్రజా జ్యోతి): మడకశిర ఇంచార్జ్**



తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు, సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు పిలుపునిచ్చారు. రోళ్ల మండలం గుడ్డుగుర్కి గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల నాయకులు, కార్యకర్తలతో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా గుడ్డుగుర్కి, గొట్టుగుర్కి, దాసప్పపాళ్యం, వానప్పపాళ్యం, జీ.ఎన్.పాళ్యం, క్యాతప్పపాళ్యం, గొల్లహట్టి గ్రామాల నాయకుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లోని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.కార్యకర్తలే అధినేతలు చంద్రబాబు మాటలు గుర్తుంచుకోండి "తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అధినేతలు" అనే విషయాన్ని ఎప్పటికప్పుడు గుర్తుంచుకోవాలని, పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పదే పదే చెప్పే మాటలను ప్రతి నాయకుడు, కార్యకర్త గుండెలో పెట్టుకోవాలని ఎమ్మెల్యే రాజు అన్నారు. పార్టీని బలంగా నిలబెట్టేందుకు నాయకులు, కార్యకర్తలు ఒక్కటై ప్రజలకు అండగా నిలవాలని సూచించారు.ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత టీడీపీ క్యాడర్‌పై ఉందన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు నాయకులు అందుబాటులో ఉండాలని, పరిష్కరించలేని సమస్యలను తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని కోరారు.ప్రతి సమస్యను పరిష్కరిస్తా నాపై వదిలేయండి వీధిలైట్లు, త్రాగునీరు, డ్రైనేజీలు, భూమి సమస్యలు, ట్రాన్స్‌ఫార్మర్లు, పెన్షన్లు వంటి సమస్యలను గ్రామ నాయకులు వివరించగా, ఎమ్మెల్యే వాటిని నోట్ చేసుకున్నారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే సచివాలయ సిబ్బందితో చర్చించి పరిష్కరించారు. మిగిలిన సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. "గ్రామాల్లోని ప్రతి సమస్యను పరిష్కరించే బాధ్యత నాపై వదిలేయండి" అని ఎమ్మెల్యే భరోసా ఇవ్వడంతో నాయకులు సంతోషం వ్యక్తం చేశారు.ప్రముఖుల హాజరుతో సమావేశంఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా. శ్రీనివాసమూర్తి, వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మార్కెట్ యార్డు చైర్మన్ గురుమూర్తిస్వామి, ఏపీఐఐసీ డైరెక్టర్ రామకృష్ణ, మండల కన్వీనర్ జి.కె.ఈరన్న, సింగిల్ విండో ప్రెసిడెంట్ దాసిరెడ్డి, క్లస్టర్ కన్వీనర్ మారుతీ, డైరెక్టర్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సమావేశాల లో పాల్గొన్న నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణ రాజు


**పశ్చిమగోదావరి జిల్లా జనవరి12( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)**



ఈ రోజు ఆచంట నియోజకవర్గం తూర్పుపాలెం క్యాంప్ కార్యాలయం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సమావేశం ఆచంట నియోజకవర్గం ఇంచార్జ్,మాజీ మంత్రివర్యులు చెరుకువాడ శ్రీ రంగనాథరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పార్టీ అధ్యక్షులు, నరసాపురం నియోజవర్గ ఇన్చార్జ్ ముదునూరి ప్రసాద్ రాజు మరియు నరసాపురం పార్లమెంటు పరిశీలకులు మురళీకృష్ణరాజు పాల్గొన్నారు ఈ సమావేశంలో మండల పార్టీ కన్వీనర్లు గూడూరి దేవేంద్రుడు ,జక్కం చెట్టి చంటి ,పిల్లి నాగన్న ,నల్లిమిల్లి బాబిరెడ్డి ,ఎంపీపీ పోతినీడి వెంకటేశ్వర్లు ,సుమంగళి ,దంపనబోయిన బాబురావు ,చింతపల్లి గురు ప్రసాద్ ,సుంకర సీతారాం ,పోతుమూడి రామచంద్రరావు , చిన్నం ఏడుకొండలు ,పిల్లి రుద్ర ప్రసాద్ , కర్రీ వేణుబాబు , సత్తి విష్ణు కుమార్ రెడ్డి , ముప్పాల వెంకటేశ్వరరావు , పలివెల శ్రీను ,తమిళంపూడి సూర్య రెడ్డి ,భూపతి రాజు , శ్రీనివాసరాజు ,గణేశుల తాడి రాజారెడ్డి ,ముత్యాల సుబ్బారావు ,బుర్ర రవికుమార్ , రావి రత్నకుమారి , నాగేశ్వరరావు ,సత్తి వెంకటరెడ్డి ,దిద్దే శ్రీను ,కాకిలేటి బాపిరాజు గారు,కుక్కల కిరణ్ ,మండ నారాయణరెడ్డి ,గుడిమెట్ల ఎల్లారెడ్డి ,కేశవరపు గణపతి ,భవాని గారు,ప్రసాద్ ,ఎడ్ల రామకృష్ణ , పాముల శ్రీను ,నమ్మితి వేణు ,బొరుసు రాంబాబు ,గుబ్బల వీరబ్రహ్మం ,కలిదింటి దినేష్ రాజు ,పైడి ఏసుబాబు ,తిక్కిరెడ్డి పవన్ ,ముత్యాల నాగేశ్వరరావు ,దొమ్మేటి రాంబాబు ,దేవవరపు సూర్యనారాయణ ,గొట్టుముక్కల సునీల్ వర్మ మరియు వివిధ హోదాలో ఉన్న నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కళ్యాణ మండపం నిర్మాణానికి భూమిసర్వే

**ముత్తుకూరు ,జనవరి 12 (ప్రజా జ్యోతి)**



స్థలం పరిశీలించిన అధికారులు

ముత్తుకూరు గ్రామపంచాయతీలో కళ్యాణ మండపం నిర్మాణానికి కేటాయిం చవలసిన భూమిని రెవెన్యూ శాఖ అధికారులు సోమవారం సర్వే చేశారు. గ్రామ సచివాలయం వెంబడి మండల సర్వేయర్ మస్తాన్ తో పాటు సహాయక సర్వేయర్ల బృందం భూమి సర్వే చేసింది. స్థానిక శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాలతో మండల టిడిపి అధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్ సమక్షంలో అధికారులు సర్వే చేశారు. కళ్యాణ మండపం నిర్మాణానికి ఒక ఎకరా 10 సెంట్లు భూమి అవసరం అని రెవెన్యూ శాఖ అధికారులు చెప్పారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అదా నీ ఫౌండేషన్ ద్వారా రైతులను ఆదుకోండి

**ముత్తుకూరు, జనవరి 12 (ప్రజా జ్యోతి)**



వినతి పత్రాన్ని ఇచ్చిన రైతులు.

అదా నీ ఫౌండేషన్ ద్వారా కృష్ణపట్నం రైతాంగాన్ని ఆదుకోవాలని స్థానిక రైతులు ఫౌండేషన్ నిర్వాహకులను కోరారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో మండల తెలుగు యువత కమిటీ అధ్యక్షుడు రాగాల శివకృష్ణ కృష్ణపట్నం రైతులకు అండగా నిలిచి సమస్యను వినతిపత్రం రూపంలో సి ఎస్ ఆర్ హెడ్ రాజేష్ రంజన్ కు తెలియజేసినారు. కృష్ణపట్నం గ్రామానికి సమీపాన ఉన్న వరి పొలాల వద్ద రైతులు రోడ్డు వెంబడి రాళ్లు నాటుకొని ఉన్నారని వీటికి ఇనప కంచె ఏర్పాటు చేయాలని మండల తెలుగు యువత కమిటీ అధ్యక్షుడు సిఎస్ఆర్ హెడ్ ను కోరారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి సహకారంతో రైతులు వచ్చారని తెలియజేశారు. ఇనుప కంచెను ఏర్పాటు చేస్తే రైతుల పంట ను పశువులు మేయకుండా నివారించవచ్చు అన్నారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో 300 మీటర్ల వరకు కంచె ఏర్పాటు చేస్తామని ఫౌండేషన్ చెప్పింది. రైతులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.

# జీలుగుమిల్లి మండలంలో కోడిపందాల స్థావరాల ధ్వంసం

**- ఎస్ఐ క్రాంతి కుమార్**

**-కోడిపందాలు ఆడటం, నిర్వహించడం చట్టరీత్యా నేరం. నిబంధనలు అతిక్రమిస్తే కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తాం.**

**-పండుగను కుటుంబంతో ప్రశాంతంగా జరుపుకోవాలి తప్ప, గ్రామాల్లో అశాంతి కలిగించే చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు.**

**-అక్రమ జూదంపై సమాచారం ఇచ్చేవారి వివరాలు గోప్యంగా ఉంచుతాం. ప్రజలు పోలీసులకు సహకరించాలి.**

**జనవరి 12.. (ప్రజాజ్యోతి/ జీలుగుమిల్లి)**





సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జీలుగుమిల్లి మండల కేంద్ర పరిధిలో ఎటువంటి అక్రమ జూద కార్యకలాపాలు, కోడిపందాలు జరగకుండా జీలుగుమిల్లి పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో పోలీసులు మెరుపు దాడులు నిర్వహించి, పందాల కోసం సిద్ధం చేసిన స్థావరాలను ధ్వంసం చేశారు. మండలంలోని కామయ్యపాలెం, అంకంపాలెం, రాసన్నగూడెం, అంకన్నగూడెం మరియు ములగలంపల్లి గ్రామాల్లో కోడిపందాల నిర్వహణకు కొందరు సిద్ధమవుతున్నట్లు పోలీసులకు ముందస్తు సమాచారం అందింది. ఈ క్రమంలో జీలుగుమిల్లి ఎస్ఐ క్రాంతి కుమార్ తన సిబ్బందితో కలిసి ఆయా గ్రామాల్లో ప్రత్యేక దాడులు నిర్వహించారు. పందాల కోసం ఏర్పాటు చేసిన బిర్రులను (స్థావరాలను) గుర్తించి వాటిని పూర్తిగా తొలగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ క్రాంతి కుమార్ మాట్లాడుతూ.. "కోడిపందాలు నిర్వహించడం చట్టరీత్యా నేరం. సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతంగా జరుపుకోవాలి. ఎవరైనా నిబంధనలు అతిక్రమించి అక్రమ జూదానికి పాల్పడితే వారిపై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తాం. గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదు" అని స్పష్టం చేశారు. అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉన్న ప్రజలు వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన పేర్కొన్నారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది మరియు గ్రామ సహాయకులు పాల్గొన్నారు.

## హోసన్నా మందిరంలో కృతజ్ఞత సభ కార్యక్రమంలో కోట్ల సూర్య





**డోన్ ప్రజాజ్యోతి**


పట్టణం, గుత్తి రోడ్ సమీపంలోని త్రివర్ణ కాలనీలో ఉన్న హోసన్నా మందిరంలో నిర్వహించిన వార్షికోత్సవ కృతజ్ఞత సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవనీయులు డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సమాజంలో ఆధ్యాత్మిక విలువలు, సేవాభావం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఇటువంటి సభలు ప్రజల్లో ఐక్యతను, పరస్పర గౌరవాన్ని పెంపొందిస్తాయని అన్నారు. అలాగే ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, ఐక్యత, సద్భావనలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.ప్రజలు పరస్పరం ప్రేమాభిమానాలతో మెలగాలని, సేవా భావంతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతను గుర్తించి, సమాజ అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు.అలాగే డోన్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, విద్య, వైద్యం, మౌలిక వసతుల కల్పనలో గణనీయమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల సంక్షేమమే తన ప్రథమ లక్ష్యమని, ప్రతి వర్గానికి న్యాయం చేకూరేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే కోట్ల సూర్య స్పష్టం చేశారు.

# గాలిపటాల సరదా... ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు!

**-విద్యుత్ లైన్ల వద్ద అప్రమత్తంగా ఉండాలి విద్యుత్ శాఖ హెచ్చరిక**

**ఎటపాక,జనవరి 12,ప్రజాజ్యోతి:**

సంక్రాంతి పండుగ వేళ ఆకాశంలో రంగురంగుల గాలిపటాలు ఎగురవేయడం ఆనవాయితీ.అయితే,ఈ సరదా కాస్తా అజాగ్రత్తగా ఉంటే ప్రాణాంతకమయ్యే ప్రమాదం ఉందని ఎటపాక విద్యుత్ శాఖ అధికారులు హెచ్చరించారు. ముఖ్యంగా గాలిపటాలు ఎగురవేసే క్రమంలో పిల్లలు, యువత విద్యుత్ తీగల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యుత్ శాఖ జారీ చేసిన ముఖ్యమైన సూచనలు...సురక్షిత ప్రాంతాల్లోనే ఆటలు ,విద్యుత్ తీగలు, స్తంభాలు మరియు ట్రాన్స్‌ఫార్మర్లు లేని ఖాళీ మైదానాల్లో మాత్రమే గాలిపటాలు ఎగురవేయాలి.ఇళ్ల పైకప్పుల మీద ఎగురవేసేటప్పుడు పక్కనే ఉన్న కరెంట్ తీగలను



గమనించుకోవాలి.సాహసాలు చేయవద్దు,ఒకవేళ గాలిపటం విద్యుత్ తీగలకు చిక్కుకుంటే, దానిని తీయడానికి ఇనుప చువ్వలు,తడి కర్రలు లేదా ఇతర వస్తువులను వాడకూడదు. వాటిని తీయడానికి ప్రయత్నించడం వల్ల విద్యుత్ షాక్‌కు గురయ్యే ప్రమాదం ఉంది.గాలిపటాల కోసం మెటాలిక్ కోటింగ్ (లోహపు పూత) ఉన్న దారాలను వాడకూడదు.ఇవి విద్యుత్ వాహకాలుగా పనిచేసి ప్రాణాపాయం కలిగిస్తాయని తెలిపారు.అధికారులకు సమాచారం ఇవ్వండి...తీగలలో చిక్కుకున్న గాలిపటాల వల్ల షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉన్నందున, వెంటనే స్థానిక విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించాలని కోరారు.పెద్దల బాధ్యత... "పండుగ సంబరాలు విషాదాన్ని నింపకూడదు. పిల్లలు ఎక్కడ గాలిపటాలు ఎగురవేస్తున్నారో తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలి. సాహసాలకు పోకుండా వారిని నియంత్రించాలి" అని విద్యుత్ శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు.అందమైన పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని,విద్యుత్ నియమాలను పాటించి సురక్షితంగా ఉండాలని కోరుతూ విద్యుత్ శాఖ ఈ ప్రకటన విడుదల చేసింది.

# సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రొద్దుటూరు పోలీసుల సూచనలు

**జనవరి 12 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్**

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రజలు ఆనందోత్సాహాలతో, శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని ప్రొద్దుటూరు సబ్ డివిజనల్ పోలీసు అదికారి పి.భావన తెలియచేసారు.పండుగ సందర్భంగా శాంతి భద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ, నేర నివారణ చర్యలపై ప్రత్యేక దృష్టి సారించి తగిన ఏర్పాట్లు చేయడం జరిగింది. ప్రజలు గాలిపటాలు ఎగురవేసేటప్పుడు నైలాన్ లేదా చైనా మాంజా వంటి ప్రమాదకర దారాలను వినియోగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇంటి ముందు స్త్రీలు ముగ్గులు వేసే సమయం లో ద్విచక్ర వాహనదారులు సౌండ్ చేసుకుంటూ అసౌకర్యం కలిగించిన యెడల వారి పట్ల కఠిన చర్యలు తీసుకోబడునని, కోడిపందేలు, జూదము వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నామన్నారు. పండుగ కు ఊరు వెళ్ళే వారు జాగ్రత్త అని, సి సి కెమెరాలు తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలని, విలువైన వస్తువులను ఇంట్లో



పెట్టవద్దని, ప్రజలు ఏవైనా అత్యవసర పరిస్థితులు గమనించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా డయల్ 100 / 112 కు సమాచారం ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ప్రజల సహకారంతోనే పండుగను సురక్షితంగా, సంతోషంగా జరుపుకోవచ్చని పోలీస్ శాఖ విశ్వసిస్తోందని, ఈ సందర్భంగా పై నిభందనలు పాటించవసినదిగా విజ్ఞప్తి చేస్తూ పోలీసులకు ప్రజలు సహకరించాలని ప్రొద్దుటూరు డీఎస్పీ భావన కోరుతూ ప్రజలకు ముందస్తుగా ప్రొద్దుటూరు సబ్ డివిజన్ పోలీస్ శాఖ తరపున ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# పాఠశాలల్లోని సమస్యలను పరిష్కరించాలి

**బుట్టాయగూడెం జనవరి12(ప్రజాజ్యోతి):-**

ఐటిడిఎ పరిధిలోని పాఠశాలల్లో ఉన్న సమస్యలను, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి రెడ్డి దొర,రాష్ట్ర పూర్వ కార్యవర్గ సభ్యులు కె సతీష్ ప్రభుత్వాన్ని కోరారు.మండలంలోని కోటరామచంద్రాపురం వద్ద సోమవారం ఐటిడిఎ ఉపసంచాలకులు జగన్నాథ రావు ఎపిటిఫ్ నాయకులు కలిసి వివిధ సమస్యలపై వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా ఎపిటిఫ్ నాయకులు రెడ్డిదొర,సతీష్ మాట్లాడుతూ ఐటిడిఎ యాజమాన్యం పరిధిలోని పాఠశాలల్లో



ఖాళీగా ఉన్న ప్రధాన ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు.శివకాశీపురములోని బాలికల వసతిగృహము,మాధవరంలోని బాలుర వసతి గృహము చెందిన ప్రహరీలకు వెంటనే మరమ్మత్తులు చేయించాలని వారు కోరారు.వసతి గృహములకు నాణ్యమైన ఆహార పదార్థాలను సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతి వసతి గృహమునకు ఎఎన్ఎంను కేటాయించాలని వారు అన్నారు.అత్యవసర పరిస్థితులలో వినియోగించుకొనుటకు ప్రతి పాఠశాలకు కంటింజెంట్ నిధులను మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

# టిడిపి కార్యకర్తల సేవలు ప్రశంసనీయం పీతాని వెంకట్

**-కవిటం గ్రామం నుంచి మేడపాటి గంగాధర సుబ్రహ్మణ్యేశ్వర రెడ్డి, ఊడిగ శ్రీనివాస రావు**

**పోడూరు (ప్రజాజ్యోతి) జనవరి 12:**

టిడిపి కార్యకర్తల సేవలు ప్రశంసనీయమని, కార్యకర్తలు టిడిపికి బలమని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు పితాని వెంకట్ అన్నారు.ఆచంట నియోజకవర్గంలో ఉత్తమ కార్యకర్తలుగా 49 మందికి ప్రశంసా పత్రములు యువ నాయకులు పితాని వెంకట్ కొమ్ముచిక్కాల లోని పార్టీ కార్యాలయంలో సోమవారం అందజేశారు. కవిటం గ్రామం నుంచి మేడపాటి గంగాధర సుబ్రహ్మణ్యేశ్వర రెడ్డి (కవిటం బూత్ కన్వీనర్ల క్లస్టర్ ఇంచార్జ్),



కవిటం సొసైటీ అధ్యక్షుడు, ఆచంట ఏఎంసీ ఎక్స్ అఫీషియో మెంబర్ ఊడిగా శ్రీనివాసరావు (టిడిపి గ్రామ ప్రధాన కార్యదర్శి), కవిటం గ్రామ వార్డు సభ్యుడు బూరాబత్తుల దుర్గాప్రసాద్( బూత్ కన్వీనర్) ప్రశంస పాత్రలో అందుకున్నారు. ఈ సందర్భంగా మేడపాటి గంగాధర్ రెడ్డి, ఊడిగ శ్రీనివాసరావు, బూరాబత్తుల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తుంది అన్నారు. తమ సేవలను గుర్తించి ప్రశంసా పత్రాలు అందించడం శుభ పరిణామని, పార్టీ గుర్తింపు సంతోషాన్ని ఇచ్చింది అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు, మాజీ మంత్రి, టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు, ఏపీ శాసనసభ హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్ ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కేంద్రంలో తానా అంటే  రాష్ట్రంలో తందాన కొడుతున్నారు

**-జీపు జాతలో మాట్లాడుతున్న నంద్యాల జిల్లా సిపిఐ కార్యదర్శి ఎన్ రంగనాయుడు.**

**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 12**

నేడు దేశ పరిపాలనలో కేంద్ర ప్రభుత్వం తానా అంటే రాష్ట్ర ప్రభుత్వం తందాన కొడుతుందని ఇది నేడు మన దేశ ప్రజల దౌర్భాగ్యమని నంద్యాల జిల్లా సిపిఐ కార్యదర్శి రంగనాయుడు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శత వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా జీపు జాత నిర్వహించారు. ఈ సందర్భంగా మండల శాఖ కార్యదర్శి బాల నరసింహుడు అధ్యక్షతన మండల అమ్మవారి శాల నాలుగు రోడ్ల కూడలిలో కళా జాతర బృందంచే విప్లవ గీతాలను ఆలపించారు. అనంతరం పలువురు సిపిఐ నాయకులు మాట్లాడుతూ భానిస



ఉక్కు సంకెళ్ల మధ్య నలిగిపోతున్న భారతావనికి విముక్తి కల్పించి స్వేచ్ఛ స్వాతంత్రానికై పోరాటాలు చేసి సమాజానికి ఊపిరి పోసిన భారతీయ కమ్యూనిస్టు నేడు శత వసంతాలు పూర్తి చేసుకుని లక్షలాదిమంది ప్రజలతో నిర్వహించే భారీ బహిరంగ శత వసంతాల బహిరంగ సభను దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు. విద్యా, ఉద్యోగ ,ఉపాధి రంగాలను నీరుగారుస్తూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసే కుట్రలో భాగంగా పేరు మార్చారని అన్నారు. కష్టజీవులకు ఆహారాన్ని అందిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నీరు గారిస్తే మరో ఉద్యమ పోరాటం చూస్తారని ఈ సందర్భంగా హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, సిపిఐ తాలూకా కార్యదర్శి కొమ్ము భాస్కర్. జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ ,నాగరాముడు, భార్గవ్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు మురళీధర్, నాయకులు మధు పాములేటి పెద్దారెడ్డి మౌలాలి మరియు ప్రజా నాట్యమండలి కళాకారులు నాగరాజు వాసు విజయ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రబీ పంటలకు బీమా సౌకర్యం కల్పించాలి- రాష్ట్రమంతటా వెబ్సైట్ ప్రారంభించాలి

**- అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి**

**దువ్వూరు, జనవరి 12 ( ప్రజా జ్యోతి)**

రాష్ట్ర వ్యాప్తంగా రబీ సీజన్లో సాగు చేసిన పంటలకు బీమా సౌకర్యం కల్పించాలని అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి కోరారు.సోమవారం మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డికి వినతిపత్రం అందించారు. బీమా సౌకర్యం లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారి కష్టాలను, ఇబ్బందులను చూసి ,ఇన్సూరెన్స్ కట్టడానికి డిసెంబర్ 31 వ తారీకు ఆఖరి తారీకుతో బీమా చేసుకునే అవకాశం రబీలో సాగు చేసిన పంటలకు రైతులు కోల్పోతున్నారని కానీ ప్రభుత్వం ఇంతవరకు బీమా చేసుకునే జీవో విడుదల చేయలేదన్నారు .కావున ఒక 15 రోజులు అనగా జనవరి చివరి వరకు రైతులు రబీలో సాగు చేసిన పంటలకు బీమా చేసుకునే అవకాశం కల్పించాలని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో బీమా వెబ్సైట్ ను పునరుద్ధరించాలిఅని రాష్ట్ర రెడ్డి సంఘం



అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి రైతులతో కలిసి మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి కి వినితిపత్రం అందజేశారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద, మినుము, వేరుశనగ, సజ్జ, మొక్కజొన్న, నూవు, కొర్ర తదితర పంట బీమా కోసం దరఖాస్తు చేసుకోమని ప్రకటించినప్పటికీ ఇంతవరకు ఆ పోర్టల్ సంబంధించిన వెబ్సైట్ ధ్రువీకరించలేకపోవడం, ప్రభుత్వం ఇచ్చిన గడువు తీరిపోవడం రాష్ట్రమంతటా పలుచోట్ల ఫసల్ బీమా యోజన కింద ఇన్సూరెన్స్ కట్టలేకపోతున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉల్లి రైతులకు ఎకరాకు 20,000 నష్టపరిహారం ప్రకటించినప్పటికీ చాలామంది రైతులకి పడలేదని రైతులు పడుతున్న కష్టాలను, ఇబ్బందులను చూసి ,ఇన్సూరెన్స్ కట్టడానికి మరింత గడువు కావాలని మండల ఏవో అమర్నాథరెడ్డి కి వినితిపత్రం కోరారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర రైతు విభాగం ఉపాధ్యక్షులు మంచాల సుధాకర్ రెడ్డి,ఏబిఆర్ ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లదిమ్మ రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మంచాల రాజగోపాల్ రెడ్డి, తుమ్మల శివశంకర్ రెడ్డి , రైతు విభాగం నియోజకవర్గ అధ్యక్షులు మంచాల కొనిరెడ్డి, విశ్రాంత రెవెన్యూ ఇన్స్పెక్టర్ బొమ్మిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి,తదితరులు వినతిపత్రం అందించిన వారిలో ఉన్నారు.

## చిన్న కంబలూరు గ్రామంలో ఓపెన్ కబడ్డీ పోటీలు

**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 12**

రుద్రవరం మండలం చిన్నకంబలూరు గ్రామంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి రథోత్సవం మరియు సంక్రాంతి మహోత్సవం సందర్భంగా యూత్ హమాలీ బాయ్స్ ఆధ్వర్యంలో ఈ నెల 16, 17 తేదీల్లో ఉమ్మడి నంద్యాల మరియు కర్నూలు జిల్లాల స్థాయి ఓపెన్ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించనున్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా ₹20,000, ద్వితీయ బహుమతిగా ₹15,000, తృతీయ బహుమతిగా ₹10,000 మరియు నాల్గవ బహుమతిగా ₹5,000 నగదును వివిధ దాతల సహకారంతో అందజేయనున్నారు. ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే జట్లు ₹400 ప్రవేశ రుసుము చెల్లించాల్సి ఉంటుందని, క్రీడాకారులు నిర్ణీత సమయానికి 10 నిమిషాల ముందే మైదానంలో ఉండాలని నిర్వాహకులు సూచించారు. అంపైర్ల నిర్ణయమే తుది నిర్ణయమని, క్రమశిక్షణారాహిత్యానికి పాల్పడితే జట్లను తొలగిస్తామని స్పష్టం చేస్తూ, ఆసక్తి కలిగిన క్రీడాకారులు పవన్ కుమార్ సెల్ నెంబర్ 8341442301 లేదా ఇతర ఆర్గనైజర్లను సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని యూత్ హమాలీ బాయ్స్ సభ్యులు కోరారు.

## పాడి పరిశ్రమ అభివృద్ధికి పశు ఆరోగ్య శిబిరాలు

**ముత్తుకూరు, జనవరి 12 (ప్రజా జ్యోతి)**



డాక్టర్ పి నిర్మల, అసిస్టెంట్ డైరెక్టర్.

పాడి పరిశ్రమ అభివృద్ధి, పశువుల వచ్చే వ్యాధుల నివారణకు తగిన మందులు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం పశు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేస్తుందని మండల పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి నిర్మల అన్నారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. ఈనెల 19వ తేదీ నుంచి 31 వరకు 20 గ్రామ పంచాయతీల్లో ఈ శిబిరాలు నిర్వహణ ఉంటుందని ఆమె తెలిపారు. పాడి పరిశ్రమ రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ డైరెక్టర్ పేర్కొన్నారు. పశు వైద్య శాఖ వైద్యులు బృందాలుగా నియామకం చేసుకొని వైద్యం అందిస్తారని తెలిపారు.

## కోడిపందాల కేసుల్లో నిందితులైన 14 మందిపై పోలీసుల బైండోవర్



**ప్రజాజ్యోతి కూనవరం జనవరి 12:**

కూనవరం మండలంలో కోడిపందాలు, జూదం వంటి అక్రమ కార్యకలాపాలపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో గతంలో కోడిపందాల కేసుల్లో నిందితులుగా ఉన్న 14 మంది జూదగాళ్లను గుర్తించిన పోలీసులు, వారి నుంచి బైండోవర్ పత్రాలను తీసుకున్నట్లు కూనవరం ఎస్సై బి. రామకృష్ణ తెలిపారు.భవిష్యత్తులో చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొనకుండా ఉండేందుకు ముందస్తు చర్యలుగా ఈ బైండోవర్ చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. కోడిపందాలు, జూదం వంటి అక్రమ కార్యకలాపాలు నిర్వహిస్తే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని, ఎవరైనా అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కూనవరం ఎస్సై బి. రామకృష్ణ విజ్ఞప్తి చేశారు.

## సీకేదిన్నె మండలంలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం

**-సీఐ బాల మధిలేటి ఎస్ఐ శ్రీవాసులు**



**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి జనవరి 12**

సీకేదిన్నె మండలంలో రోడ్డు ప్రమాదాలను నివారించాలనే లక్ష్యంతో సీకేదిన్నె సీఐ, ఎస్ఐ ఆర్టీవో కార్యాలయం ఎదుట వాహనదారులకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపే వారు సీట్ బెల్ట్ కట్టుకోవాలని సూచించారు. వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించడం అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపకూడదని స్పష్టంగా తెలిపారు. వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన అన్ని చెల్లుబాటు అయ్యే డాక్యుమెంట్లు తప్పనిసరిగా కలిగి ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల ఒక కుటుంబం తీవ్రమైన ఆర్థిక నష్టాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని, కుటుంబ పెద్దకు గాయమైతే కుటుంబ సభ్యులు మానసిక వేదనకు గురవుతారని తెలిపారు. ఇలాంటి దుస్థితి ఎవరికీ రాకుండా ఉండేందుకు ప్రజలందరూ తమ వంతు బాధ్యతగా రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## వైభవంగా శ్రీ ఆది అల్లూరి ఎరుకలస్వామి ఆరాధన మహోత్సవాలు

**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 12**

ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని దొర్నిపాడులో వెలసిన శ్రీ ఆది అల్లూరి ఎరుకల స్వామి ఆరాధన మహోత్సవాలు సోమవారం కన్నుల పండుగగా జరిగాయి. స్థానిక శ్రీ భవాని సమేత సిద్ధేశ్వర స్వామి ఆలయ సమీపంలోనీ ఎరుకల స్వామిని దర్శించుకునేందుకు భక్తులు



అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారి ఆరాధన ఉత్సవాలలో భాగంగా భక్తి పాటలు, జానపద గీతాలు, భజన, కోలాటం కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఎరుకలస్వామిని భక్తితో సేవిస్తే గ్రహ పీడలు, అనారోగ్య సమస్యలు తొలగిపోతాయని, సంతాన భాగ్యం కలుగుతుందని ఇక్కడి భక్తుల ప్రగాఢ విశ్వాసం. అనంతరం చేరివచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఆలయ కమిటీ నిర్వాహకులు నిర్వహించారు. ఈ ఆరాధన మహోత్సవం కుల, మతాలకు అతీతంగా ప్రజలందరి సహకారంతో ఇంత ఘనంగా నిర్వహించామని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

## హెల్మెట్ రక్షణ కవచం,ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి విలువైన ప్రాణాలను కాపాడుకోవాలి

**– దువ్వూరు ఎస్ఐ ధనుంజయుడు**



**దువ్వూరు, జనవరి 12 ( ప్రజా జ్యోతి )**

జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు హెల్మెట్ ప్రాముఖ్యతను తెలియచేస్తూ సోమవారం దువ్వూరు లో బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ స్థానిక పోలీస్ స్టేషన్ నుండి మూడు రోడ్ల కూడలి వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ధనుంజయుడు మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతూ ఎక్కువ మంది తలకు గాయం కావడం వల్లే చనిపోతున్నారని, వాటి వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, హెల్మెట్ ధారణతో ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చున్నారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నుండి తమను తాము కాపాడుకోవాలని సూచించారు. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపరాదని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్,సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని హెచ్చరించారు. హెల్మెట్ ధరించని వారిపై కఠినంగా వీఎాష్ ప్రకారం జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని, హెల్మెట్ ధరించటం ద్వారా మీ భద్రత మరియు మీ కుటుంబం యొక్క సంతోషం గురించి ఆలోచించాలని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నాగభూషణం మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## యువత క్రీడారంగంలో ముందంజలో ఉండాలి

**– క్రీడలతో మానసిక ఉల్లాసం**

**– క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు**



**రణస్థలం ,ప్రజా జ్యోతి న్యూస్ :**

యువత క్రీడా రంగంలో ముందంజలో ఉండాలని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు ,రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు అన్నారు. మండలం రణస్థలం పంచాయతీలో గత ఆరు సంవత్సరాల నుండి యువతరం ప్రోత్సాహం కలిగించే విధంగా నిర్వహిస్తున్న రణస్థలం క్రికెట్ టోర్నమెంట్ ను ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం ,శారీరక దృఢత్వం లభిస్తుందన్నారు. యువకులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని పేర్కొన్నారు. క్రీడా స్ఫూర్తితో రాణిస్తూ క్రీడా రంగంలో.ఉన్నత స్థాయికి చేరుకోవాలని ,క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందని తెలిపారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు ,ప్రతిభావంతులైన క్రీడాకారులను తయారు చేయడానికి ఇటువంటి పోటీలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. ప్రతీ ఒక్కరూ క్రీడా స్ఫూర్తి ని కలిగి ఉండాలని తెలిపారు. యువకులు జాతీయ, అంతర్జాతీయ వేదికలపై పోటీపడేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి వెంకటరమణ , జనసేన సువ్వాడ రామారావు , వాల్ రమణ ,అప్పలనాయుడు , శ్రీను ,గుడిపాటి, ప్రదీప్ , యూట్యూబ్ మహంతి రమణ , వార్డ్ నెంబర్ పెద్ది చిన్నారావు , అప్పారావు, సీతారాం ,మాదాసు శ్రీను , కోచ్ వాసు , కరిమజ్జి కేసు, పిన్నింటి సత్యారావు, ప్రకాష్, పిన్నింటి రమణ, నాగేష్ ,గొర్లె హరి వెంకట్రావు , రమణ, పంచాయతీ యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హెల్మెట్ రక్షణ కవచం.. హెల్మెట్ ధారణ ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ బైక్ ర్యాలీ నిర్వహించిన

**–పోరుమామిళ్ల ఎస్.ఐ ఆర్.వి కొండారెడ్డి,సిబ్బంది**



**పోరుమామిళ్ల జనవరి12 (ప్రజా జ్యోతి)**

ఎస్.పి శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ గారి ఆదేశాల మేరకు రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా సోమవారం పోరుమామిళ్ల పట్టణంలో హెల్మెట్ ప్రాముఖ్యత వివరిస్తూ పోరుమామిళ్ల ఎస్.ఐ ఆర్.వి కొండారెడ్డి, సిబ్బంది హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోరుమామిళ్ల ఎస్.ఐ కొండారెడ్డి మాట్లాడుతూ ప్రాణాలు కాపాడే రక్షణ కవచం హెల్మెట్ అని, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వినియోగించి ప్రాణాలు రక్షించుకోవాలని సూచించారు. జాతీయ, రాష్ట్ర రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం ద్విచక్ర వాహనదారులే మరణిస్తున్నారని, హెల్మెట్ లేకపోవడం వల్లే మరణాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపటంతో రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. యువత అత్యుత్సాహంతో అతి వేగంగా వాహనాలను డ్రైవింగ్ చేసి రోడ్డు ప్రమాదాల బారిన పడకూడదన్నారు. మద్యం సేవించి, సెల్ ఫోన్లో మాట్లాడుతూ వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని పో

## కష్టపడి పని చేసే కార్యకర్తకు తగిన గుర్తింపు : పితాని వెంకట్

**–కవిటం గ్రామం నుంచి బండి సత్యనారాయణ**

**పోడూరు ( ప్రజా జ్యోతి) జనవరి 12:**

పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తను తెలుగుదేశం పార్టీ గుర్తింపునిస్తుందని, టిడిపి కార్యకర్తల సేవలు ప్రశంసనీయమని, కార్యకర్తలు టిడిపికి బలమని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు పితాని వెంకట్ అన్నారు.ఆచంట నియోజకవర్గంలో ఉత్తమ కార్యకర్తలుగా 49 మందికి ప్రశంసా పత్రములు యువ నాయకులు పితాని వెంకట్ కొమ్ముచిక్కాల లోని పార్టీ కార్యాలయంలో సోమవారం అందజేశారు. పోడూరు గ్రామం నుంచి గౌడ శెట్టిబలిజ గ్రామ అధ్యక్షులు, ఆచంట ఏఎంసి డైరెక్టర్ బండి సత్యనారాయణ( బూత్ కన్వీనర్ ) ఆచంట ఎమ్మెల్యే పితాని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు పితాని



వెంకట్ చేతుల మీదగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా బండి సత్యనారాయణ మాట్లాడుతూ ఉత్తమ కార్యకర్తగా రెండవ పర్యాయం ప్రశంసా పత్రం అందజేయడం, తమ సేవలను గుర్తించిన పార్టీకి రుణపడి ఉంటాను అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తుంది అన్నారు. తమ సేవలను గుర్తించి ప్రశంసా పత్రాలు అందించడం శుభ పరిణామని, పార్టీ గుర్తింపు సంతోషాన్ని ఇచ్చింది అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు, మాజీ మంత్రి, టిడిపి రాష్ట్ర పోలీట్ బ్యూరో సభ్యుడు, ఏపీ శాసనసభ హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్ ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణకు, పోడూరు మండల టిడిపి అధ్యక్షుడు రుద్రరాజు రమేష్ రాజు గ్రామ టిడిపి అధ్యక్షుడు బొంతు కాశీ విశ్వనాథ్, గ్రామ కమిటీ తోటి నాయకులకు కార్యకర్తలకు పేరుపేరు చొప్పున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ గణపతినీడి రాంబాబు, టిడిపి మండల ఉపాధ్యక్షుడు శీలం శ్రీనివాసరావు, టిడిపి గ్రామ ప్రధాన కార్యదర్శి కుసుమే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై బాపట్ల జిల్లాలో కఠిన చర్యలు

**–రేపల్లె ఆర్టీసీ డిపోలో డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన**

**బాపట్ల జనవరి 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

బాపట్ల జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ రోడ్ రవాణా సంస్థ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో చర్యలు కొనసాగుతున్నాయి. రోడ్డు భద్రత మాసోత్సవం (జనవరి 1 నుంచి 31 వరకు)లో భాగంగా సోమవారం రేపల్లె ఆర్టీసీ డిపోలో డ్రైవర్లు, సిబ్బందికి ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారి పి. పరంధామయ్య ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా బాపట్ల జిల్లా మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ప్రసన్న కుమారి మాట్లాడుతూ, రోడ్డు నిబంధనల ఉల్లంఘన వల్ల జరిగే ప్రమాదాలపై తీవ్రంగా హెచ్చరించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం, విశ్రాంతి లేకుండా డ్రైవింగ్ చేయడం ప్రాణాలకు ముప్పుగా మారుతుందని స్పష్టం చేశారు. చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి దారితీస్తుందని, డ్రైవర్లు పూర్తి



అప్రమత్తతతో వాహనాలు నడపాలని ఆదేశించారు.ప్రమాదం జరిగిన సమయంలో గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలిస్తే ప్రభుత్వ పరంగా ప్రోత్సాహకాలు అందిస్తారని ఆమె గుర్తు చేశారు. హెవీ వాహనాల డ్రైవింగ్‌లో మరింత బాధ్యత అవసరమని, వేగ నియంత్రణ, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం తప్పనిసరి అని పేర్కొన్నారు. ప్రమాదాలు జరగకుండా రక్షణాత్మక డ్రైవింగ్ విధానం అనుసరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరేంద్ర కుమార్, రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రాణాలను కాపాడే సీపీఆర్ (సి పి ఆర్) విధానం, ఫస్ట్ ఎయిడ్ పద్ధతులను ప్రాయోగికంగా వివరించారు. తొలి నిమిషాలు అత్యంత కీలకమని, సకాలంలో ప్రథమ చికిత్స అందిస్తే ప్రాణనష్టం తగ్గించవచ్చని తెలిపారు. డిపో మేనేజర్ ఎం.వి. రమణ మాట్లాడుతూ, 2025 నుంచి ఇప్పటివరకు రేపల్లె డిపో పరిధిలో ఒక్క ప్రమాదం కూడా జరగకుండా డ్రైవర్లు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారని వెల్లడించారు. ఇదే క్రమశిక్షణను కొనసాగించాలని డ్రైవర్లను కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌చార్జ్ నందీశ్వరరావు, గ్యారేజ్ ఇన్‌చార్జ్ కొల్లూరు శీను, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది సహా సుమారు 60 మంది డ్రైవర్లు పాల్గొన్నారు. బాపట్ల జిల్లాలో రోడ్డు భద్రతకు ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యం ఇస్తోందని, నిబంధనల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని అధికారులు స్పష్టం చేశారు.

## శ్రీ శ్రీశ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో కుడారే పూజ

**గుంతకల్లు జనవరి 12 (ప్రజా జ్యోతి):**

మండలంలోని కసాపురం గ్రామంలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానంలో సోమవారం ధనుర్మాసం సందర్భంగా గోదాదేవి అమ్మవారి పూజ కార్యక్రమంలో కుడారే చాలామంది భక్తులు పూజలో పాల్గొనడం జరిగింది.ఈ పూజ కార్యక్రమంలో అక్షయపాత్రల లో పాయసాన్ని వేసి పూజ చేయడం జరిగింది.వాటితో పాటు భక్తాదులకు పాయసం తో పాటు అక్షయపాత్రలు ఆలయ వ్యవస్థాపకులు తలారి శకుంతలమ్మ, బాలయ్య ధర్మకర్త తలారి రామ్ చరణ్ తేజ భక్తులకు అందించారు. అర్చకులు కేశవస్వామి, రాకేష్ స్వామి వారు అనంతరం ఆలయ అర్చకులు కేశవ స్వామి



మాట్లాడుతూ ధనుర్మాసంలో 30 రోజుల్లో జరిగే గోదాదేవి అమ్మవారి పూజా కార్యక్రమం లో చాలా విశేషంగా జరిగింది. ఈ పూజా కార్యక్రమం ప్రతిరో జు ఉభయ దారులు పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ పూజ కార్యక్ర మంలో పాల్గొనడం వలన అక్షయం (నాశనం కానటువం టిది) ధన ధాన్యాలు, సుఖ సంతోషాలు చేకూరుతాయని తెలిపారు.భక్తాదులు ఈ పూజ కార్యక్రమంలో పాల్గొనడం వల్ల గోదాదేవి రంగనాయకుల స్వామి అనుగ్రహం మరియు శ్రీ లక్ష్మీనారాయణ స్వామి అనుగ్రహం తప్పకుండా ఉం టుందని తెలిపారు.ఈ పూజా కార్యక్రమంలో చాలామంది భక్తాలు పాల్గొని తీర్థ ప్రసాదా లు స్వీకరించారు.అనంతరం నిత్య అన్నదాన ఆశ్రమంలో వెళ్లి అన్న ప్రసాదాన్ని స్వీకరిం చారు. ఈ కార్యక్రమంలో కిరణ్మయి,రవిశంకర్,పద్మశ్రీ శ్రీనివాస చక్రవర్తి, కమల తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు

**–పోడూరు మండల రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో**

**–మహిళలతో ముగ్గుల పోటీలు**

**–అబ్బురపరిచే బసవన్న నృత్యాలు**

**పోడూరు ప్రజా జ్యోతి జనవరి 12:**

ముందస్తు సంక్రాంతి సంబరాలను పోడూరు మండలం తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. పోడూరు మండల రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సంబరాల్లో ముఖ్యఅతిథిగా పోడూరు తహసిల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ పాల్గొన్నారు.



రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు, డీలర్లు, సిబ్బంది కుటుంబ సభ్యులతో హాజరు కావడం విశేషం. మహిళలు వేసిన రంగవల్లులు ఆకర్షణీయంగా నిలిచాయి. బసవన్న ఆటపాటలు నృత్యాలు అందర్నీ అబ్రిపరిచాయి.కార్యక్రమంలో డీటీలు



కేవీపీ సత్యనారాయణ కె.నాగదేవి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కందుల రాంబాబు, వీఆర్వోలు, సర్వేయర్లు, డీలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## వికలాంగుల కార్యాలయంలో ఘనంగా స్వామివివేకానంద జయంత్యోత్సవశీ

**–జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా**

**దివ్యాంగులకు డిఎస్పి గృహోపకరణాల చేయూత**

**–వివేకానందుని స్ఫూర్తి – నవభారతావనికి కీర్తి**

**– రూరల్ సీఐ ఎన్వీ. రమణ**

**జనవరి 12 దాక్టర్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్**

భారతీయ సంస్కృతి సంప్రదాయాలను, ఆధ్యాత్మిక హైందవ ధర్మాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు విశ్వగురువు, యుగపురుషుడు స్వామి వివేకానందుడు, హైందవ జాతి ప్రాశస్త్యాన్ని, వేద వేదాంగాల పవిత్రతను 1893లో అమెరికాలోని చికాగోలో జరిగిన సర్వమత సమ్మేళనంలో నొక్కివక్కాణించి, భారతీయుల కీర్తి ప్రతిష్టలను, విలువలను ప్రపంచానికి చాటిచెప్పిన భరతమాత ముద్దుబిడ్డ స్వామి వివేకానంద చిరస్మరణీయుడని



పులివెందుల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్వీ రమణ పేర్కొన్నారు. స్వామివివేకానంద 163వ జయంత్యోత్సవాన్ని పురస్కరించుకుని, స్థానిక ముద్దనూరురోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో పులివెందుల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిఐ, స్వామి వివేకనంద చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. అనంతరశీ పులివెందుల సబ్ డివిజన్ డిఎస్పి మురళి నాయక్ ఆర్థిక సహకారంతో 20 మంది దివ్యాంగులకు గృహపకరణాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా డిఎస్పి మురళి నాయక్ సేవాస్ఫూర్తిని దివ్యాంగులు ప్రశంసించారు. తదనంతరం జై భారత్ సేవా సమితి అధ్యక్షులు ఓబులేసు ఆధ్వర్యంలో సర్వమత సమానత్వం, దేశఐక్యత, అఖండత, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వ భావనలు అందరిలో పెంపొందాలని దివ్యాంగులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథ రెడ్డి, జై భారత్ సేవాసంస్థ అధ్యక్షులు బ్రాహ్మణపల్లి ఓబులేసు, దివ్యాంగుల లీగల్ సెల్ కన్వీనర్ అడ్వకేట్ తాడిపత్రి రమణ, చాగలేటి భాస్కర్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బిరుసు ప్రతాప్, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రిపోర్టర్ రాంబాబు భౌతికాయానికి శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి నివాళి...

**జనవరి 12..( ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి)**

పోలవరం మండలం కమ్మరగూడెం గ్రామానికి చెందిన 'స్వదేశీ రాయబారి' పత్రికా ప్రతినిధి కుంజం రాంబాబు మృతి పట్ల ఏపీ స్పోర్ట్స్ అథారిటీ (సాప్) డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు విజయ్ నాయక్ దంపతులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రాంబాబు, రాజమండ్రి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తుదిశ్వాస విడిచారు. సోమవారం కమ్మరిగూడెంలోని ఆయన నివాసానికి చేరుకున్న జగదీశ్వరి, విజయ్ నాయక్ దంపతులు రాంబాబు భౌతికాయానికి



పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబానికి అండగా.. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం 5,000/- రూ తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాంబాబు మృతి పత్రికా రంగానికి, ముఖ్యంగా స్థానిక ప్రాంతానికి తీరని లోటని పేర్కొన్నారు. భవిష్యత్తులో జరగబోయే కార్యక్రమాలకు కూడా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని, బాధిత కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. రాంబాబు మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# యువత సామర్థ్యాన్ని ప్రభుత్వాలు వినియోగించుకోవాలి

**జనవరి 12 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్**

ప్రొద్దుటూరు హోమస్ పేటలోని రాష్ట్ర ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఈరోజు ఉదయం స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామి చిత్రపటానికి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇంజా సోమశేఖర రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానంద స్వామి ఇనుప కండరాలు ఉక్కు నరాలు వజ్ర సంకల్పం కలిగిన యువతే ఈ దేశానికి అవసరం. అలాంటి వందమంది చాలు ప్రపంచ భవిష్యత్తునే మార్చేయవచ్చు అనే మాటలను



స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు యువతకు దృఢ సంకల్పం,నైపుణ్యాన్ని కలుగజేసి వారికి ఉద్యోగాలు కల్పించి దేశాభివృద్ధికి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సాయికుమార్, కోశాధికారి పుల్లారెడ్డి, ఉపాధ్యక్షుడు గరుడాచలం, కార్యదర్శి టి.కిరణ్ వి.ఆర్.ఎ సంఘం రాష్ట్ర కార్యదర్శి గురుమోహన్ సి.పి.యస్ అదనపు కార్యదర్శి జనార్దన్ రెడ్డి, నేతాజీ సోషియల్ క్లబ్ జిల్లా కన్వీనర్ ధర్మకార్ భాస్కర్ రావు, గ్రామసచివాలయ ఉద్యోగుల సంఘం బాధ్యులు తిప్పయ్య, నాగార్జున, జమ్మలమడుగు విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ అభ్యుదయ సంఘం అధ్యక్షుడు వీరబ్రహ్మేంద్ర ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా ముగిసిన ఎస్ వి కె పి కళాశాల స్వర్ణోత్సవ వేడుకలు



ఎస్ వి కె పి కళాశాల స్వర్ణోత్సవ వేడుకల్లో మాట్లాడుతున్న శాసనమండలి చైర్మన్ మోషేనురాజు



స్వర్ణోత్సవ వేడుకలకు రూ 29,28,896 లు చెక్కు అందిస్తున్న పూర్వ విద్యార్థులు



స్వర్ణోత్సవ వేడుకలలో సినీ నటి శ్రావ్య మానస కూచిపూడి నృత్య ప్రదర్శన

**వాసవి పెనుగొండ, ( ప్రజాజ్యోతి ) జనవరి 12 :**

పెనుగొండ ఎస్.వి.కె.పి స్వర్ణోత్సవాల వేడుకలలో భాగంగా మూడవరోజు సోమవారం ముగింపు సమావేశానికి సుమారు 6000 మందికి పైగా హాజరు కాగా, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.వి అప్పారావు అధ్యక్షత వహించి, అధ్యక్షుని తొలిపలుకులుగా కళాశాల స్థాపించినది మొదలుకొని ఈ 50 సంవత్సరాల లోనూ కళాశాల సాధించిన ప్రగతిని సవివరంగా తెలుపుతూ 2017 వ సంవత్సరంలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ వారిచే నాక్ ఏ గ్రేడ్ గుర్తింపు లభించినదని 2018 వ సంవత్సరంలో కేంద్ర మానవ వనరుల అభివృద్ధి వారిచే సి.పి.ఇ హోదా తో పాటు రూసా నిధులు రెండు కోట్ల రూపాయలు మంజూరి కావటం 2019 సంవత్సరంలో కాలేజీకి అటానమ హోదరావటం లాంటివి వివరిస్తూ అత్యాధునిక సాంకేతిక కోర్సులు అయినటువంటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు క్వాంటం టెక్నాలజీ వంటి నూతన కోర్సులు కూడా ప్రభుత్వంచే మంజూరు కావటం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇవ్వటం జరిగిందని దీనికి అంతటికి కారణం పాలకవర్గ పూర్తి సహకారం, అనుభవం కలిగిన అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది వల్ల సాధ్యమైందని తెలిపారు. మూడు రోజులు పాటు సాగిన కళాశాల స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడానికి సహకరించిన యాజమాన్యం, అధ్యాపక అధ్యాపకతర సిబ్బంది, పూర్వపు మరియు ప్రస్తుత విద్యార్థులకు, అతిథులకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ముఖ్య అతిథి శాసనమండలి అధ్యక్షులు కొయ్యే మోషన్ రాజు మాట్లాడుతూ 1982 సంవత్సరంలో కె.జి.ఆర్.ఎల్. లో విద్యార్థి సంఘ ఉపాధ్యక్షులుగా పనిచేస్తున్నది మొదలు నేటి వరకు సమాజసేవ ఉద్దేశంతో ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతూ ఈనాటికీ శాసనమండలి సభాపతిగా నియమితులయ్యానని, ఈ గ్రామీణ ప్రాంతంలో వంకా సత్యనారాయణ మరియు ఇతర పెద్దలు కలిసి ఈ కళాశాలను 1974లో ఏర్పాటు చేసి, పోటీ ప్రపంచాన్ని తట్టుకుంటూ జిల్లాలోని పేరెన్నికగన్న కళాశాలగా నిలిచిందని చెప్పారు. ప్రస్తుతం ఎయిడెడ్ కాలేజీలు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం బాధ్యత తీసుకోవలసి ఉందని అభిప్రాయపడ్డారు. అనంతరం కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కలిదిండి రామచంద్రరాజు మాట్లాడుతూ కళాశాల స్థాపించిన మొదటి రోజు నుండి నేటి వరకు కళాశాల అభివృద్ధికై పాటుపడిన పాలకవర్గమండలిని అందులోని సభ్యులను పేరుపేరునా గుర్తు చేసుకుంటూ కళాశాల ఈ స్థాయికి రావడానికి కృషిచేసిన గత ప్రిన్సిపాల్స్ అందరిని కూడా గుర్తుపెట్టుకుని సమావేశంలో వారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ ఈ మూడు రోజులపాటు సాగిన స్వర్ణోత్సవ వేడుకలకు విచ్చేసిన పూర్వ విద్యార్థులకు వారు అందించిన సహకారానికి చేసిన ఆర్థిక సహాయానికి ధన్యవాదాలు తెలిపారు. పూర్వ విద్యార్థులందరూ ఈ కళాశాల అభివృద్ధిలో భాగం కావాలని కోరారు. తర్వాత మరొక అతిథి రాజ్యసభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ విద్యనందించే మహోన్నత లక్ష్యంతో ఈ కళాశాల గ్రామీణ ప్రాంతంలో స్థాపించబడి విద్యా బోధనలో అగ్రగామి సంస్థగా నిలిచిందని, కాలానుగుణంగా కోర్సులను మార్చుకుంటూ అధ్యాపకులను ఏర్పాటు చేసుకున్నట్లయితే విద్యా సంస్థలు నిలబడతాయని లేనియెడల ఇబ్బందులకు గురి అవుతాయని ప్రస్తుతం ఎయిడెడ్ విద్యాసంస్థలన్నీ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ శాసనమండలి సభ్యులు బొర్రా గోపి మూర్తి గారు మాట్లాడుతూ ఎయిడెడ్ విద్యాసంస్థ లు ఆర్థికంగా బలోపేతం కావటానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి రాబట్ట గలిగినన్ని నిధులు విద్యాసంస్థలకు రాబట్టడానికై కృషి చేస్తానని ఆ విధంగా శాసనమండలలో తన గళం వినిపిస్తానని సభకు తెలిపారు. మరొక అతిథి శాసనమండలి సభ్యులు వంకా రవీంద్రనాథ్ మాట్లాడుతూ వారి తండ్రిగారైన వంకా సత్యనారాయణ (మాజీ శాసన సభ్యులు) గారి ఆధ్వర్యంలో ఈ కళాశాల స్థాపించబడినదని స్థాపనకు 14 ఏళ్ల ప్రాయంలో నేను కూడా హాజరయ్యానని గుర్తు చేసుకుంటూ కళాశాల స్థాపించినది మొదలు నేటి వరకు దినదిన ప్రవర్ధమానం చెందుతూ జిల్లాలోనే అగ్రిగామి కళాశాలగా నిలిచిందని వివరించారు. అంతేకాక ప్రస్తుతమున్న అతికొద్దీ ఎయిడెడ్ కళాశాలలు కూడా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నందున ప్రభుత్వానికి ఎయిడెడ్ విద్యాసంస్థల తరఫున శాసనమండలిలో తన గళం విప్పి ప్రభుత్వం నుండి తగినంత ఆర్థిక సహాయం అందేటట్లుగా ప్రయత్నిస్తానని తెలిపారు. అనంతరం కళాశాల పాలకవర్గ సభ్యులు కోట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రూరల్ ఏరియాలో కళాశాల పెట్టడం వలన ఇక్కడ విద్యార్థినీ విద్యార్థులకు క్వాలిటీ విద్యను అందించగలుగుతామని, ఆఉద్దేశంతో ఆనాడు 9 మంది కమిటీ మెంబర్స్ తో స్థానిక శాసనసభ్యులు వంకా సత్యనారాయణకు విన్నవించగా 1974లో తాత్కాలికంగా శ్రీ పార్థసారథి రైస్ అండ్ ఆయిల్ మిల్లులో కాలేజీ ప్రారంభమైనదని, ఆ నాటి కార్యక్రమానికి విచ్చేసిన రాజా సాగి సూర్యనారాయణ రాజు చేతుల మీదుగా జూనియర్ కాలేజీ గానే కాక డిగ్రీ కాలేజీకి కూడా పర్మిషన్ ఇచ్చిన సంగతి గుర్తు చేశారు. కళాశాల నిధులు సమకూర్చుటకై ఆనాటి సినీ తార మంజు భార్గవి డాన్స్ ప్రోగ్రాం కూడా పెట్టి తద్వారా కాలేజీ నిర్వహణకు నిధులు సమకూర్చినట్టు 1981–82 లో గ్రాంట్ ఇన్ అయిడ్ వచ్చిందని ఆనాటి నుండి డిగ్రీ కాలేజీలో అన్ని సైన్స్ గ్రూపులు, 1984లో బీఎస్సీ ఎలక్ట్రానిక్స్ గ్రూపు, 1987లో బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ గ్రూపు ప్రవేశపెట్టారని వివరిస్తూ కళాశాల పాలకవర్గంలో తాను అన్ని పదవులు అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించాలని గుర్తుచేసుకున్నారు. ఈ ముగింపు సమావేశంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.వి.ఆర్ సూర్యనారాయణ, డిగ్రీ కళాశాల విశ్రాంతి ప్రిన్సిపాల్ డాక్టర్ గుబ్బల తమ్మయ్య, రిటైర్డ్ తెలుగు విభాగాధిపతి డాక్టర్ రంకిరెడ్డి రామ్మోహనరావు, పాలకవర్గ అధ్యక్షులు తాడి నాగిరెడ్డి, కళాశాల పూర్వ విద్యార్థి తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ ఇండిగపల్లి రామానుజం, పాలకవర్గ సభ్యులు ప్రముఖ న్యాయవాది పిల్లి సత్తిరాజు, డాక్టర్ కె అన్నపూర్ణ మొదలైన వారు పాల్గొన్నారు అనంతరం పూర్వ విద్యార్థులు ఉభయ కళాశాలల ప్రిన్సిఫాల్స్ అతిథులను, పాలకవర్గ సభ్యులను, డాక్టర్ కె. రామచంద్రరాజు గారి దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం సంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కళాశాల పూర్వవిద్యార్థి. ప్రముఖ సినీ ఆర్టిస్ట్ భోగిరెడ్డి శ్రీనివాస్ కుమార్తె శ్రవ్య మానస కూచిపూడి నృత్యంతో ఆహూతలను అలరించిది. అనంతర ఋషి ఆర్కెస్ట్రా సంగీత విభావరి స్వర్ణోత్సవ ముగింపు వేడుకకు విచ్చేసిన వారీనందరిని ఉర్రూతలూగించింది.

# కలెక్టరేట్‌లో సంక్రాంతి సంబరాలు హాజరైన కలెక్టర్

**– ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేసిన జిల్లా కలెక్టర్ డా.వినోద్ కుమార్**

**బాపట్ల జనవరి 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

జిల్లా యంత్రాంగం అంతా ఒక పెద్ద కుటుంబం లాంటిదని, అధికారులూసిబ్బందీ కలిసికట్టుగా పండుగలను జరుపు కోవడం ద్వారా ఐక్యత, సమన్వయం మరింత బలోపేతం అవుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ (ఐఏఎస్) అన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా సోమవారం బాపట్ల జిల్లా కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలైన మహిళలకు బహుమతులు అందజేసే కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ భావన, జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎక్కడ ఉన్నా మన సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల ప్రాముఖ్యతను మరచిపోకుండా రాబోయే తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఈసారి అన్ని శాఖల మహిళా ఉద్యోగులతో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇకపై ప్రతి సంవత్సరం ముందస్తుగా,





పని దినాల్లోనే, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది భాగస్వామ్యంతో ఈ పోటీలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు. శాఖల మధ్య ముగ్గుల పోటీలు నిర్వహించడం వల్ల పరస్పర సమన్వయం మరింత మెరుగ వుతుందని, మహిళలతో పాటు పురుష ఉద్యోగులు కూడా ఈ పోటీల్లో పాల్గొనాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ముగ్గుల పోటీల నిర్వహణకు జిల్లా జాయింట్ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారని వెల్లడించారు. జాయింట్ కలెక్టర్ భావన మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టరేట్ ఆవరణను పల్లె వాతావరణం తో అలంకరించి ముగ్గుల పోటీలు నిర్వహించామని తెలిపారు. వివిధ శాఖల మహిళా ఉద్యోగులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని సంక్రాంతి సంప్రదాయానికి ప్రతీకగా అందమైన ముగ్గులు వేశారని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ కార్యాలయాల్లోనూ పండుగ సంస్కృతి, ఆనందం, ఐక్యతను పెంపొందించే సందేశం ప్రజలకు చేరిందన్నారు.జిల్లా క్రీడల అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు, ముగ్గుల పోటీలు వైభవంగా నిర్వహించారు.

విజేతల వివరాలు

ప్రథమ బహుమతి : రెవెన్యూ శాఖ జిల్లా కలెక్టరేట్‌కు చెందిన జానకి (వీఆర్ఓ), ద్వితీయ బహుమతి : వైద్య ఆరోగ్య శాఖ ఎన్.కృష్ణదేవి, ఏ.ఇంద్రిరాదేవి (ఆశ వర్కర్లు), తృతీయ బహుమతి : జిల్లా పౌర సరఫరాల శాఖ నాగవల్లి, వి.లక్ష్మి, 4వ బహుమతి : జిల్లా పంచాయతీ శాఖ ఏ.మంగా దేవి, ఏ.రేణుక, 5వ బహుమతి : జిల్లా ల్యాండ్ & సర్వే శాఖ కె.భరణి ప్రభ, 6వ బహుమతి : మెప్మా (ఎస్‌హెచ్‌జీ మహిళ) శ్రీలక్ష్మి, ఈ కార్యక్రమంలో డీఎం హెచ్‌వో డాక్టర్ విజయమ్మ, ఏవో మల్లిఖార్జున రావు, సివిల్ సప్లైస్ డీఎం శ్రీలక్ష్మి, జిల్లా కలెక్టరేట్ సిబ్బంది, వివిధ శాఖల మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలను తగిన గుర్తింపు టిడిపినే : పితాని వెంకట్

**– ఉత్తమకార్యకర్తలకు ప్రశంసాపత్రలు వెంకట్ అందచేత**

**– ఆచంట నియోజకవర్గ వ్యాప్తంగా 49 మందికి ప్రశంసా పత్రాలు**

**పోడూరు ( ప్రజాజ్యోతి ) జనవరి 12:**

కార్యకర్తలను తగిన గుర్తించే ఏకైక పార్టీ తెలుగుదేశంపార్టీ అని మాజీమంత్రి, టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు, ఏపీ శాసనసభ హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు పితాని వెంకట్ అన్నారు. పోడూరు మండలం కొమ్ముచిక్కాల పార్టీ కార్యాలయంలో ఆచంట నియోజకవర్గం పరిధిలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించిన 49 మందిని ఉత్తమ కార్యకర్తలను అభినందిస్తూ



ప్రశంసాపత్రాలు పంపించిన విద్యాశాఖా మాత్యులు నారా లోకేష్ గారిని ఈ సందర్భంగా అభినందించారు. కార్యకర్తలను గుర్తించడంలో తెలుగుదేశంపార్టీ గురి తప్పదని వివరిస్తూ ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసాపత్రాలు అందించి ఇదే స్ఫూర్తి



తో ప్రజాసేవలో ముందుకుసాగాలని పిలుపునిచ్చారు. కార్య క్రమంలో మండల పార్టీల అధ్యక్షులు ,కార్యదర్శులు, క్లస్టర్ ఇంచార్జిలు ,గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగను ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా జరుపుకోవాలి

**– పేదలకు వస్త్రాల పంపిణీ చేయడం అభినందించదగ్గ విషయం**

**– రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ ,ఎమ్మెల్యే కూన రవికుమార్**

**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్:**



తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతిని సంతోషంగా జరుపుకునేందుకు గ్రామంలో అవకాశం ఉన్నవారు పేదలకు అండగా ఉండాలని రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ , ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. మండలం కింతలి గ్రామంలో విశ్రాంత డిగ్రీ కళాశాల రీడర్ దుంపల సన్యాసిరావు సోమవారం నిర్వహించిన పేదలకు నూతన వస్త్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతీ ఏడాది సన్యాసిరావు పేదలకు నూతన వస్త్రాల పంపిణీ చేయడంపై అభినందించారు. పండుగ వేళ పేదల ముఖాల్లో చిరునవ్వు తెచ్చే ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పైడి రామ్ ప్రసాద్ ,మాజీ సర్పంచ్ గణపతి ,ఎంపీటీసీ కె హనుమంతు రావు , పైడి అరుణ ,టి. ఎన్.టి.యు.సి జిల్లా అధ్యక్షులు గాడు నారాయణ రావు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పై అభిమానంతో టీ షర్టుల పై, ఏ, సురేంద్రబాబు. చిత్ర పటాన్ని వేయించిన టోర్నీ

**– కళ్యాణ దుర్గం నియోజకవర్గం కుందుర్పి మండలం బస్సాపురం గ్రామం నందు ప్రీమియర్ లీగ్ నిర్వహించడం జరిగింది**



**కుందుర్పి రిపోర్టర్ జనవరి 12 (ప్రజా జ్యోతి)**

కళ్యాణదుర్గం నియోజకవర్గం లో అమీలినేని సురేంద్రబాబు చేస్తున్న అభివృద్ధి ప్రజల సమస్యలపై పనితీరు ప్రతి ఒక్కరు సమస్యలు అడిగి మరి తెలుసుకొని సమస్యల పరిష్కరిస్తూ ప్రజాదారణ పొందుతూ ఎన్నో పనులు అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఎమ్మెల్యే గారి మీద అభిమానంతో టీషర్ట్ ల పై ఆయన చిత్రపటాన్ని వేయించి టోర్నీ నిర్వహించడం జరిగింది.

## కక్షలు మానండి – ఆత్మీయంగా జీవిద్దాం!

**– మన బిడ్డల బంగారు భవితకు బాటలు వేద్దాం! – ఖాజీపేట సి.ఐ వంశీధర్**

**జనవరి 12 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్**







వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు సోమవారం రాత్రి ఖాజీపేట పరిధిలోని దుంపలగట్టు గ్రామంలో వర్గకక్షలు మరియు సైబర్ నేరాలవల్ల కలిగే అనర్థాల ను వివరిస్తూ పోలీస్ కళా–జాగృతి బృందం ఇన్‌ఛార్జ్ జి.నరసరామ్ బృందం ఆధ్వర్యం లో "మేలుకొలుపు"నాటక, పాటల ప్రదర్శన ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఖాజీపేట సి.ఐ వంశీధర్ మాట్లాడుతూ ఆత్మీయంగా జీవిద్దాం. మన బిడ్డల బంగారు భవితకు బాటలువేద్దామని గ్రామస్తుల నుద్దేశించి పేర్కొన్నారు. కక్షలకు దూరంగా ఉంటూ పిల్లలకు మంచి విద్య అందించాలని, వ్యవసాయరంగంలో మేలైన సేద్య విధానాల ద్వారా మంచి దిగుబడులు సాధించాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్గకక్షలతో ఉన్నవారి జీవితాల్లో మార్పు కోసం నాటిక ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నా మన్నారు. పోక్సో యాక్టు, పిల్లల భద్రత, బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, డయల్ – 112, రహదారి భద్రత, సోషల్ మీడియా& సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఖాజీపేట సి.ఐ వంశీధర్ తెలియజేశారు.కళా–జాగృతి బృందం ప్రదర్శించిన నాటకం గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకుంది. పెద్దఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

## విష ద్రావణంసేవించి 18 మేకలు మృతి.



**కంబదూరు జనవరి:12(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,**

కంబదూరు మండలంలోని గూళ్యం గ్రామానికి చెందిన కురుబ కిష్టప్ప, అనే కాపరికి సంభందించిన 18 మేకలు విషపు ద్రావణం సేవించి మృతి చెందిన ఘటన సోమవారం చోటు చేసుకుంది.దీంతో సుమారుగా 2 లక్షల రూపాయల దాకా నష్టం వాటిల్లింది దని తెలిపారు.సంబంధిత అధికారులు స్పందించి , నష్టపోయిన కాపరికి ప్రభుత్వం నుండి సాయం అందుటకు తగు చర్యలు తీసుకుని ,ఆదుకోవాలని ఆ గ్రామస్తులు కోరుతున్నారు

## చిన్నపిల్లలతో హరిదాసు వేషాధారణ లో అంగన్వాడి సంక్రాంతి సంబరాలు

**కుందుర్పి రిపోర్టర్ హేమంత్ జనవరి 12 ( ప్రజా జ్యోతి)**



కుందుర్పి మండలం ఆపిలేపల్లి గ్రామంలో ఒకటవ అంగన్వాడి కేంద్రంలో చిన్నపిల్లలు హరిదాసు వేషధారణ గోమాత గంగిరెద్దు చెరుకు గడలు పాలు పొంగించడం ముగ్గులు వేయించడం చూడడానికి చూడ ముచ్చటగా అనిపించాయి. అంగన్వాడీ టీచర్ జ్యోతి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు జరగడంతో అక్కడి ప్రజలకు ఆనందాన్ని కలిగించాయి.

## ఫిర్యాదు దారులకు చట్టపరిధిలో న్యాయం చేయండి.

- అదనపు ఎస్.పి(అడ్మిన్) కె.ప్రకాష్ బాబు.
- జిల్లా పోలీసు కార్యాలయం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 74 పిటీషన్లు!

**జనవరి 12 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్**




ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు వచ్చిన ఫిర్యాదు దారులకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని అదనపు ఎస్.పి(అడ్మిన్) కె.ప్రకాష్‌బాబు పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు అదనపు ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ప్రజలతో అదనపు ఎస్పీ మాట్లాడి వారి ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా సంబంధిత పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులకు పోలీసు సిబ్బంది ప్రశాంతంగా తమ సమస్యను వివరించడానికి సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా పి.ఎస్ డి.ఎస్పీ బాలస్వామి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కడప జిల్లా అధికారులతో ముఖ్యమంత్రి ముఖాముఖి

**జనవరి 12 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్**




రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సోమవారం రాష్ట్ర మంత్రి మండలి సభ్యులు, కార్యదర్శులు, సీనియర్ ఐఏఎస్ అధికారులు శాఖాధిపతులతో సమా వేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి వైఎస్ఆర్ కడప జిల్లా సచివాలయం లోని బోర్డు రూమ్ నుండి వర్చువల్ విధానంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఇంచార్జి జాయింట్ కలెక్టర్ మరియు డీఆర్వో విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజా సేవల మెరుగుదలకు సంబంధించిన ముఖ్య అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించడం ఈ సమావేశం యొక్క ప్రధాన ఉద్దేశంగా పేర్కొన్నారు. ఈ సమావేశానికి ముందుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ స్వాగతం పలికారు.

## మన గ్రోమోర్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీల్లో అంకెం ఇందిరా ప్రియదర్శిని







**జి.కొండూరు:(జనవరి 12,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు):**

ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి. కొండూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మైలవరం నియోజకవర్గ రైతు ప్రధాన కార్యదర్శి అంకేం సురేష్, సతీమణి రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకేం ఇందిరా ప్రియదర్శిని జి.కొండూరు మండల పరిధిలోని వెల్లటూరు గ్రామం నందు మన గ్రోమోర్ సెంటర్, మైలవరం వారి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ పురస్కారించుకుని మహిళలకు ముగ్గుల పోటీలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నే ఆమె ముగ్గులను తిలకించి, బహుమతులను అందజేశారు. అలాగే ఆమె స్వయంగా రంగవల్లులు తీర్చిదిద్దారు. అనంతరం నిర్వాహకులు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పగడాల రామ కృష్ణ, గ్రోమోర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి హయాంలో ఎత్తిపోతలో దొంగలు పడ్డారు!

- సాగు,తాగునీరు అందించిన ఘనత కూటమిదే
- గడ్డం నారాయణరెడ్డి విమర్శలు హాస్యస్పదం
- టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మాధవరావు దేశాయ్

**ఎమ్మిగనూర్ జనవరి 12(ప్రజా జ్యోతి):**



వైసీపీ ప్రభుత్వం హాయంలో ఎత్తిపోతలలో దొంగలు పడ్డారని నందవరం మండలం టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మాధవరావుదేశాయ్ తెలిపారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం పై వైసీపీ నాయకులు గడ్డం నారాయణరెడ్డి అవగాహన లేకుండా మాట్లాడడం పద్ధతి కాదన్నారు. గ్రామాలకు న్యాయం చేయలేని నాయకులు కూడా రాష్ట్ర ముఖ్యమంత్రిని నిందిస్తూ మాట్లాడడం సరికాదన్నారు. సాగు, త్రాగునీరు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని వారు కొనియాడారు.కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు.రైతులకు నమ్మకద్రోహి చంద్రబాబు కాదు,జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు.ఆర్డీఎస్ నిర్మాణానికి 2017 సంవత్సరంలో ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరరెడ్డి 2వేల కోట్ల రూపాయలను అనుమతి తీసు కువస్తే, వైసీపీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆ నిధులు రాకుండా అడ్డుకొని రాయలసీమకు ద్రోహం చేశారన్నారు. మాజీ మంత్రి బివి మోహన్ రెడ్డి మంత్రాలయం నుండి కర్నూలుకు రైల్వే లైను నిర్మాణాలు చేపడితే వైసీపీ ప్రభుత్వం దాని నాశనం చేసిందన్నారు. రాష్ట్రానికి, నియోజకవర్గానికి నిజమైన ద్రోహి జగన్ అని తెలిపారు. వారి హయాంలో పత్తి పంటకు గిట్టుబాటుకు ధర రాక రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు.7వేల రూపాయల ధర తగ్గకుండా పత్తి కూటమి ప్రభుత్వం కొందన్నారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో మండలంలో ఎత్తిపోతల పథకం నిర్వీర్యమైందన్నారు.ఎత్తు పోతల పథకాల దగ్గర మోటర్లు,వైర్లను దొంగలు విచ్చలవిడిగా ఎత్తికెళ్ళి రైతులకు నీరు అందించడంలో విఫలమయ్యారని గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వాటి మరమ్మతలను చేపట్టి రైతులకు నీరు అందించిన సంగతి గడ్డం నారాయణరెడ్డికి కనిపించదని విమర్శించారు. గ్రామాల లో త్రాగునీరు లేక ప్రజలు అవస్థలు పడ్డారు,చాలా గ్రామాల లో పైప్లైన్ నిర్మించి త్రాగునీరు అందించామని తెలిపారు. మండలం, నియోజకవర్గ అభివృద్ధి ఆయనకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కేసులకు భయపడి రేవంత్ రెడ్డికి చంద్రబాబు నాయుడు మద్దతుగా ఉన్నారని నారాయణరెడ్డి అనడం విడ్డూరంగా ఉందన్నారు.అక్రమ సంపాదన కేసులో జైలు జీవితాన్ని గడిపి ఆ కేసుల నుండి బయట పడాలని మీ నాయకుడు రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేసారని గుర్తు చేశారు.వైసీపీ బూటకపు మాటలను నమ్మే స్థితిలో ప్రజలు లేరని ఆయన తెలిపారు.

# పోలీసుల వేషంలో బంగారం మోసం: 7 మంది అరెస్ట్

- రూ.6.50 లక్షల దోపిడీ కేసు ఛేదించిన వెదుళ్ళపల్లి పోలీసులు

**బాపట్ల జనవరి 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**




తక్కువ ధరకు బంగారం అమ్ముతామని నమ్మించి పోలీసుల వేషధారణలో మహిళను బెదిరించి రూ.6.50 లక్షలు దోచుకున్న అంతర్రాష్ట్ర ముఠాను వెదుళ్ళపల్లి పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ కేసులో 7మంది నిందితుల ను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.4 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు బాపట్ల డీఎస్పీ జి.రామాంజనేయులు వెల్లడించారు.వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన సి ఆర్ .చీశ్:02/2026 కేసుకు సంబంధించి సోమవారం పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ కేసు వివరాలను తెలిపారు. జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ కేసును ఛేదించినట్లు పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లా సామర్లకోట మండలం పందూరు గ్రామానికి చెందిన మోగిలిశెట్టి శ్రీదేవి ఏ దేవి అనే మహిళను, స్టువర్టుపురం రెండో గ్యాంగ్‌కు చెందిన లక్ష్మి ఏ పీరిగ కళ్యాణి సహా ఆమె అనుచరులు తాకట్టు బంగారం పేరుతో మూడు నెలలుగా మాయమాటలతో నమ్మించారు. ఈ క్రమంలో జనవరి 6న స్టువర్టుపురం వచ్చిన బాధితురాలిని, ముందుగా పథకం ప్రకారం పోలీసుల వేషంలో బెదిరించి రూ.6.50 లక్షల నగదును దోచుకుని పరారయ్యారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, సాంకేతిక పరిజ్ఞానంతో దర్యాప్తు చేపట్టి, జనవరి 11న సాయంత్రం చీరాల మండలం తోటవారి పాలెం పోలేరమ్మ గుడి రోడ్డులో నిందితులను పట్టుకున్నారు. అరెస్టైన వారిలో ముగ్గురు మహిళలు, నలుగురు పురుషులు ఉన్నారు. వారి వద్ద నుంచి రూ.4 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితులను గౌరవ ఏజేసీజే కోర్టులో హాజరుపరచనున్నారు. పరారీలో ఉన్న మిగిలిన నిందితుల కోసం గాలింపు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. ఈ కేసును ఛేదించిన వెదుళ్ళపల్లి ఎస్ఐ పి.భాగ్యరాజ్‌తో పాటు పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. పోలీసుల హెచ్చరిక. తక్కువ ధరకు బంగారం, బ్యాంక్ ఆభరణాలు విడిపించు కోలేకపోతు న్నాం వంటి మాయమాటలను ప్రజలు నమ్మవద్దని, అను మానాస్పద సమాచారాన్ని వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని పోలీసులు సూచించారు

# మైదుకూరు పోలీసుల డ్రోన్ కెమెరాల నిఘా

- మైదుకూరు మండలం పట్టణ శివార్లలో సంక్రాంతి సందర్భంగా పేకాట, కోడిపందాలు తదితర అసాంఘిక కార్యకలాపాలపై అనుమానిత ప్రాంతాలపై పోలీసులతో కొనసాగుతున్న దాడుల స్పెషల్ డ్రైవ్, అత్యాధునిక డ్రోన్ కెమెరాల నిఘా.
- మైదుకూరు పోలీసుల ఆధ్వర్యంలో జల్లెడ పడుతున్న పోలీసులు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక!

**జనవరి 12 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్**





సంక్రాంతి పండుగ సందర్భంగా పేకాట, కోడిపందాలు తదితర అసాంఘిక కార్యకలాపాలు, నిర్వహించే, పాల్గొనే వారిపై పోలీస్ అధికారులు సిబ్బంది ద్వారా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ మరియు డ్రోన్ కెమెరాల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నారు. జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు మైదుకూరు డి.ఎస్.పి జి.రాజేంద్ర ప్రసాద్ పర్యవేక్షణలో మైదుకూరు అర్బన్ సి.ఐ కె .రమణా రెడ్డి ఆధ్వర్యంలో మైదుకూరు అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట, కోడిపందాలు అసాంఘిక కార్యకలాపాలు జరిగే అనుమానిత ప్రాంతాల్లో పోలీస్ అధికారులు, సిబ్బంది దాడులు నిర్వహిస్తున్నారు. అత్యాధునిక డ్రోన్ కెమెరాల తో పాటు పోలీస్ సిబ్బంది రంగంలోకి దిగి జల్లెడ పడుతూ దాడులు చేయిస్తూ నిందితులను గుర్తించే కార్యక్రమం చేపట్టారు. అనుమానిత ప్రాంతాల నుండి పారిపోయిన నిందితులను డ్రోన్ కెమెరాల ద్వారా గుర్తించి వారిని పట్టుకుని కౌన్సిలింగ్ మరియు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. సోమవారం జీవి సత్రం, పెద్దసెట్టిపల్లి, ప్రొద్దుటూరు రోడ్డు, జగనన్న కాలనీ, కొత్త బైపాస్, తదితర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచడం ద్వారా అనుమానితులను గుర్తించే చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాలతో పట్టణంలో మరియు గ్రామాలలో అనుమానిత ప్రాంతాలను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జల్లెడ పట్టడం జరుగుతుందని మైదుకూరు డీఎస్పీ జి. రాజేంద్ర ప్రసాద్ తెలిపారు.

# నియోజకవర్గ ప్రజలందరూ సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవాలి

- ఆత్మకూరు జనసేన పార్టీ నేత చదలవాడ హరీష్ కుమార్, మృదుల దంపతులు

**ఆత్మకూరు జనవరి 12,ప్రజా జ్యోతి:**






నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గం జనసేన పార్టీ నేత చదలవాడ హరీష్ కుమార్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రంలోని టిట్కో గృహాల వద్ద ఈరోజు ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. చదలవాడ హరీష్ కుమార్ మరియు వారి సతీమణి మృదుల దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి వేడుకలలో కాలనీలోని మహిళలు యువకులు అందరూ ఎంతో సంతోషంగా పాల్గొన్నారు. మొదట ఈ ప్రాంతంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందించారు. అనంతరం హరిదాసు వేషధారణలతో స్థానిక మహిళలతో కలిసి కోలాటం ఆడుతూ సంబరాల నిర్వహించారు. అక్కడే భోగి మంటలు వేసి వాటి చుట్టూ తిరుగుతూ అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జనసేన నేత చదలవాడ హరీష్ కుమార్, వీర మహిళ మృదుల తో పాటు నియోజకవర్గంలోని జనసేన నాయకులు గడ్డం.వంశీ కృష, దాడి భాను కిరణ్, సయ్యద్ అక్బర్ భాష, పత్తిపాటి.ప్రవీణ్, వనం.పవన్ కుమార్, పసుపులేటి. శ్రీరామ్, ముత్యాల. కోటయ్య, యు.శ్రీనివాసులు, పునువర్తి. మణి జనసేన జిల్లా నాయకులు మరియు స్థానిక నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా హరీష్ కుమార్, మృదుల మాట్లాడుతూ సంక్రాంతి పండుగను ముందస్తుగా నియోజకవర్గం లోని ప్రజలతో జరుపుకోవడం తనకు ఎంతో సంతోషంగా ఉందని ప్రధాన పండుగ అయిన సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరూ ఎంతో ఆనందంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా తమ అధినేత పవన్ కళ్యాణ్ గారికి నియోజక వర్గంలోని జనసేన పార్టీ నేతలు ,ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతున్నామని అన్నారు..

# బహుమతి ప్రధానం చేస్తున్న ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి

**డోన్ ప్రజాజ్యోతి**



పట్టణం నందు ఎమ్ ఎస్ ఆర్ కార్యాలయం వద్ద మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలను ధర్మారం సుబ్బారెడ్డి యువసేన ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పోటీల్లో విజేతగా నిలిచిన మహిళలకు టిడిపి పట్టణ మాజీ అధ్యక్షులు శ్రీనివాసులు 185 లీటర్ల ఫ్రిడ్జ్ ను మొదటి బహుమతి కింద సీసం గుంతల రమణమ్మ, శ్రీలక్ష్మి కైవసం చేసుకున్నారు. జెకె టైర్స్ అధినేత వై హనుమంత రెడ్డి చేతుల మీదుగా వాషింగ్ మిషన్ ను రెండవ బహుమతి కింద టి రామేశ్వరమ్మ కైవసం చేసుకున్నారు.ప్రజావేద్యశాల మల్లికార్జున స్మార్ట్ కలర్ టీవీ మూడవ బహుమతి కింద అర్చన న కు సిటీ కేబుల్ కిరణ్ మిక్సీ గ్రైండర్ నాలుగో బహుమతి డి పావని యాపదిన్నె సర్పంచ్ రామ రెడ్డి గ్యాస్ స్టవ్ ఐదవ బహుమతి ఇద్దరుకు ప్రధానం చేశారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న 257 మంది మహిళలకు బహుమతిని ప్రధానం చేశారు. ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ముగ్గుల పోటీలు ఈసారితో మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్నాయి.ప్రతి ఒక్కరూ విజేతలే అందరూ బాగా ముగ్గుల వేశారని అభినందించారు. ముగ్గుల పోటీల సందర్భంగా పట్టణమంతా పండగ వాతావరణం నెల కొంది. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలు మన్నె మల్లీశ్వరమ్మ, చాటకొండ సునిత, మన్నె భారతి, తనుజా, శాలిని ప్రకాష్, మన్నె సాత్వీక, మన్నె కావ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు చాటకొండ శ్రీనివాసులు, అడ్వకేట్ ఆలా మల్లిఖార్జున రెడ్డి,తెలుగుదేశం యువ నాయకులు ధర్మవరం మన్నె గౌతమ్ కుమార్ రెడ్డి, యువ నాయకులు ధర్మవరం మన్నె భరత్ కుమార్ రెడ్డి, సిటి కేబుల్ కిరణ్,హనుమంత రెడ్డి, చనుగొండ్ల కాశీ విశ్వనాథ్ మరియు ధర్మవరం సుబ్బారెడ్డి యువసేన పాల్గొన్నారు.

# అనకాపల్లి జిల్లా రైతు నాయకుడు అప్పలరాజు పై అక్రమంగా పెట్టిన పిడి చట్టాన్ని ఎత్తివేయాలి : సీఐటీయూ

డోన్ ప్రజాజ్యోతి

అనకాపల్లి జిల్లా రైతు సంఘం నాయకులు ఎం.అప్పలరాజు పై అక్రమంగా పెట్టిన పి.డి చట్టాన్ని ఎత్తివేయాలని అప్పల రాజును వెంటనే జైలు నుండి విడుదల చేయాలని ఏలూరు జిల్లా బుట్టయిగూడెం గిరిజన రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని,ప్రజా ఉద్యమాలపై ప్రభుత్వ నిర్బంధం అపాలని సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బి.మాణిక్యం శెట్టి, టి.శివరాం,మండల కన్వీనర్ ఎ.వి.భాస్కర్ రెడ్డి,సీనియర్ నాయకులు పి.రామాంజనేయులు, జి. కొండయ్య, రైతు సంఘం నాయకుడు బి.నాగమద్దయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం స్థానిక కొండపేట లోని బేతంచెర్ల సర్కిల్ రోడ్డులో అప్పలరాజు అక్రమ నిర్బంధా నికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు నాయకుడు ఎం.అప్పల రాజుపై రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా పి.డి.చట్టం పెట్టి 2025 డిసెంబర్ 24 నుండి విశాఖ సెంట్రల్ జైలులో నిర్బంధిం చిందని గంజాయి వ్యాపారులు, మానవ అక్రమ రవాణా చేసే వ్యక్తులు, భూ కబ్జాదారులు, గూండాలు, రౌడీల పై పెట్టాల్సిన పీ.డీ.చట్టాన్ని రైతు నాయకుడు అప్పల రాజు పై ప్రయోగించి జైల్లో నిర్బంధించటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. రాజయ్యపేట ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న బల్క్ డ్రగ్ వల్ల సముద్ర తీర ప్రాంతం కాలుష్య కారకంగా మారుతుందని మత్స్య సంపద దెబ్బతింటుందని మత్స్యకారులు ఉపాధి




కోల్పోతారని ప్రజలు, రైతుల ఆమోదం లేకుండా వ్యవసాయ భూములను పరిశ్రమల నిర్మాణానికి తీసు కోకూడదని 2013 భూసేకరణ చట్టం స్పష్టంగా చెపుతున్నదని దానికి విరుద్ధంగా మిట్టల్ స్టీల్ పరిశ్రమ కొరకు, నిస్సాన్ స్టీల్ కొరకు వ్యవసాయ యోగ్యమైన రైతుల భూములను బలవంతంగా లాక్కోవడాన్ని రైతులు, కౌలు రైతులు,వ్యవసాయ కార్మికులు వ్యతిరేకిస్తు న్నారని వారికి అండగా ఉన్నాడన్న కక్షతో రైతు నాయకుడు అప్పలరాజు పై ప్రభుత్వం పి.డి.చట్టాన్ని ప్రయోగించడం అత్యంత దుర్మార్గం అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల అభ్యంతరాలను స్వీకరించి పరిష్కరించే దిశగా కాకుండా నిరంకుశంగా నిర్బందాన్ని ప్రయోగించి ప్రజా ఉద్యమాలను అణిచివేయాలని ప్రయత్నం చేస్తున్నదని ఇది ఏ మాత్రం సరైనది కాదని అప్పలరాజు విషయంలో రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కును,చట్టం పరిధిలో శాంతియుతంగా నిరసన తెలియజేసే హక్కును రాష్ట్ర ప్రభుత్వం పీడి చట్టం ప్రయోగించడం ద్వారా కాల రాస్తున్నదని ఈ రకమైన నిరంకుశ వైఖరిని మాను కోవాలని తక్షణమే అప్పలరాజు పై పెట్టిన పీ.డీ.చట్టాన్ని రద్దు చేయాలని, జైలు నుండి వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.గిరిజన రైతుల సాగులో ఉన్న భూములలో వేసిన మొక్కజొన్న ఇతర పంటలను బుట్టాయిగూడెం తాసిల్దార్,ఎస్సై పోలీసులు కలిసి ట్రాక్టర్ తో ధ్వంసం చేశారని ఈ సందర్భంగా ఎస్సైని ప్రశ్నించిన గిరిజనుల పైన ఎస్సై బౌతికంగా దాడి చేశాడని మహిళలు అని కూడా చూడకుండా మగ పోలీసులే మహిళలను జాకెట్లు చింపి చేయి పట్టుకుని పక్కకు లాగివేయడం హేయమైన చర్య అని అడ్డువచ్చిన గిరిజన రైతును లాఠీలతో కొడితే తల పగిలి రక్తగాయమైందని ఈ ఘటనలో దౌర్జన్యం చేసిన పోలీసుల మీద,రెవెన్యూ అధికారుల మీద ఎలాంటి చర్యలు తీసుకోకపోగా గిరిజనులపైనే తప్పుడు కేసులు బనాయించడం నిరంకుశ విధానాలకు నిదర్శనం అన్నారు.ఏది ఏమైనా అప్పలరాజు పై అక్రమంగా బనాయించిన పిడి చట్టాన్ని రద్దు చేయాలని జైలు నుండి వెంటనే విడుదల చేయాలని లేనియెడల ఉద్యమాలను ఉధృతం చేస్తామని గత నియంత పాలకులకు పట్టిన గతే నేటి పాలకులకు పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జబ్బార్ వెంకటేశ్వర్లు వెంకారెడ్డి బసవరాజు తిమ్మయ్య మద్దయ్య బాలు మహేష్ వలి శ్రీను తదితరులు పాల్గొన్నారు.


# మడకశిరలో మాల మహానాడు దారి తప్పిందా?

- మాల మహానాడు మౌనమే ఎందుకు?
- స్వార్థానికి వేదిక మడకశిరలో మాల మహానాడు?
- నాయకత్వం లేని సంఘం ప్రయాణం!

మడకశిర, జనవరి 12 (ప్రజా జ్యోతి)

మడకశిర నియోజకవర్గంలో మాల మహానాడు సంఘం తన అసలైన లక్ష్యాలను మరచిపోయిందని, కొంతమంది వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఈ సంఘాన్ని వాడుకుంటు న్నారని స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ అధ్యక్షుడు లేకుండానే కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు. "మా సమస్యలపై స్పందించని సంఘం ఎందుకు?" అనే ప్రశ్న స్థానిక మాన కులస్తుల నోట నిత్యం వినిపిస్తోంది. ఇతర దళిత సంఘాలు నిరసనలు, ధర్నాలు చేస్తుంటే, మడకశిర మాల మహానాడు మాత్రం మౌనంగా ఉండటం బాధాకరమని వారు అభిప్రాయపడుతున్నారు. "స్వార్థ ప్రయోజనాల కోసం సంఘాన్ని వాడుకుంటున్నారు" సంఘం నాయకత్వం స్థానిక సమస్యలపై పోరాటం చేయకుండా, వ్యక్తిగత ప్రయోజనాల కోసం మాత్రమే పనిచేస్తోందని విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. ఉద్యమాల్లో మాన కులస్తుల గళం వినిపించకపోవడం ఆవేదన కలిగిస్తోంది. ఉరుముల కళాకారుల పట్ల నిర్లక్ష్యం నియోజకవర్గంలో ఉన్న అనేకమంది ఉరుముల కళాకారులకు పెన్షన్ వంటి ప్రాథమిక హక్కులు లభించకపోవడం, వారి తరపున మాట్లాడే నాయకుల లేకపోవడం మరో ప్రధాన సమస్యగా నిలిచింది. "సంఘం మన కోసం కాదు, కొందరి కోసం మాత్రమే పనిచేస్తోంది" అనే భావన బలపడుతోంది.

# వరంగల్ జిల్లాలకు మహర్దశ



**వరంగల్ :** ఓరుగల్లు అభివృద్ధిలో మామునూర్ ఎయిర్‌పోర్ట్ పునరుద్ధరణ కీలక మైలురాయిగా మారనుంది. వరంగల్ వాసుల దశాబ్దాల కల నెరవేరుస్తూ.. విమానాశ్రయ విస్తరణ కు అవసరమైన 253 ఎకరాల భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 295 కోట్లు విడుదల చేసింది. ఇది అందుబా టులోకి వస్తే ఉత్తర తెలంగాణ రవాణా , పారిశ్రామిక రంగాలు వేగంగా వృద్ధి చెందుతాయి. దీనితో పాటు కాజీపేట రైల్వే తయారీ కేంద్రం, మెగా టెక్స్‌టైల్ పార్క్ , 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఓఆర్ఆర్ వంటి భారీ ప్రాజెక్టులకు కూడా ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఫిబ్రవరి లేదా మార్చిలో ప్రధాని, ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇవి ప్రారంభం కానున్నాయి.తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం ఓరుగల్లు. ముఖ్యంగా వరంగల్ వాసుల దశాబ్దాల కల అయిన మామునూర్ ఎయిర్‌పోర్ట్ పునరుద్ధరణ పనులు ఈ ఏడాది పట్టాలెక్కబోతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఈ విమానాశ్రయ నిర్మాణాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. విమానాశ్రయ విస్తరణకు అవసరమైన భూసేకరణ కోసం ఇప్పటికే నిధులను కేటాయించడమే కాకుండా.. పాత నిబంధనలను సడలించి పనులు మొదలుపెట్టేందుకు సిద్ధమైంది. ఈ ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ జిల్లాల ముఖచిత్రం పూర్తిగా మారిపోనుంది. మామునూర్ విమానాశ్రయం కోసం దాదాపు 253 ఎకరాల భూమిని సేకరించేందుకు ప్రభుత్వం రూ. 295 కోట్లను విడుదల చేసింది. గతంలో హైదరాబాద్ విమానాశ్రయ ఒప్పందం ప్రకారం 150 కిలోమీటర్ల పరిధిలో మరో ఎయిర్‌పోర్ట్ ఉండకూడదనే నిబంధన ఉండేది. అయితే ప్రభుత్వం చొరవ తీసుకుని ఆ అడ్డంకులను తొలగించింది. ఈ విమానాశ్రయంతో పాటు నగరం చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు పనులు కూడా వేగవంతం కానున్నాయి. ముఖ్యంగా ఎయిర్‌పోర్ట్, టెక్స్‌టైల్ పార్క్‌ను అనుసంధానం చేస్తూ నిర్మించే రహదారులు నగర రవాణా వ్యవస్థను అగ్రస్థానంలో నిలబెట్టనున్నాయి.కేవలం విమానాశ్రయమే కాకుండా, మరికొన్ని భారీ ప్రాజెక్టులు కూడా ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. కాజీపేటలో నిర్మిస్తున్న రైల్వే తయారీ కేంద్రం పనులు దాదాపు 90 శాతం పూర్తయ్యాయి. సుమారు రూ. 521 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు ద్వారా వేలాది మందికి ఉపాధి లభించనుంది. అలాగే.. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ కూడా పూర్తి స్థాయిలో కార్యకలాపాలు మొదలుపెట్టనుంది. దీనికి కేంద్ర ప్రభుత్వం 'పీఎం మిత్ర' పథకం కింద అదనపు నిధులు కేటాయించడంతో వస్త్ర పరిశ్రమలో వరంగల్ గ్లోబల్ హబ్‌గా మారే అవకాశం ఉంది.వరంగల్ సెంట్రల్ జైలు స్థలంలో నిర్మిస్తున్న 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి భవనం పనులు చివరి దశకు చేరుకున్నాయి. సుమారు రూ. 1,800 కోట్లకు పైగా వ్యయంతో నిర్మించిన ఈ ఆసుపత్రి ఉత్తర తెలంగాణ ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురానుంది. వీటితో పాటు నగరంలో దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు కూడా మోక్షం లభించనుంది. మొదటి దశలో రూ. 500 కోట్లతో ఈ పనులు ప్రారంభం కానున్నాయి. ప్రధాని, ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఫిబ్రవరి లేదా మార్చి నెలలో ఈ భారీ ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరగనున్నాయి.

# కేసీఆర్ హయంలోనే మిగులు విద్యుత్

**హైదరాబాద్ :** యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నుంచి విద్యుత్ ఉత్పత్తి కావడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే చీకట్లో మునిగిపోతుందని ఆనాడు కొందరు అసత్యాలు ప్రచారం చేశారని... ఆ మాటలను తెలంగాణ పటాపంచలు చేసిందని అన్నారు. ఆనాడు అసత్యాలు ప్రచారం చేసిన వారే ఇప్పుడు చీకట్లో మిగిలిపోయారని, తెలంగాణ మాత్రం వెలుగుల్లో మెరిసిపోతోందని చెప్పారు. కేసీఆర్ హయాంలోనే తెలంగాణ విద్యుత్ మిగులు రాష్ట్రంగా మారిందని కేటీఆర్ అన్నాను. దేశంలోనే అతిపెద్ద రాష్ట్ర ప్రభుత్వ అధీనంలోని పవర్ ప్రాజెక్టుల్లో ఒకటైన యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నాలుగో యూనిట్ లో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కానుందని చెప్పారు. ఇది తెలంగాణ విద్యుత్ రంగంలో పెద్ద మైలురాయి అని అన్నారు. కేసీఆర్ స్వప్నాన్ని సాకారం చేసిన విద్యుత్ శాఖ ఇంజినీర్లు, సిబ్బంది, భాగస్వాములందరికీ అభినందనలు తెలిపారు.

**మేమే సెకండ్**

తెలంగాణలో బీజేపీ ఎప్పటికీ కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం కాబోదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం



చేశారు. రాష్ట్రంలో అసలైన రాజకీయ పోరు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్యే ఉంటుందని ఉద్ఘాటించారు. ఆదివారం నాడు ఆదిలాబాద్, మెదక్ జిల్లాల ముఖ్య నేతలతో పురపాలక ఎన్నికల సన్నాహక సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ సాధించిన గెలుపు కేవలం గాలివాటం మాత్రమేనని కొట్టిపారేశారు. ఆ సమయంలో దేశవ్యాప్తంగా ఉన్న ప్రత్యేక పరిస్థితుల వల్లే అది సాధ్యమైందని, క్షేత్రస్థాయిలో బీజేపీకి ఎలాంటి బలం లేదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ సీనియర్ నేతలు ఘోరంగా ఓడిపోయిన విషయాన్ని గుర్తుచేశారు.గడిచిన 24 నెలల కాంగ్రెస్ పాలన పూర్తిగా వైఫల్యాలతో నిండిపోయిందని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి, అన్ని వర్గాలను మోసం చేసిందని ఆరోపించారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార దుర్వినియోగానికి పాల్పడిందని దుయ్యబట్టారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ వైఫల్యాలను, హామీల వంచనను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.కృష్ణా నది జలాల వాటా, ఇతర అంతర్రాష్ట్ర సమస్యల విషయంలో తెలంగాణ ప్రయోజనాలను కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీస్తోందని కేటీఆర్ ఆరోపించారు. ఈ విషయంలో బీజేపీ కూడా మౌనంగా ఉంటూ రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు.ప్రజలు కాంగ్రెస్ 24 నెలల అసమర్థ పాలనను, బీఆర్ఎస్ పదేళ్ల అభివృద్ధిని బేరీజు వేసుకుంటున్నారని తెలిపారు. ఇటీవలి ఉప ఎన్నికలు, పంచాయతీ పోల్స్‌లో ప్రజలు బీఆర్ఎస్ వైపే మొగ్గు చూపుతున్నారని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లోనూ ఇదే పునరావృతం అవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సీనియర్ నేత, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు కూడా పాల్గొన్నారు.

## ట్రాక్‌మాన్ శివ కృష్ణను "మాన్ ఆఫ్ ది మంత్" అవార్డుతో సత్కరించిన డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా



గుంతకల్లు జనవరి 12 (ప్రజా జ్యోతి):

గుంతకల్లు రైల్వే డివిజన్లోని జంగలపల్లె స్టేషన్‌కు చెందిన ట్రాక్‌మాన్ శివ కృష్ణను "మాన్ ఆఫ్ ది మంత్" అవార్డుతో గుంతకల్లు రైల్వే డివిజన్ మేనేజర్ ఎస్ . చంద్రశేఖర్ గుప్తా సోమవారం సత్కరించారు. ట్రాక్ మెన్ శివకృష్ణ విధుల పట్ల చూపిన అప్రమత్తత, నిబద్ధతకు గుర్తింపుగా ఈ అవార్డు అందజేయబడింది. డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా మాట్లాడు తూ రాత్రి విధులు నిర్వహిస్తు న్న సమయంలో శివ కృష్ణ ట్రాక్‌పై వెల్డింగ్ విఫలమైందని గుర్తించి వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించారు. ఆయన సకాలం లో తీసుకున్న చర్యల వల్ల తక్షణమే మరమ్మతు చర్యలు చేపట్టబడగా, ఏవైనా అనర్థక సంఘటనలు జరగకుండా నివారించగలిగారు. తద్వారా రైళ్ల సురక్షిత సంచారాన్ని నిర్ధారించారు.ఈ సందర్భంగ శివ కృష్ణ యొక్క అప్రమత్త తను, సమయస్ఫూర్తిని, రైల్వే భద్రత పట్ల ఆయన నిబద్ధత ప్రశంసనీయమని, ఇతర సిబ్బంది కూడా ఇలాంటి ఉన్నతమైన విధి ప్రమాణాలు, బాధ్యత భావాన్ని అనుసరిం చాలని డిఆర్ఎం తెలిపారు.

## సంక్రాంతి శుభాకాంక్షలతో వైఎస్ఆర్సిపి ఫ్లెక్సీల ఏర్పాటు



ఎటపాక,జనవరి 12,ప్రజాజ్యోతి:

ఎటపాక మండలం గన్నవరం గ్రామంలో సోమవారం సాయంత్రం వైఎస్ఆర్సిపి నాయకులు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం ఎటపాక మండలం వైఎస్ఆర్సిపి అధ్యక్షులు ఆకుల వెంకట రామారావు (పెద్దోడు) ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి,ఎమ్మెల్సీ అనంత బాబు,రంపచోడవరం నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి చిత్రాలతో కూడిన ఫ్లెక్సీలను మండల వ్యాప్తంగా ప్రతి పంచాయతీలోని గ్రామ ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేశారు.సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు పార్టీ బలోపేతం లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి గుండ అప్పల సూర్యనారాయణ మృతి పట్ల మంత్రి ఆనం దిగ్భ్రాంతి...

ఆత్మకూరు జనవరి 12,ప్రజా జ్యోతి న్యూస్:



మాజీ మంత్రి తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు.. గుండ అప్పలసూర్యనారాయణ గారి ఆకస్మిక మృతి పట్ల రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తనకెంతో ఆత్మీయుడైన సహచరుని కుటుంబ సభ్యులకు మంత్రి ఆనం ప్రగాఢ సానుభూతి తెలిపారు. దివంగత ఎన్టీ రామారావు గారి హయాం లో సహచర ఎమ్మెల్యేగా, సహచర మంత్రిగా కలిసి పని చేసిన రోజులను మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి గుర్తు చేసుకున్నారు. అప్పల సూర్యనారాయణ ప్రజాసేవే పరమావధిగా రాజకీయాల్లో నైతిక విలువలు, విశ్వ సనీయతలకు ప్రతీకగా నిలిచారని మంత్రి ఆనం పేర్కొన్నారు. స్పష్టమైన రాజకీయ దృక్పథం, ప్రజల పట్ల , సమాజ సేవ పట్ల వారికున్న నిబద్ధత ఎప్పటికీ మరచిపోలేనివని మంత్రి ఆనం తెలిపారు. ఆయన మృతి రాజకీయ రంగానికి తీరని లోటు ఈ దుఃఖ సమయంలో వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని,వారి ఆత్మకు శాంతి చేకూరాలని మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి ప్రార్థించారు..

## ఫ్యూచర్ సిటీ కోసం వెబ్ సైట్

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న హైదరాబాద్ ఫోర్త్ సిటీ పనులు వేగవంతమయ్యాయి. ప్రపంచస్థాయి ప్రమాణాలతో రూపుదిద్దుకుంటున్న ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ప్రజలకు, పెట్టుబడిదారులకు అందించేందుకు ప్రత్యేక వెబ్‌సైట్‌ను అధికారులు రూపొందిస్తున్నారు. పరిశ్రమలు, విద్యా సంస్థలు, వినోద కేంద్రాలతో కూడిన ఈ భావి నగరం భారీ విస్తీర్ణంలో అభివృద్ధి చెందుతోంది.తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తున్న హైదరాబాద్ ఫోర్త్ సిటీ (భారత్ ఫ్యూచర్ సిటీ) ప్రాజెక్టు పనులు శరవేగంగా పుంజుకుంటున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ ప్రాజెక్టును ప్రపంచస్థాయి ప్రమాణాలతో నిర్మించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ క్రమంలోనే ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ప్రజలకు, పెట్టుబడిదారులకు చేరువ చేసేందుకు ఒక ప్రత్యేక వెబ్‌సైట్‌ను అధికారులు రూపొందిస్తున్నారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఐటీ శాఖలోని ఒక ప్రత్యేక విభాగం 'ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ' పేరుతో అత్యాధునిక వెబ్‌సైట్‌ను సిద్ధం చేస్తోంది. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పోర్టల్‌ల తరహాలోనే ఇది ఉండనుంది. ప్రస్తుతం ఫ్యూచర్ సిటీ తెలంగాణ పేరుతో ఉన్న వెబ్‌సైట్‌లో ప్రాథమిక సమాచారం ఉండగా.. కొత్త పోర్టల్‌లో పరిశ్రమల ప్రతినిధులు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల కోసం పూర్తిస్థాయి డిజిటల్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఇందులో ఇళ్ల నిర్మాణాలు, ప్లాట్ల క్రయవిక్రయాలు, అనుమతుల కోసం ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకునే వీలుంటుంది.రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేట్, బేగరికంచ గ్రామాల పరిధిలో ఈ భావి నగరం రూపుదిద్దుకుంటోంది. తొలి దశలో 32 గ్రామాల పరిధిలో 432 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో దీనిని ప్రారంభించాలని అనుకున్నప్పటికీ.. భవిష్యత్ అవసరాల దృష్ట్యా దీనిని 56 గ్రామాలు 765 చదరపు కిలోమీటర్ల భారీ విస్తీర్ణానికి పెంచారు. ఇక్కడ కేవలం ఐటీ, ఫార్మా సంస్థలే కాకుండా గేమింగ్ జోన్లు, వినోద కేంద్రాలు, అంతర్జాతీయ స్థాయి విద్యా సంస్థలు కొలువుదీరనున్నాయి.



# పూతరేకులు తేస్తే.. హైదరాబాద్ తీసుకెళ్లిపోతా: హీరోయిన్ కామెంట్స్ వైరల్

శర్వానంద్ హీరోగా వస్తోన్న సంక్రాంతి సినిమా నారీ నారీ నడుమ మురారి. ఈ చిత్రంలో సంయుక్త మీనన్, సాక్షి వైద్య హీరోయిన్లుగా నటించారు. ఇప్పటికే ట్రైలర్ రిలీజవ్వగా ఆడియన్స్ నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వస్తోంది. రామ్ అబ్బరాజు దర్శకత్వంలో తెరకెక్కించిన ఈ సినిమా జనవరి 14న రిలీజ్ కానుంది. లిఈ నేపథ్యంలో నారీ నారీ నడుమ మురారి మేకర్స్ గ్రాండ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఏపీలో ఆత్రేయపురంలో జరిగిన ఈ వేడుకలో హీరోయిన్స్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరోయిన్ సంయుక్త తన కోరికను ఆడియన్స్‌తో పంచుకుంది. తనకు ఇక్కడ ఫేమస్ అయిన పూతరేకులు కావాలని అడిగింది. ఎవరైనా ఇంట్లో తయారు చేసిన పూత రేకులు తెచ్చిఇవ్వాలని ఫ్యాన్స్‌ను కోరింది. డ్రై ఫ్రూట్స్‌తో చేసిన పూతరేకులు తీసుకువస్తే.. హైదరాబాద్‌కు పట్టుకెళ్లిపోతానంటూ కామెంట్స్ చేసింది. హీరోయిన్ చేసిన ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.



# ఎంఆర్‌పీ ధరలకే టికెట్లు.. నారీ నారీ నడుమ మురారి టీం సంక్రాంతి ఆఫర్

టాలీవుడ్ యువ హీరో శర్వానంద్ (ాష్ఘుతీఝుఖుఅఎ) నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ నారీ నారీ నడుమ మురారి (చీుతీఱ చీుతీఱ చీుఎబఝు వీబతీుతీఱ). ాష్ఘుతీఝు 37గా వస్తోన్న ఈ చిత్రానికి సామజవరగమన ఫేం రామ్ అబ్బరాజు దర్శకత్వం వహిస్తున్నాడు. భీమ్లానాయక్ ఫేం సంయుక్తా మీనన్, ఏజెంట్ ఫేం సాక్షి వైద్య ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. సంక్రాంతి సీజన్‌ను దృష్టిలో పెట్టుకొని పలు చిత్రాలు టికెట్ రేట్లను పెంచుకుని బరిలో దిగుతున్నాయని తెలిసిందే. అయితే రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో నారీ నారీ నడుమ మురారి టీం మాత్రం మూవీ లవర్స్‌కు శుభవార్తను షేర్ చేసింది. సాధారణ టికెట్ ధరలకే ఈ మూవీని విడుదల చేస్తున్నట్టు ప్రకటించింది. శర్వానంద్ టీం తీసుకున్నఈ నిర్ణయం ఖచ్చితంగా సంక్రాంతికి నిర్మాతలకు బాగా కలిసొచ్చే విషయం అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ సంక్రాంతికి అసలైన పండుగ ఆఫర్.. ఎంఆర్‌పీ ధరలకే టికెట్లు.. అదనపు ఛార్జీలు ఏం లేవు.. అంటూ శర్వానంద్ కోడిపుంజును చేపట్టుకున్న లుక్‌ను షేర్ చేశారు. ఇప్పుడీ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతూ మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచుతోంది. ఇప్పటికే విడుదల చేసిన టీజర్‌కు మంచి స్పందన వస్తుండగా.. మేకర్స్ ఇప్పుడు ట్రైలర్‌ను కూడా షేర్ చేశారు. ఆటోడ్రైవరైన కమెడియన్ సత్య ఓ మహిళను ఆస్పత్రికి తీసుకొచ్చి జాగ్రత్త దింపేసి వెళ్లే క్రమంలో.. ఆ మహిళ డబ్బులు తీసుకో బాబు అని అంటే.. అయ్యో వద్దమ్మా గర్భిణీ స్త్రీల దగ్గర డబ్బులు తీసుకోనమ్మా సత్య అంటాడు. నేను ప్రెగ్నెంట్ కాదు అని ఆ మహిళ అనే ఫన్నీ సన్నివేశంతో షురూ అయింది ట్రైలర్. ఆ తర్వాత బీటెక్ చదివి ఆర్కిటెక్ట్‌గా పనిచేసే క్రమంలో శర్వానంద్‌కు సంయుక్తా మీనన్, సాక్షి వైద్య కలుస్తారు. ఇద్దరి మధ్య ఎలా నలిగిపోతాడనే నేపథ్యంలో సినిమా సాగనున్నట్టు ట్రైలర్ ద్వారా హింట్ ఇచ్చేశాడు డైరెక్టర్. ఒక హీరో రెండు ప్రేమకథలు.. ముగింపే లేని సమస్య అంటూ రిలీజ్ చేసిన ట్రైలర్ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది.

# భారీ అంచనాల మధ్య వచ్చిన 'పరాశక్తి' .. డిజాస్టర్‌తో శ్రీలీల ఆశలు గల్లంతు



సంక్రాంతి పండుగను లక్ష్యంగా చేసుకుని కోలీవుడ్‌లో భారీ హైప్‌తో విడుదలైన పరాశక్తి తొలి షోల నుంచే మిశ్రమ స్పందనను అందుకుంటోంది. శివకార్తికేయన్ కథానాయకుడిగా, సుధా కొంగర దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాపై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా రవి మోహన్ విలన్ పాత్ర, అథర్వ కీలక పాత్రతో పాటు, శ్రీలీల కోలీవుడ్‌లో అడుగుపెట్టిన తొలి సినిమా కావడంతో ఆసక్తి మరింత పెరిగింది. అయితే సినిమా చూసిన ప్రేక్షకుల్లో కథ ఉద్దేశం బాగున్నప్పటికీ, కథనం మరింత బలంగా ఉండాల్సిందన్న అభిప్రాయం వినిపిస్తోంది. స్క్రీన్‌ప్లేలో సరైన ఉత్కంఠ లేకపోవడం, కొన్ని సన్నివేశాలు అనవసరంగా లాగినట్లు అనిపించడం వల్ల సినిమా ఆశించిన స్థాయిలో ప్రభావం చూపలేకపోయిందని టాక్. దీంతో వాయిదా పడిన ఇతర భారీ చిత్రాల వల్ల ఏర్పడిన ఖాళీని పరాశక్తి పూర్తిగా భర్తీ చేయలేకపోయిందన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఈ సినిమాతో తమిళ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలనుకున్న శ్రీలీలకు ఫలితం మాత్రం అంత అనుకూలంగా కనిపించడం లేదు. ఇప్పటికే తెలుగులో వరుస సినిమాలు చేసినప్పటికీ, ఇటీవల ఆమె నటించిన చిత్రాలు ఆశించిన విజయాలు సాధించలేకపోయాయి. అందంతో పాటు డాన్స్, ఎనర్జీ ఉన్నప్పటికీ, సరైన బ్రేక్ కోసం ఆమె ఇంకా ఎదురుచూస్తూనే ఉందన్న అభిప్రాయం బలపడుతోంది. సుధా కొంగర సినిమాల్లో హీరోయిన్ల పాత్రలు సాధారణంగా బలంగా ఉంటాయన్న పేరు ఉంది. అలాంటి దర్శకురాలి సినిమాలో అవకాశం రావడంతో శ్రీలీల పాత్ర కెరీర్ మలుపు అవుతుందని భావించారు. లుక్‌లో మార్పులు, నటనపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినా, 'రత్నమాల' పాత్ర ప్రేక్షకులపై పెద్దగా ముద్ర వేయలేకపోయిందని విమర్శలు వస్తున్నాయి. ఇదిలా ఉండగా, సినిమాకు సంబంధించిన కొన్ని డైలాగులు వివాదాలకు దారితీశాయి. ముఖ్యంగా తమిళ వెర్షన్‌లో ఉపయోగించిన కొన్ని పదాలపై తెలుగు ప్రేక్షకులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో సోషల్ మీడియాలో చర్చలు ఊపందుకున్నాయి. సెన్సార్ చేసినప్పటికీ ఆ అంశంపై నెగిటివ్ ప్రచారం సినిమాపై ప్రభావం చూపిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. మొత్తంగా చూస్తే, కోలీవుడ్‌లో కొత్త ఆశలతో అడుగుపెట్టిన శ్రీలీలకు పరాశక్తి పెద్ద బ్రేక్‌ను ఇవ్వలేకపోయిందనే భావన బలంగా వినిపిస్తోంది. ప్రస్తుతం ఆమె తెలుగులో పవన్ కళ్యాణ్ సరసన నటిస్తున్న ఉస్తాద్ భగత్‌సింగ్పై ఆశలు పెట్టుకుంది. ఆ సినిమా విజయం సాధిస్తే, మళ్లీ ఆమె కెరీర్‌కు కొత్త ఊపిరి దక్కే అవకాశముందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

# గోల్డెన్ గ్లోబ్స్ 2026లో 'అడాల్‌సెన్స్' సిరీస్ దూకుడు.. యువ నటుడి అరుదైన ఘనత



అంతర్జాతీయ స్థాయిలో ఇప్పటికే పలు ప్రతిష్ఠాత్మక పురస్కారాలను అందుకున్న అడాల్‌సెన్స్ సిరీస్ మరోసారి ప్రపంచవ్యాప్తంగా చర్చకు వచ్చింది. తాజాగా ప్రకటించిన గోల్డెన్ గ్లోబ్స్ 2026 అవార్డుల్లో ఈ సిరీస్‌కు కీలక విభాగాల్లో గౌరవం దక్కింది. ముఖ్యంగా నటన విభాగాల్లో రెండు ప్రధాన అవార్డులు సొంతం చేసుకోవడంతో ఈ షో స్థాయిని మరో మెట్టు ఎక్కించింది. ఈ సిరీస్‌లో తన సహజమైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఓవెన్ కూపర్ అత్యంత చిన్న వయసులోనే ఉత్తమ సహాయనటుడు (టీవీ సిరీస్) గా గోల్డెన్ గ్లోబ్ అందుకుని అరుదైన రికార్డు సృష్టించాడు. అతని ప్రదర్శనపై మొదటి నుంచే విమర్శకుల నుంచి ప్రశంసలు రావడంతో ఈ అవార్డు అతని కెరీర్‌కు కీలక మైలురాయిగా మారింది. 83వ వార్షిక గోల్డెన్ గ్లోబ్ అవార్డ్స్ ప్రదానోత్సవం కాలిఫోర్నియాలోని బెవర్లీ హిల్స్‌లో ఉన్న బెవర్లీ హిల్టన్ హోటల్ లో అట్టహాసంగా జరిగింది. అదే సమయంలో ఉత్తమ నటుడు (టీవీ సిరీస్) విభాగంలో స్టీఫెన్ గ్రాహంకు అవార్డు లభించింది. సిరీస్‌లో ఆయన పోషించిన పాత్రకు గల లోతు, భావోద్వేగాల తీవ్రత ఈ గౌరవాన్ని అందించిందని విశ్లేషకులు చెబుతున్నారు. అవార్డు స్వీకరణ సమయంలో ఓవెన్ కూపర్ తన ఆనందాన్ని పంచుకుంటూ, తనతో కలిసి పనిచేసిన అనుభవజ్ఞులైన నటీనటుల నుంచి ఎంతో నేర్చుకున్నానని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ తన జీవితంలో ఎప్పటికీ గుర్తుండిపోయే ప్రయాణమని ఆయన వ్యాఖ్యానించారు. ఇక ఈ ఏడాది గోల్డెన్ గ్లోబ్స్ వేడుకలను మరింత ప్రత్యేకంగా నిలిపేందుకు ప్రముఖ స్టాండ్-అప్ కామెడియన్ నిక్కీ గ్లేజర్తో పాటు గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా వ్యాఖ్యాతలుగా వ్యవహరించడం విశేషంగా మారింది. బాలీవుడ్ నుంచి హాలీవుడ్ వరకు గుర్తింపు పొందిన ప్రియాంక హాజరు ఈ వేడుకకు అదనపు ఆకర్షణగా నిలిచింది. 2025లో విడుదలైన ఉత్తమ చిత్రాలు, నటీనటుల ప్రతిభకు ఈ వేదుక వేదికగా నిలిచింది

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,